ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

THE POPULAR TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఉదయం ★ ★ Regd. A-309.

ఆంధ్రభూమి

ఎడిటర్ : గో రా శా స్త్రి

110514

సంపుటి : 3 సంచిక 106 ★ సికిందరాబాద్ 18-1-1963 శుక్రవారం ★ 6 పేజీలు 7 నయా పైసలు

ఆంధ్రభూమి ప్రకటనరేట్లు

క్యాజుయల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 13	4–00
100 అం॥ 12 నెలలు	,,	8–00
కంపెనీలు టెండరుకోర్టు నోటీసులు	,,	6–00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4–00

ప్రతిఒక్కరు కోరునది...
గవర్నర్ జోడీ బీడీలు
ముఖ్యమైన రైల్వే స్టేషన్ కొట్లలోను దొరుకును
Manufacturers:- GOVERNOR BEEDI FACTORY, MADRAS-12
DISTRIBUTORS:- S.K. బాక్లా, 854, సుభాషరోడు, సికందరాబాద్ [A.P.]

నేటి విపత్కర పరిస్థితిలో వివేకానంద ఉపదేశాలే తరుణోపాయం

మహాపురుషుల బోధనలనుండి ఉత్తేజంపొంది అచంచల ధైర్య, స్థైర్యాలతో చిక్కుల నెదుర్కోవాలని ప్రధాని ఉద్బోధ

దురాక్రమణ ప్రతిఘటనలో స్వశక్తే ప్రధానమని ఉద్ఘాటన

శతజయంతి ఉత్సవసభలో శ్రీ నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 17 (యు.యన్.ఐ.)

చైనా దురాక్రమణకు భారతదేశం ఏపరిస్థితులలోను లొంగబోదని, ఆధునిక ఆయుధాలు లేకుంటే లాఠీలనైనా ధరించి భారతీయులు దురాక్రమణను ఎదిరించగలరని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

బహుళసంఖ్య ప్రజలు పాల్గొన్న "వివేకానంద శత జయంత్యుత్సవసభ" లో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ పైవిధంగా ప్రకటించారు.

ఎంతటి ప్రతికూల పరిస్థితులెదురైనప్పటికీ వీరోచితంగా నిశ్చలచిత్తంతో ఎదుర్కోవాలనిస్వామివివేకానందవంటి మహామనీషులు మనకు ప్రబోధించారని, స్వామీజీవంటి మహనీయుల జీవితంలో ప్రస్ఫుటమైన ఆధ్యాత్మికశక్తిని ప్రతివ్యక్తి సాధించే ప్రయత్నంచేయాలని శ్రీ నెహ్రూ ఉద్బోధించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు;

"చైనా దండయాత్రవల్ల ఉత్పన్నమైన సమస్య అప్పట్లోతీరిపోయేదికాదు ఇంకెంతోకాలం అది కొనసాగుతుంది. చైనా దళాలను స్థిరచిత్తంతోను, ధైర్యసాహసాలతోను, స్వయం నిర్భరత్వంతోను మనం ఎదుర్కోవాలి, మనదేశానికి విపత్సమయంలోసహాయంచేసిన దేశాలకు మనమెంతైనా కృతజ్ఞులం. అయితే ఎప్పుడూ విదేశాల సహాయంపైనే ఆధారపడి ఉండటం విజ్ఞతకాదు.

"రెండుదేశాలమధ్య సంఘర్షణ ప్రారంభమైనతరువాత పరిష్కారం సులభసాధ్యంకాదు. ఆత్మరక్షణకోసం ఆయుధాలు చేతబట్టక తప్పదు. దేశరక్షణకోసం ఆయుధసంపత్తిని పెంచుకొంటాం. అయితే దేశం విజయవంతం కావడానికి కావలసింది దేశప్రజల వజ్రసంకల్పమే"

కొలంబో సమావేశం సూచించిన ప్రతిపాదనలనుగూర్చి ప్రధాని ఇలా అన్నారు:

"మిత్రరాజ్యాలు శాంతిస్థాపనకోసం అట్టి ప్రయత్నాలు సాగించడం ఆహ్వానించదగినదే. ఈ ప్రతిపాదనలను గురించి మా వైఖరిని కొంతవరకు తెలియజేశాం. పార్లమెంటు వీటిని గూర్చి చర్చించిన తరువాత మనదేశం వైఖరిని పూర్తిగా తెలియజేస్తాం ఫలితం ఏమైనప్పటికీ అలసత నిర్లక్ష్యం మాత్రంతగదు. చైనాదాడిపరిణామాలు చాలా తీవ్రమైనవిగా తయారైనాయి వివాదానికి త్వరలో ఏదైన సత్వర పరిష్కారం కుదురుతుందని అనుకోవడం కేవలంపొరపాటే కాగలదు.

భారతదేశం చాలా గొప్ప సంస్కృతి గల దేశం. చైనాకు కూడా చాలా గొప్ప సంస్కృతిఉంది. కాని ప్రస్తుత చైనా పాలకత్వ నాయకులు ఆ సంస్కృతిని తమ దుశ్చర్యల ద్వారా రూపుమాపుతున్నారు.

ఇటీవల నేనుశాంతిని కేతన్‌లోమాట్లాడుతూ చైనీయులను ద్వేషించ కూడదని అంటే భారతదేశం చైనీయుల దురాక్రమణను ప్రతిఘటించరాదని కాదు అరుగు; భారతీయులు ద్వేషభావాన్ని పెంచుకో కూడదనే నేను బుద్ధుడు స్వామి వివేకానంద, మహాత్మాగాంధీ వంటి మహావ్యక్తులు ద్వేషం పనికిరాదని చెప్పారు. శత్రువును కూడా ద్వేషించరాదని వారు మనకు ప్రబోధించారు.

క్రోధం, ద్వేషం పాశవిక, అనాగరిక లక్షణాలు. అహింసాసిద్ధాంతాన్ని బోధించిన మహాత్మాగాంధీ కూడా చెడుముందు మోకరిల్లమని ఎప్పుడూ చెప్పలేదు. పిరికితనం, ఆయుధం- ఈ రెంటిలో ఏదిమేలుగంటే పిరికితనంకంటె

(మిగతా 6వ పేజీలో)

అంగోలా విప్లవ వాదులకు అల్జీరియా ఆయుధ సహాయం

ప్రధాని బెన్ బెల్లా వెల్లడి

అల్జీర్స్, జనవరి 17 (ఎ.పి.)

అంగోలా జాతీయోద్యమానికి సంబంధించిన ఆఫిసర్లు అల్జీరియాలో శిక్షణ పొందుతున్నారని తన ప్రభుత్వం ఆయుధాలను పంపుతున్నదని ప్రధాని అహమ్మద్ బెన్‌బెల్లా నేడు అల్జీరియా కార్మికమహాసభలో చెప్పారు

ఈ ఆఫిసర్లలో కొందరు యిదివరకే అంగోలా తిరిగివెళ్ళి, స్వతంత్రోద్యమానికి నాయకత్వం వహిస్తున్నారని బెన్‌బెల్లా పేర్కొన్నారు.

అంగోలా జాతీయ విమోచన సమాఖ్య నాయకుడైన రాబర్ట్ హోల్డన్ ఆయుధ సామాగ్రికొరకు 15 రోజులక్రితం విజ్ఞప్తి చేశారనీ, 48 గంటలలోగా ఆయుధాలను పంపడం జరిగిందని అల్జీరియాప్రధాని పేర్కొన్నారు. అంగోలాకు తమ సహాయం యికముందు కూడా కొనసాగకలదని బెన్ బెల్లా ప్రకటించారు.

అంగోలాలో రెండవ పక్షమైన అంగోలా ప్రజా ఉద్యమానికి కూడా ఆయుధాలను సరఫరా చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామనీ, అయితే ఉభయపక్షాలు ఏకం కావాలని తాము గట్టిగా సిఫార్సుచేసినట్టు ఆయన తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న కమ్యూనిస్టు, పశ్చిమరాజ్యాలు ప్రతినిధులను ఉద్దేశించి, "మీరు ఐకమత్యం సాధించండి" అని ఉద్ఘాటించారు బెన్ బెల్లా

అంగోలా విప్లవకారులపై దాడులు

లువాండా (అంగోలా) జనవరి17(ఎ.పి)

అంగోలా ఉత్తరప్రాంతంలో విప్లవకారులపై పోర్చుగీసు సైనికులు గత వారంలో భారీ ఎత్తున పోలీసు చర్యలు జరిపారని స్థానికాధికారులు వెల్లడించారు.

కిబుటులో ఇప్పటికీ చైనీస్ తిష్ఠ

న్యూఢిల్లీ, జనవరి 17 (పి టి ఐ.)

నేఫా లోహిమిత్ డివిజన్‌లో తూర్పు ప్రాంతం అంచున ఉన్న కిబుటులో చైనీయు లిప్పటికీ ఉన్నారని విదేశవ్యవహారాలశాఖ అధికార ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ కామెంగ్ డివిజన్‌లోని బౌద్ధారామ కేంద్రమైన తవాస్ నుంచి చైనీయులు నిష్క్రమించారన్న వార్తను ధృవపరిచే సమాచారం ప్రభుత్వానికి అందలేదని అధికార ప్రతినిధి అన్నారు

తవాంగ్ అధికారుల పయనం

షేక్‌పూర్ :- హిమవృతమైన సీలా కనుమ గుండా తవాంగ్‌కు చేరుకొనే నిమిత్తం ఆ పట్టణపు పాలనాధికారి రేపు ఇక్కడనుంచి బోమ్డిలాకు బయలు దేరనున్నారు.

పగటి కలలకు ఫ్రాన్స్ సస్తిచెప్పాలి

యూరప్ కౌన్సిల్ సమావేశంలో మార్క్సిస్టుమాక్మిలన్ హితబోధ

స్ట్రాస్‌బర్గ్ జనవరి 17 (ఎ పి)

ప్రాచీన మహాసామ్రాజ్య పునరుద్ధరణ స్వప్నాలకు స్వస్తిచెప్పి ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశానికి ఫ్రాన్సు దొహదం చేయాలని మారిస్ మాక్మిలను నేడిక్కడ సూచించారు.

యూరపియన్ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగిస్తూ బ్రిటిష్ పార్లమెంటు కన్సర్వేటివ్ సభ్యుడు ప్రధాని మాక్మిలన్ పుత్రుడు అయిన మారిస్ మాక్మిలన్ ప్రసంగిస్తూ డిగాల్ ఇటీవలి ప్రకటనలపై ఈవిధంగా వ్యాఖ్యానించారు

"యూరప్ జాతీయ దురభిమానపు పోకడలను అలవరచుకోరాదు పరస్పర సహకారంతోనే జలసంపద ఇమిడి ఉన్నవి. నూతన పరిణామాలకు అనుగుణంగా మార్పు సమ్మతమేనని బ్రిటన్ వ్యక్తపరచింది. ఉమ్మడి మార్కెట్ పై పెత్తనం మాఅభిమతం కాదు. బ్రిటన్ ప్రవేశంపట్ల ప్రస్తుతం ఉమ్మడిమార్కెట్ నలభైన్న జాతీయ దురభిమానాలు తొలగి సమైక్య యూరప్ అవతరించ గలదు.

మానవతా ప్రవక్త స్వామీ వివేకానందునికి యావద్భారతావని శ్రద్ధాంజలి

దేశవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు ప్రారంభం

కలకత్తా జనవరి 17 (యు.యన్.ఐ.)

దేశ ఔన్నత్యాన్ని గురించి తెలిపే భారత దార్శనిక శాస్త్ర సందేశాన్ని పాశ్చాత్యులకు అందించిన వక్త దేశభక్తుడు మత, సాంఘిక సంస్కర్త, భారతమాత పుత్రరత్నం స్వామీ వివేకానందుని శతజయంతి ఉత్సవాలను నేడు దేశంలోని ప్రజలంతా ఘనంగా, వైభవోపేతంగా జరుపుకున్నారు.

కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నేడు సెలవు దినంగా ప్రకటించి స్వామిజీ జ్ఞాపకార్థం, ఆయన జన్మదినమగల ప్రత్యేక తపాలా బిళ్ళలను, పోస్టు కవర్లను విడుదల చేశారు.

పెద్ద ఎత్తున సభలను సామూహిక ప్రార్థనలను పేదలకు అన్నదానాలను జరిపి, రామకృష్ణ మిషన్ సంస్థ వారు ఈ ఉత్సవాల నిర్వహణలో అగ్రస్థానాన్ని అలంకరించారు.

ఈ ఉత్సవాలు సంవత్సరం పాటు జరుపుతారు వివేకానందుడు బోధించిన ఆత్మశక్తి, సమైక్యత, దేశభక్తి ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో దేశానికెంతో అవసరమని నేడు ఈ సందర్భంలో జరిగిన సభలు, సమావేశాలన్నింటిలో, దేశనాయకులు నొక్కి చెప్పారు.

కలకత్తాలో

స్వామి వివేకానందుని జన్మస్థలం కలకత్తాలో, పూజాదిక ప్రార్థనలు, శంఖారావాలతో నేటి ఉదయం శతజయంత్యుత్సవాలు ప్రారంభమైనాయి.

మానవతాధర్మాలకు అంకితమై అంతర్జాతీయసంస్థగా అభివృద్ధి చెందిన బేలూరులోని రామకృష్ణ మిషన్ మఠాన్ని నేడు ఐదు లక్షల ప్రజలు పైగా సందర్శించారు.

బేలూరులోని రామకృష్ణ మిషన్ హాలేకిలోని మూడుతస్థుల భౌతిక శాస్త్ర విభాగపు భవనానికి మిషను ఉపాధ్యక్షుడు శ్రీ స్వామి యతీశ్వరానంద నేడు ప్రారంభోత్సవం చేసారు.

వివేకానందుడు కలలుకన్న విద్యావిధానపద్ధతిని వ్యాప్తిచేసేందుకై ఒక విశ్వవిద్యాలయాన్ని ఇదేరంగస్థలంలో ఏర్పాటు చేయడానికి ప్రతిపాదించారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఒక సందేశాన్ని పంపుతూ, "స్వామి వివేకానందుడు హిందూ వేదాంతశాస్త్రాన్ని వ్యాప్తిచేసిన ప్రజ్ఞాశాలేగాక, భారతదేశపు పూర్వపు ఔన్నత్యాన్ని, పునర్నిర్మించడానికై జాతి ప్రజలను జాగరితమొనర్చిన ఆదర్శమూర్తి అని ప్రశంసించారు.

మద్రాసునుంచి

"ఆధునిక ప్రపంచపు మహాజ్ఞాని భారతదేశపు ప్రాచీన, ఆధునిక సాంస్కృతులను మేళనంచేసిన మహామేధావి అని మహర్షి పండితుడును ఐన స్వామీ వివేకానందుని, మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ ప్రస్తుతించారు.

వివేకానందుని జీవితపు చివరి పదిసంవత్సరాలలో ఆయనపట్ల అమెరికాలోని మేధావులు చూపిన భక్తి గౌరవాలేఆయన మేధస్సంపత్తికి, పాండిత్య ప్రకర్షకు నిదర్శనాలు అని శ్రీ కామరాజ్ అన్నారు.

మద్రాసునుంచి 1893 లో స్వామిజీ షికాగోనగరంలో జరిగిన మతవిషయక సభకు బయలుదేరివెళ్ళి, తమ వసుధైక మత దృక్పథాన్నిగురించి ప్రచారం చేసారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఇక్కడి రామకృష్ణమిషన్ వారికి ఒక సందేశాన్ని పంపుతూ

హిందూయోగిలో కనబడే పావనత్వం సంఘ సంస్కర్త చూపే ఉత్సాహం, వారసమైన దేశభక్తునికృషి యివన్నీ మేళవించిన గుణాలు కల భారతమాత పుత్రుని జయంత్యుత్సవాన్ని, ముఖ్యంగాదేశంలో ప్రస్తుత తరుణంలో జరుపడం ఎంతోఉచితం" అని అన్నారు

ఆధ్యాత్మిక వాదిగా దేశభక్తునిగా ప్రజలను జాగరిత మొనర్చిన కొద్దిమంది మహా పురుషులలో ఒకడైన స్వామి వివేకానందుని జన్మ దినోత్సవాన్ని జరిపి, ఆయనకు ఘన నివాళు లర్పించడం ఎంతో సముచితమైన పని అని ప్రధాని శ్రీ నెహ్రూ తమ సందేశంలో పేర్కొన్నారు.

కొలంబోసూచనలపట్ల నెహ్రూ విధానానికి సమర్థన

కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గం ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 17 (పి. టి. ఐ.)

కొలంబోసమావేశం ప్రతిపాదనలపట్ల ప్రధాని నెహ్రూ అనుసరించిన విధానాన్ని సంపూర్ణంగా సమర్థిస్తూ భారత కమ్యూనిస్టుపార్టీ ఒక ప్రకటన జారీచేసింది.

కొలంబో ప్రతిపాదనలపట్ల, భారతదేశం శాంతియుత పరిష్కార సాధనకు సూచించిన న్యాయమైన అభ్యర్థనలపట్ల చైనా ప్రదర్శించే వైఖరిపైనే ఉభయదేశాల మధ్య శాంతియుత పరిష్కారం ఆధారపడిఉందని భారత కమ్యూనిస్టుపార్టీ ఆప్రకటనలో పేర్కొన్నది.

చైనీస్ దురాక్రమణ, దాడివల్ల పరస్పరం విశ్వాసంలేని పరిస్థితి ఏర్పడిందని ఉభయపక్షాలూ పరస్పర అంగీకారంతో పోరాటవిరమణ పథకాన్ని రూపొందించి దాన్ని అమలుపరిస్తేతప్పుముందు చర్చలకు అనుకూలమైన వాతావరణ మేర్పడదని కమ్యూనిస్టు పార్టీ ప్రకటన పేర్కొన్నది.

పార్టీ కేంద్ర కార్యవర్గం గతమూడు రోజులుగా ఇక్కడ సమావేశమై ఈ ప్రకటనను ఆమోదించింది.

కాశ్మీర్ విషయమై సామ్రాజ్యవాదదేశాలు భారత దేశంలోని అభివృద్ధిని నిరోధక రాజకీయ నాయకులు బ్లాక్ మెయిల్ చేయముజూస్తున్నాగని, కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగమని ఏపరిస్థితిలోనూ కాశ్మీర్ ప్రతిపత్తిని మార్చరాదని భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకార్యవర్గం ప్రకటించింది.

మరేవైపునుండినైనా కొత్తగా జరుగగల దురాక్రమణ ప్రమాదం నుండి దేశాన్ని రక్షించడానికి రక్షణవ్యవస్థను పటిష్ఠంచేసుకొనే ప్రభుత్వవిధానాన్ని కమ్యూనిస్టుపార్టీ సమర్థించింది.

యూరప్‌కు సైనికసహాయం తగ్గించి ఇండియా తదితర దేశాలకై వినియోగం: అమెరికా బడ్జెట్

వాషింగన్, జనవరి 17 (ఎ. పి)

అమెరికా నూతన వార్షిక బడ్జెట్‌లో పశ్చిమ యూరప్‌కు సైనికసహాయానికై కేటాయించిన 44.4 మిలియన్ డాలర్ల కోత పుంటుందనీ, ఈమొత్తాన్ని ఇండియా తదితర దేశాలకు ఆయుధ సహాయానికై వినియోగించడం జరుగుతుందని ఒక ఉన్నతాధికారి నేడిక్కడ అన్నారు.

అంతేగాకుండా కమ్యూనిస్టుదైనాను ఎదుర్కోవటానికి గాను తన సైనిక శక్తిని ఆధునికంగానూ, సమర్థవంతంగానూ చేసుకోవటానికి ఇండియాకు 400 మిలియన్ డాలర్ల ప్రత్యేక నిధినుండి, ఇతర విధాలుగా, సహాయం లభించగలదని అంతర్జాతీయ అభివృద్ధి ఏజన్సీ డిప్యూటీ అడ్మినిస్ట్రేటర్ ఫ్రాంక్ కాఫిన్ అన్నారు.

జులై 1 న ప్రారంభమయ్యే 1964 ఆర్థిక సంవత్సరంలో నాటో దేశాలకు అమెరికా చేసే సహాయ విషయంలో సైనిక సహాయ కార్యక్రమంలో 16 శాతం తగ్గింపు వుండగలదని కాఫిన్ త్రికా గోష్ఠిలో చెప్పారు. నూతన ఆర్థిక సంవత్సరంలో సైనిక సహాయానికై 1.48 బిలియన్ డాలర్లు కేటాయించవలసిందిగా కెన్నెడీ కాంగ్రెసును కోరారు: ఈ నూతన సంవత్సరం సైనిక సహాయానికై కాంగ్రెస్ అంచనా వేసిన దానికిఇది155మిలియన్ డాలర్లు ఎక్కువ. ఇండియాకు సైనిక సహాయం ఎక్కువ చేయటంవల్ల కాంగ్రెస్ సభ్యులు ప్రతిఘటించారు భారత సైన్యానికై కేటాయించే పట్ట సహాయాన్నైనా తాను జాగ్రత్తగా పరిశీలిస్తానని సెనేట్ ఆర్మ్డ్ సర్వీసుల కమిటీ ఛైర్మన్ రిచర్డ్ రస్సెల్ ఈ వరకే ప్రకటించారు. ఈ దృష్ట్యా, ఇండియాకు సహా

(మిగాత 6వ పేజీలో)

పశ్చిమ బెర్లిన్ మేయర్ విల్లీ బ్రాంట్‌కు కృశ్చేవ్ ఆహ్వానం

బెర్లిన్, జనవరి 17 (ఎ. పి.)

బెర్లిన్ నగరమధ్యన తూర్పుజర్మనీ ప్రభుత్వం నిలకొల్పిన సరిహద్దు గోడ దాటివచ్చి తనతో చర్చించవలసిందిగా పశ్చిమబెర్లిన్ నగర మేయర్ విల్లీ బ్రాంట్‌ను కృశ్చేవ్ నేటిరాత్రి ఆహ్వానించారు.

జపాన్‌లో తొలి క్షిపణి ప్రయోగదళంఏర్పాటు

టోక్యో, జనవరి 17 (రాయిటర్)

జపాన్ అమెరికానుంచి పొందిన క్షిపణులలో ప్రత్యేకదళాన్ని ఏర్పరచుకొన్నది. మైక్-అజాక్స్ క్షిపణులను ప్రయోగించే సాధన సంపత్తి కూడిన 650 మంది సైనికులుకల ఈ దళం నేడు ఏర్పాటైనవి.

ఆఫ్రికారాజ్యాధినేతల సమావేశంవాయిదా

కొటాన్ (దహోమే) జనవరి 17 ఎ.పి

ఆఫ్రికా యూనియన్, మెడగాస్కర్ రాజ్యాధినేతల సమావేశం ఫిబ్రవరి 10నుండి మార్చి10కి వాయిదా పడినట్టు యిక్కడ అధికారులు పేర్కొన్నారు.

స్టాక్ హోమ్, జనవరి 17 (ఎ.పి.)

నాలుగురాష్ట్రాలలోడెన్మార్కు రేటును మూడున్నర శాతానికి తగ్గించడానికి స్వీడిష్ నేషనల్ బ్యాంకు నేడు నిశ్చయించింది. ఈ తగ్గింపు తక్షణం అమలులోకి వస్తుంది.

కాశ్మీర్ చర్చలలో పైబిసైట్ ప్రస్తావన

తదితర వివాదాంశాలగూర్చి తదుపరి సంప్రతించుకోవడానికి ఉభయ పక్షాల సుముఖత

న్యూఢిల్లీ, జనవరి 17 (యు. ఎన్. ఐ.)

భారత పాకిస్తాన్ ప్రతినిధి వర్గాలు రెండవ రోజు సమావేశమై ప్రధానంగా కాశ్మీర్ వివాదాన్నిగూర్చి చర్చించాయి.

ఉభయదేశాల ప్రతినిధివర్గాల నాయకులు శ్రీ స్వరణ్ సింగ్, జడ్. ఎ. భుట్టో నేడు ఉదయం, మధ్యాహ్నం, రాత్రి మూడుసార్లు కలుసుకున్నారు.

ఉభయ ప్రతినిధి వర్గాల అధికారులు తమ ప్రతినిధివర్గాలకు తోడ్పడిన తరువాత రెండుసార్లుసమావేశమైనారు

నాయకుల స్థాయిలోను అధికారుల స్థాయిలోను జరిగిన చర్చలలో కాశ్మీర్ సమస్యపైనే ప్రధానంగా చర్చలు సాగినట్టు తెలుస్తున్నది. చర్చల ధోరణి తెలియరాలేదుకాని కాశ్మీర్ సమస్యను పరిష్కరించటానికి జనవాక్య సేకరణ అనేక ఇతర ప్రత్యామ్నాయ మార్గాలలో ఒకటి సూచింపబడినట్టు తెలుస్తున్న. ఉభయపక్షాలూ తమతమ అభిప్రాయాలను దాపరికంలేకుండా స్పష్టీకరించినట్టు తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్య అనేక చిక్కులతో కూడుకున్న సమస్య కాబట్టి ఆసమస్యపై కొన్ని రోజులపాటు చర్చలు సాగవచ్చు.

తదితర ముఖ్య విషయాలపై సమీప భవిష్యత్తులోనే చర్చించడం మంచిదని భారతదేశం కూడా అంగీకరించింది. ఈసమస్యల పరిష్కారంవల్ల ఉభయదేశాలమధ్య శ్రేయోసహకార వాతావరణాన్ని కల్పించడమానికి దోహదం చేకూరాలని భారతదేశం అభిప్రాయపడుకున్నది.

ఇతర విషయాలను గురించి చర్చించడానికి పాకిస్తాన్ మొదట కొంత విముఖత చూపినప్పటికి కొన్నాళ్ల తరువాతైనా ఈ విషయాలను గురించి చర్చించడం సమంజసమే కాగలదన్నఅభిప్రాయానికి పాక్ ప్రతినిధి వర్గంవారు వచ్చారు.

చర్చలు రేపుకూడా ప్రతినిధి వర్గాల నాయకులమధ్య, అధికారుల మధ్య సాగగలవు.

పాక్ ప్రతినిధి వర్గం నాయకుడు జడ్. ఎ. భుట్టో ఇవాళ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ మొరార్జి దేశాయిని కలుసుకున్నారు.

ప్రాచీన, అధునాతనసంస్కృతులను మేళవించిన మహామనీషి

స్వామి వివేకానంద శతజయంత్యుత్సవసభలో మదరాసు ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ జోహార్లు

మదరాసు. జనవరి 17 (యు.ఎన్.ఐ.)

స్వామి వివేకానందుడు ఆధునిక ప్రపంచంలోని మేధావులందరిలోనూ ఉత్తమోత్తముడనీ. భారతదేశంలోని ప్రాచీన ఆధునిక సంస్కృతుల సమ్మేళన కర్త అనీ మదరాసు ముఖ్యమంత్రి శ్రీ కె. కామరాజ్ వర్ణించారు.

తపాలాశాఖవారు జారీచేసిన స్వామి వివేకానంద శతజయంతి స్మారక తపాలా బిళ్ళలను విడుదలచేస్తూ, స్వామివివేకానందుని జీవితంలోని ఆఖరు పది సంవత్సరాలలో అమెరికాలోని మేధావులు వారియెడ గనబరచిన గౌరవాభిమానాలే స్వామిజీ ఉన్నత మేధాశక్తికి బలమైన నిదర్శనమని శ్రీ కామరాజ్ అన్నారు.

తమ గురువుగారి ఉదర్శాలను ప్రచారం చేసేందుకునూ, సర్వసంగ పరిత్యాగులైన మత ప్రచారకుల వ్యవస్థను వ్యాపింప చేయడానికిన్ని ప్రపంచమంతటా రామకృష్ణ మఠాలనూ, ఉద్యమాలనూ స్వామి వివేకానందుడు స్థాపించిన విషయాన్ని ఉల్లిఖిస్తూ ఈ మఠాలు ఆ ఉన్నత మహాచార్యునికి శాశ్వతమైన స్మారకాలుగా నిలిచియున్నాయని శ్రీ కామరాజ్ తెలిపారు.

దీనికి ముందు ఉత్సవ నిర్వాహక సంఘాధ్యక్షులు శ్రీ స్వామి శైలాసానంద ఈ ఉత్సవాల ప్రాముఖ్యాన్నివివరించారు. రామకృష్ణ మతవ్యవస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మందంతటా నేడు ప్రారంభమవుతున్న శతజయంత్యుత్సవాలు ఒక సంవత్సరంపాటుసాగిస్వామి వివేకానందుని ఆదర్శాలను ప్రచారంచేసి వ్యాపింపజేయడానికి వినియోగపడతాయని అన్నారు.

1893లో షికాగోలోజరిగినప్రపంచ ధర్మాలపార్లమెంటు మహాసభకు "సత్య ప్రకాశా" న్వేషణకొరకు స్వామి వివేకానందుడు తమదరాసు నుండి యేబయలు దేరుట అక్కడవారు శాశ్వత కీర్తితో

(మిగాత 6వ పేజీలో)

అంధ్రభూమి, దిక్కాన్ క్రానికిల్ జాతీయ రక్షణనిధి వసూలైన విరాళాల మొత్తం రు. 1,98,147-98

పొగమేఘాలు — మీరాకకు నిదర్శనమా!
ఉత్తరాపేక్షగల కార్యాలయమునకు వ్యాపారరీత్యా వెళ్లినప్పుడు, మీ ఆగమన సూచకంగా దట్టమైన సిగరెట్ పొగమేఘాలుగాని, మీ రాకకు నిదర్శనంగా వేలమీద సిగరెట్ పీకలు, అగ్గిపుల్లల శ్రేణిగాని రూఢిగా వుండ అవసరం లేదు.
దూమపానమునకు, ఐహకారించుటకు మంచి ఆహ్లాదకరమైనవి
పనామా
Panama 20 CIGARETTES
ఇవి చివరి దమ్ము వరకూ మంచివి
ప్రత్యేక సంప్రదింపుకు కర్తలు: గోల్డెన్ టొబాకో కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్. బొంబాయి-56.
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో గొప్ప జాతీయ సంస్థ
Greens' Advtg.

పంచాంగం

శుక్రవారం

18-1-1963

శ్రీశుభకృత్ సంవత్సర పుష్య బహుళ అష్టమి పగలు 3-18 వరకు. తిథి ఉదయం 8-6 వరకు, వర్జ్యం పగలు 2-24 మొదలు 3-11 వరకు శూన్యతిథి

వ్యాపారస్తులకు:- వెండి బంగారాలు నిలకడ ప్రత్తి నూలు తేజి నూనెలు తేజి పసుపు. పొగాకు, మినుములు తేజి

రైతులకు:- మామూలు పనులు చూచుకొనుట మంచిది.

మంచి చెడలు:- ప్రయాణాలకు. గృహ మార్పులకు. అధికారులతో వ్యవహరించుటకు, అగ్రిమెంట్లకు. స్థిరాస్తి వస్త్రాలకు, కోర్టు వ్యవహారాలకు, డబ్బు లావాదేవీలకు, నూతన ప్రయత్నాలకు మంచిదికాదు.

అదృష్ట సంఖ్యలు:- 8-6-1

ఆంధ్రభూమి

శుక్రవారం 18 జనవరి 1963

"ఇద్దరు మిత్రులు"

ప్రమాదం గర్భితంగా ఉండబట్టి గాని, లేకపోతే సోవియట్ రష్యా. కమ్యూనిస్టు చైనాల "ఆదర్శ" కలహాన్ని వినోదంగా తీసుకుని తక్కిన ప్రపంచం ఆనందించి ఉండేది. ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న తూర్పు జర్మనీ కమ్యూనిస్టు కాంగ్రెస్ ప్రారంభమైంది. మహానాయకుడు కృశ్చేవ్ హాజరై నాడు "ఆల్బేనియా" అనే శిఖండిని అడ్డం పెట్టుకునిచైనా నియంత సిద్ధాంతాలను, పోకడలను. తూర్పార పట్టాడు. నిశితంగా ఘాటుగా ప్రసంగించాడు. యుద్ధం ద్వారా కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయాలనే మావో పట్టుదల మార్క్సిజమ్— లెనినిజమ్ సిద్ధాంతాలకు పూర్తి వ్యతిరేకం అని కమ్యూనిస్టు ఉన్నిషత్తులనుండి శ్లోకాలు ఉదహరించి మావో వాదాన్ని చీల్చి చెండాడాడు.

రెండు కమ్యూనిస్టు అగ్రరాజ్యాల అధినేతలు బాహాటంగా విడిచి బహిరంగంగా దెబ్బలాడుకుంటున్నారు! కమ్యూనిస్టు మత చరిత్రలోనే యిది అపూర్వ ఘట్టం.

కృశ్చేవ్ వాద సారాంశం యిది. మరొక ప్రపంచ యుద్ధాన్ని నివారించడం వివేకంగాని. తెచ్చి పెట్టడం మూర్ఖం. మూర్ఖమే కాదు. ఆత్మ విధ్వంసకరం మరొక ప్రపంచ యుద్ధమే వస్తే యిక ప్రపంచమనేది మిగలదు. కృశ్చేవ్ అంచనా ప్రకారం అమెరికా వద్ద సలభై వేల అణు బాంబులున్నాయి! రష్యా వద్ద కూడా తత్తుల్యంగానే ఉన్నాయి. ఉభయులూ డీకొంటే ఏం జరుగుతుంది? మొదటి దాడికే ప్రపంచ మహా నగరాలన్నీ భస్మీపటలమై 70 కోట్ల జనం బూడిద అయిపోతారన్నాడు కృశ్చేవ్ వీరత్వమంటే సర్వనాశనాన్ని తెచ్చి పెట్టడమా? లేక భూతలం మీద సర్వాంగ సుందరమైన జీవితాన్ని నిర్మించడమా? అని సవాల్ చేశాడు. "శాంతియుత సహజీవనాన్ని సమర్థించడమంటే క్యాపిటలిస్టు దేశాలలో వర్గ పోరాటాన్ని విరమించినట్లవుతుంది అని వాదించడం అమ్మమ్మ కథ" అని స్పష్టంగా, కుండబద్దలు కొట్టినట్లు చెప్పి మావో సిద్ధాంతాన్ని ఖండించాడు.

కృశ్చేవ్ ఉపన్యాసంలో, ధోరణిలో, ఆశ్చర్యకరమైనదిగాని యితః పూర్వం మనం ఊహించనిది గాని పిడీ లేదు. చైనా రష్యా నియంతలమధ్య కొంత కాలంగా అరచాటుగా కీచులాట జరుగుతూండడం ప్రపంచం గమనిస్తూ నేఉన్నది. తూర్పు బెర్లిన్ సమావేశంలో అది స్పష్టంగా బాహాటంగా వెల్లడి అయింది కృశ్చేవ్ మావోను పేరు పెట్టి తిట్టలేదు. కాని అల్బేనియా శిఖండిని అడ్డంపెట్టుకుని తిట్టాడు. కమ్యూనిజమ్ అనేది ఒక రాజ్య మతంగా ఓం ప్రథమం రష్యాలో పర్పడి(అధికమాసాలతో కలిపి)అర్ధ శతాబ్దం అయింది. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత తూర్పు యూరపునకు ఆ మతం విస్తరించింది పిమ్మట చైనాలో కమ్యూనిస్టు రాజ్యం అవతరించింది. రెండు అగ్రరాజ్యాలు. రెండు మహా పీఠాలు ఏర్పడేసరికి యిద్దరి మధ్యా సంఘర్షణ తప్పనిసరి అయింది. కమ్యూనిస్టు ఒరలో కూడా రెండు కత్తులు యిమడవు!

ఐతే బెర్లిన్ సమావేశంలో ఒక విషయం నిస్సందేహంగా రుజువై ప్రపంచానికి ఆశాజనకంగా ఉంది. ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలలో అత్యధికం కృశ్చేవ్ విధానాన్ని సమర్థిస్తున్నవి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి అతడే నాయకుడు అల్బేనియా వంటి "సత్తర కాయ" దేశాన్ని మినహాయిస్తేచైనా సమర్థించే కమ్యూనిస్టు పార్టీ మరొకటి లేదు. మావో సే-టుంగ్ ఏకాకిగా నిలబడి పోరాడుతున్నాడు. అణుయుద్ధం వస్తే మరీ మంచిదనే ధోరణిలో ఉన్నాడు. డెబ్బై యేళ్లు నిండిన మావో, తన ఆయుర్దాయం పూర్తి అయే లోపలనే ప్రపంచం అంతటా కమ్యూనిజాన్ని స్థాపించాలని రెపరెపలాడి పోతున్నాడు. చైనా ప్రజలలో ముప్పాతిక భాగం అణు బాంబులకు ఆహుతి అయిపోయినా ఫరవాలేదని అతని తెంపరితనం 60 కోట్ల చిల్లరలో ఆఖరికి ఒక కోటి మిగిలినా చాలని ఆయన ఉద్దేశం. మానవకోటి భస్మీపటలమైపోతేనేంగాక, కమ్యూనిజం గెలవాలి! అదీ అతని పట్టుదల. ఆపరేషన్ బల్లమీద రోగి చచ్చినా ఫరవాలేదు, శస్త్రం విజయవంతం అయితే చాలు! మూర్ఖుడు మావో; పురాణాలలో రాక్షసులవంటి వాడు.

కృశ్చేవ్ అలా కాదు వాస్తవికవాది ఏనాడో క్రిందటి శతాబ్దంలో మార్క్సు సూత్రీకరించిన "చారిత్రిక సత్యాలు"యీఅణుయుగంలో బూజు పట్టి పోయాయని కృశ్చేవ్ గ్రహించాడు. జవహర్ లాల్ నెహ్రూ పదే పదే ప్రపంచానికి బోధిస్తున్నదీ అదే నేటి అణుయుగంలో కమ్యూనిజమ్ క్యాపిటలిజమ్ అనే విభజనలకు అర్థంలేదు. పాతవ్యవస్థలన్నీ అట్టడుగునుండీ కదలిపోయాయి. తత్వవేత్త హెగెల్ నుండి కమ్యూనిస్టులు స్వీకరించి తమదిగా చేసుకున్న "త్రికసిద్ధాంతం"(సంకల్పం-వికల్పం—సమన్వయకల్పం) ప్రకారం చూసినా, "కమ్యూనిజమ్" అనేది చరమస్థాయి కానేరదు కదా! "పది జనిస్తుందో అది నశిస్తుంది" అనేది ప్రకృతి సత్యం ఫ్యూడలిజమ్ మారింది, క్యాపిటలిజమ్ మారింది. సోషలిజమ్ మారింది- ఒక్కొక్క వ్యవస్థ వస్తుంది. దాని అవసరం తీరాక శిథిలమై మరొక కొత్తవ్యవస్థకు చోటిస్తుంది కమ్యూనిజమూ అంతే.

ఆ సత్యాన్ని తెలుసుకున్న కృశ్చేవ్, కాలంతోపాటు మారడానికి సిద్ధంగా ఉన్నాడు. సహజీవనానికి ప్రత్యామ్నాయం అణుయుద్ధమైతే, సహజీవనమే కోరుకోదగినది అని గ్రహించాడు. అందుకే నేటి మానవ నాగరికతను ధ్వంసం చేయడానికి కాక, నిలబెట్టడానికి ప్రయత్నిస్తున్నాడు. అడ్డువస్తున్న మావోను అందుకే మందలిస్తున్నాడు. ఈ ఘట్టంలో అమెరికావంటి అగ్రరాజ్యం. పాశ్చాత్యదేశాలు మెళకువగా ఉండి. కృశ్చేవ్‌ను బలపరచడానికి ప్రయత్నించాలి. రష్యా - చైనా, యిద్దరు మిత్రులమధ్యా తగాయిదా వచ్చిందని సంతోషించి రష్యాను మరింత కవ్వించడానికి ప్రయత్నిస్తే బెడిసికొడుతుంది. ఇద్దరు మిత్రులు ఎంతగా ఒకరినొకరు వ్యతిరేకించి ద్వేషించుకున్నా బాహాటంగా సంఘర్షణకు దిగరనేది పాశ్చాత్యదేశాలు అర్థం చేసుకోవాలి.

సంస్కృత పరీక్షలలో ఒకే ప్రమాణం

వైస్ ఛాన్సలర్ల సమావేశం ఏర్పాటు చేయాలని యు.జి.సి.కి కేంద్ర బోర్డు విజ్ఞప్తి

న్యూఢిల్లీ జనవరి 17 (పి.టి.ఐ)

దేశంలోని విశ్వవిద్యాలయాలునిర్వహిస్తున్న సంస్కృత పరీక్షల ప్రమాణాన్ని, సాంకేతిక విద్య జాలాన్ని ఒకే విధంగా ఏర్పాటు చేసేందుకుగాను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులను సమావేశపరచవలసిందిగా యూనివర్సిటీగ్రాంట్స్ కమీషన్ ను కోరేందుకు కేంద్ర సంస్కృత బోర్డు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

గత నెల ఇక్కడ బోర్డు సమావేశమైనప్పుడు ఆమోదించిన సంస్కృత విద్య పునర్వ్యవస్థీకరణ పథకాన్ని పరీక్షలను నిర్వహించేటప్పుడు దృష్టిలో పుంచుకోవాలని బోర్డు అభిప్రాయపడింది.

ఒకే విధమైన ప్రమాణాన్ని నెలకొల్పితే అయా విశ్వవిద్యాలయాలు ఇస్తున్న సంస్కృత డిగ్రీలకు సంబంధించి విశ్వవిద్యాలయ గ్రాంట్సు కమిషన్ జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుకూలంగా వుంటుంది సంస్కృత వ్రాత ప్రతులను వెలికితీసి, ముద్రించేందుకు గాను ఇచ్చిన గ్రాంట్సు సౌకర్యాన్ని విశ్వవిద్యాలయాలకే కాకుండా అర్హతగల ఇతర సంస్థలకు కూడ విస్తరింపజేయాలని ఈ బోర్డు నిర్ణయించింది సాంప్రదాయక సంస్కృత పాఠశాల విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వటానికి ప్రాంతీయ సెలక్షన్ కమిటీలు చేసిన సిఫారసులను పరిశీలించిన తర్వాత, 1962-63 సంవత్సరంలో ఈ స్కాలర్ షిప్పుల ఇచ్చేందుకు వివిధ కేంద్రాలకు చెందిన 20 మంది అభ్యర్థులను ఈ బోర్డు సెలెక్టు చేసింది ఆర్థిక మంత్రిత్వశాఖతో సంప్రదించి నెలకు ఇచ్చే స్కాలర్ షిప్పు మొత్తాన్ని రు. 150 వరకు పెంచవచ్చని బోర్డు అభిప్రాయపడింది. ఈ స్కాలర్ షిప్పులను ఇచ్చేందుకుగాను అభ్యర్థులను సెలెక్టు చేయటానికిగాను నాలుగు ప్రాంతీయ సెలక్షన్ సంఘాలకు బదులుగా ఒక కమిటీవుంటేనే చాలా అనుకూలంగా వుంటుందని ఈ బోర్డు అభిప్రాయ పడింది,

గురుకులు విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వటానికిగాను విద్యామంత్రిత్వశాఖ ఒక పథకాన్ని ఏర్పాటు చేయాలని ఈ బోర్డు అభిప్రాయ పడింది. గురుకులాలలోని ఉపాధ్యాయుల విద్యా అర్హతల విషయంలోగానీ, జీతాల స్కేల్ విషయంలోగానీ ఒకే విధమైన పద్ధతి వాంఛనీయమని కూడా బోర్డు అభిప్రాయ పడింది. ఈ విషయాన్ని విద్యామంత్రిత్వ శాఖ పరిశీలించాలని ఈ బోర్డు సిఫారసు చేసింది.

కృశ్చేవ్ విధానాలకు గోములా- సమర్థన

బెర్లిన్, జనవరి 17

పారిస్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ గోములా ఇక్కడ కమ్యూనిస్టు నాయకుల సమావేశంలో మాట్లాడుతూ కృశ్చేవ్ విధానాలను పూర్తిగా సమర్థించారు.

మాస్కో, పెకింగ్ వివాదంలో కృశ్చేవ్ వైఖరినే ఆయన సమర్థించారు. సోవియెట్ కూటంలో రష్యా అత్యంత ప్రధానమైనదని ఆయన ఉద్ఘాటించారు.

ఏలూరు, జనవరి 17

ఏలూరు రామచంద్రరావు పేటలో శ్రీ వేంకటేశ్వర చతుర్థ సర్వసామ సప్తాహాలు జయప్రదంగా ముగిసినవి.

వినాయకుడు తీర్థం

అస్తమానమూ చెప్పే బారొకారే అయి, తక్కినవారు వినేవారయితే రక్షట్టదు సరిగదా, చెప్పే ఆదర్శాల మీద విశ్వాసం కూడా వినేవారికి సడలిపోతుంది. రాజధాని నగరంలో ఒకానొక స్వల్పాదాయ గృహ నిర్మాణ పథకానికి ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు శంకుస్థాపన చేస్తూ గృహ నిర్మాణ సంఘాలవారు నిర్మించిన కాలనీలలో పరిశుభ్రత గురించి కొన్ని ధర్మపన్నాలు పల్లించారు. అయా కాలనీలలో నివసించేవారు పరిసర పరిశుభ్రతను పాటించాలన్నారు. బలప్రయోగం చేసి అయినా పరిసర పరిశుభ్రతను కలిసంగా అమలు జరపాలన్నారు. మంచిదే; కాని ప్రజలను మందలించే ముందు ప్రభుత్వం తన కర్తవ్యాన్ని నిర్వహించాలిగదా! పరిసర పరిశుభ్రత అనేది మందలింపుల పల్లరాదు. అంతకన్న నిర్మాణాత్మకమైన చర్యలవల్ల వస్తుంది

* * *

స్వల్పాదాయాల, మధ్య ఆదాయాలవారు నివసించే కాలనీల పరిశుభ్రతసంగతి అటుంచుదాము నిర్లక్ష్యం పాలు కొంత ఉన్నా నాధనసంపత్తి కొరవడం పరిశుభ్రత లేకపోవడానికి ఎక్కువ కారణం. కాలనీల ప్రజలను మందలించేముందు ముఖ్యమంత్రి సచివాలయం సంగతి ఆలోచిస్తే బాగుండి పోయేది రాజధానిలోని పద్మవ్యూహం వంటి సచివాలయంలో ఏ కారిడర్- అనగా వరండా-చూసినా, సిబ్బంది పనిచేసే గది చూసినా. పరిశుభ్రతకు ఆమడదూరంలో ఉంటుంది. వరండాలు దర్శకం అయితే, ప్రజలకూ ఉత్సాహం మురికిగా ఉంటాయి. గదులు ఉల్లాసరహితంగా, గోదాములవలె ఉంటాయి గాని, పరిశుభ్రమైన ఆఫీసు గదులవలె ఉండవు. ఎటుచూసినా బూజులు; మురికి మరకలు సచివాలయం అంటే సామాన్య సంసార గృహమా అంటే కాదు సాక్షాత్తూ రాష్ట్ర ప్రభుత్వపు ప్రధాన కార్యాలయం: పరిశుభ్రంగా ఉంచడానికి కావలసినంత సాధనసంపత్తి ఉంది ఐనా అంతఅపరిశుభ్రంగా ఉంటుందేమి? ఆ ప్రశ్న మనం వెయ్యకూడదు; పాలకవర్గం చెప్పకూడదు. కొన్ని కొన్ని సిద్ధాంతాలు ఉపదేశాలేగాని ఆచరణకు కావు

* * *

కాలనీల పరిశుభ్రత సంగతి అటుంచుదాము. మహా నగరంలో తక్కిన అత్యవసర పంస్కరణల సంగతేమిటి? నానాటికీ శిథిలమై హరప్పా, మొహంజొదారో పురాతన జనపదాల తత్వాలలో బైటపడిన రోడ్లకన్న అధ్వాసంగా ఉన్న జంటనగరాల రోడ్ల సంగతి ఏమిటి? 1947 లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన కొత్త రోజులలో హైదరాబాదు రోడు చక్కని స్థితిలో దిష్టి తగిలేటట్లు ఉండేది. ఇప్పుడవి దిష్టి బొమ్మలలాగ ఉన్నాయి. వాటి సంగతి ఎవరూ పట్టించుకోరు. కార్పొరేషను మాటాడదు; ప్రభుత్వం మౌనం వహిస్తుంది రోడ్లు మాత్రం తుణతుణం శిథిలమవుతున్నాయి.

"ఉద్యమ నాయకా! చదువుకో:" అన్నట్టు, ప్రజలకు ప్రభుత్వం మార్గదర్శకం అయితే, ప్రజలకూ ఉత్సాహం వస్తుంది. ఒక్క రోడ్లే ఏమిటి పార్కులు చౌరస్తాలలో ఉన్న ట్రాఫిక్ వలయాలు అన్నీ శోభను కోల్పోయి సహాయాన్ని అర్థిస్తున్నాయి. పబ్లిక్ గార్డెన్స్‌లో మఖమల్ తివాసీలు పరిచినట్టుండవలసిన పచ్చిక మైదానాలు పసివాడి కనిపిస్తున్నాయి. అత్యవసర పరిస్థితి అంటే నిన్న మొన్న వచ్చింది. అంతకుముందు నగర శోభను, ఆకర్షణను నిలబెట్టడానికి ఎట్టి ప్రయత్నమూ జరగలేదు.

* * *

జంట నగరాలను కలిపే టాంక్ బండ్ అలాగే బోసిగా ఉంది. శ్రద్ధ వహించి కొంచెం కృషి చేస్తే ఎంతో ఆకర్షణీయంగా చేయవచ్చు. కాని అలాంటి స్వల్పవిషయాలను పట్టించుకునే నాథుడే కనిపించడం లేదు అతి ముఖ్యమైన అతిథులెవరైనా రాజధానికి వస్తే, కొంచెం బాగున్న రోడ్లగుండా వారిని ప్రభుత్వ అతిథి గృహాలకు తీసుకువెళతారు. చౌరిలో అక్కడక్కడ ఆర్చీలు కట్టించి పువ్వుల కుండీలు పెడతారు. అంతే అతిథులు వెళ్ళిపోయాక అంతా యథాప్రకారం మామూలు వికృతాకారం దాలుస్తుంది.

కాలనీల పరిశుభ్రత గురించి ప్రస్తావించారు సంజీవరెడ్డి గారు. కాని సదుపాయాల సంగతేమిటి! కాస్త శుభ్రంగా ఉన్న పేటలలో కూడా రెండు మూడు వీధులకు కలిపి ఒక మునిసిపల్ చెత్తకుండీ ఉంటుంది గృహాలలో నివసించేవారు అంత

(మిగతా 8వ కాలంలో)

★ విపులాచ పృథ్వీ ★

అష్ట కష్టాలుపడి కూడా నాటకం వేద్దామనుకోవడం మెచ్చుకోదగ్గ విషయమే. అయితే వేసిన ఆ నాటకం నలుగురికి నచ్చినట్లయితే బాధే లేదు. అలా కానినాడే "ఎందుకింత వృథా శ్రమ"అని నిస్పృహ కలుగుతుంది.

అసలు ఏదైనానాటకాన్ని వేద్దామూ అనుకున్నప్పుడు అది రంగస్థలం మీద చూపించడానికి ఎంతవరకూ అనువుగా ఉంటుందో ఆలోచించుకోవాలి. సాంకేతిక సహాయం పుష్కలంగా లభించే ఈ రోజుల్లో ఎలాంటి నాటినైనా రంగస్థలంమీద చూపించే వీలున్నప్పటికి ముఖ్యంగా ఎమెచ్యూర్స్‌కి వలసినన్ని హంగులు లభించడం సహజంగా కష్టమవుతుంది. ఎలాగో నానా హైరానా పడి అన్నింటినీ సమకూర్చుకున్నా శీరాటకంలో నాటకీయత లోపించినా, నటన కొరవడినా. చివరికది హాస్యాస్పదంగా తయారవుతుంది.

పూర్వం షేక్స్‌పియర్ నాటకాలు వేసేటప్పుడట అరణ్యానికి సంబంధించిన సీను చూపవలసి వచ్చినప్పుడు "ఫారెస్టు" అని ఒక అట్టమీద వ్రాసి పట్టేవారట. నటులు అరణ్యంలోనే ఉన్నట్టుగా నటించేవారట. ప్రేక్షకులకు నిజంగానే వారు అరణ్యంలోనే ఉన్నారా అన్నంత భ్రమకలిగేదట. నటన అంటే "మేక్ బిలీవే"కదా మరి!

ఇప్పుడు అరణ్యాలను స్టేజ్‌మీద సృష్టించుకున్నా నటులనటన ఆకుకు అందకుండా, పోకకుపొందకుండా ఉండడం కూడా కష్టం. అలాంటి పరిస్థితుల్లో నాటకంలో సెట్టింగ్స్ ప్రహసనంగా ఉన్నాయని చెప్పుకోవలసి వస్తుందేకాని నాటకం బాగుందనీ, నటులు చక్కగా అభినయించారనీ అనుకోవడానికి ఏ మాత్రం వీలుండదు. పిల్లి మాటకేం గాని, పిల్ల కూర్చున్న కుర్చీ బ్రహ్మాండంగా ఉంది అన్నట్టుగా ఉంటుంది. నటులు నాటకం ముఖ్యం. మిగతా హంగులన్నీ పై మెరుగులు మాత్రమే మెరుగులు లేకపోయినా బాధలేదుకాని అసలు లోపిస్తే ఎలా ?

సాంఘికాలు ఒకఎత్తు, చారిత్రాత్మకమైనమహత్తర విషయాలను నాటకంగా చూపించడం ఒక ఎత్తు. సత్యాన్ని మథించి. స్థాయిని దిగజార్చకుండా నలుగురికీ నచ్చేటట్టుగా రూపొందించవలసి వస్తుంది చారిత్రాత్మక నాటకాన్ని. బుద్ధ చరిత్రనే తీసుకుందాం పోనీ. బుద్ధుడి చేత కేవలం మన భావాలను, అభిప్రాయాలను చెప్పించడం అపచారమే అవుతుంది. సిద్ధార్థుడు ముసలివాడిని, రోగిని, మరోవైపు నిన్న మొన్న పెళ్లాడి కాపురానికి వచ్చిన తమషా ఒకటి శ్రీ ప్రకాశ్ చెల్లడించారు, హిందీ సాహిత్య సమ్మేళన పథకంలో గాబోలు

వి.ఎస్. రమాదేవి

శవాన్ని ఇలా బీభత్సకరమైన దృశ్యాలను చూసి, జీవితం మీద రోసి విరక్తితో రాజ్యం వదిలి వెళ్ళిపోతాడు ఇది చారిత్రాత్మకమైన సత్యం దానిని గమనించకుండా సిద్ధార్థుని చేత అంతఃపురాన్ని వదిలి తుణమే నేను ప్రపంచంలోని జీవులందరికీ సేవ జేయడానికి గాను సన్యాసం స్వీకరిస్తున్నాను. నాకు నేటికి జ్ఞానోదయమయింది, అంటూ ఉపన్యాసం ఇప్పిస్తే ఎలా? ఇల్లు వదిలిన చాలా సాళ్ళకి బోధివృక్షం కింద జ్ఞానోదయమయింది. సిద్ధార్థుడు బుద్ధుడయాడు. ఆర్తత్రాణపరాయణత్వం, కోర్కెలు లేకుండా చేసుకుని జీవిత జన్మరాహిత్యాన్ని పొందగలడని బోధించడం ఇలాంటివన్నీ అప్పటినుంచీ మొదలయాయి

అలాగే యశోధరవిషయం చూద్దాం భర్త ఇల్లు విడిచి వెళ్ళిపోయినప్పుడు "నాథుడు నన్ను విడిచి, దయలేని వాడై వెళ్ళిపోయాడే! ఎంత దురదృష్టవంతురాలిని" అని ఘోరంగా ఏడుస్తూ కూర్చుంటే, ఆవిడ యశోధర ఎలా అవుతుంది? మామూలు పుల్లమ్మ ఎల్లమ్మ అయి పూరుకుంటుంది. యశోధర గొప్ప ఆత్మశక్తిగల వ్యక్తి. ఆవిడ భర్త తనను విడిచి వెళ్ళిపోయినందుకు ఏడవలేదు. తనతో చెప్పి వెళ్ళనందుకు బాధపడింది. అన్నేళ్ళ సాహచర్యంలో కూడా భర్త తనను సరిగా అర్థంచేసుకోలేదే అని మథనపడింది. తన మార్గానికి నేను ఎందుకు అడ్డువస్తానని అనుకోవాలి. నేను సంతోషంగా వారిని పంపించేదానినే అని వాపోయింది. సిద్ధార్థుడేమయ్యాడో తెలియక ప్రజలంతా ఆందోళన పడుతున్న సమయంలో దేవదత్తుడు ఎలాగైనా వాళ్ళని మాయచేసి ఒప్పించి రాజుగా అవుదామని ప్రయత్నిస్తాడు. ఆప్రయత్నంలో అతను యశోధర దగ్గరకువచ్చి." ఇళ్ళ తిరిగినాడు గౌతముడు నన్ను నీవు చేపడితే మహారాణివి అవుతావు" అని అడుగుతాడు ఆ ఆచారంఆ వాటి రాజ్యంలో అమలులో ఉన్నదే అయినాయశోధరచలించకుండా "గౌతముడు నా భర్త. అంతటివాడిని మరొక్కరిని చూపించు" అని గౌతముని బొన్న త్యాన్ని మొదట తానే అందరికీ వెల్లడి చేసింది.

ఇక చెన్నుడూ అంతే మానసికంగా గొప్పస్థాయి అతనిది కేవలం సేవకుడిలా బేలతనంతో సిద్ధార్థుడు ఇల్లువదలి వెళ్ళిపోయేటప్పుడు ఏడవడు ప్రభువు సాంగత్యంతనకు కొరవడి పనిమాత్రమే దిగులు చెందుతాడు.

చారిత్రాత్మకమైన నాటకాలను వ్రాసేటప్పుడు, అందులోనూ ఆధ్యాత్మికమైన సంగతులను పొందుపరచేటప్పుడు, వాటికి సంబంధించిన సాహిత్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించి మరి పనికి పూనుకోవాలిగాని, చేతికి వచ్చినట్టుగా వ్రాసేస్తే అపహాస్యం పాలు గావడం మాట అలా ఉంచి, గొప్ప అపచారం చేసినట్టు కూడా అవుతుంది.

స్వామి వివేకానంద శతజయంతి

(1వ పేజీ తరువాయి)

నలిషి కులగురు ఈ నగరపు మహా దృష్టి ఈ నవరకిలోనే స్వామి వివేకానందుడు, తన స్వంత సోదరుడు స్వామి రామకృష్ణ పోషకత్వంలో రామకృష్ణ మఠ వ్యవస్థలోని తొలుదొల్త మఠాన్ని స్థాపించి చరియున్నందున ఆ మహాశత జయంత్యుత్సవాలను జరుపు కొంటున్న మదరాసుదే మహాభాగ్యం."

దీని తరువాత ప్రత్యేకంగా నిర్మించిన శాలనుండి ఈ ఉత్సవాల చిహ్నంగా జారీచేసిన తపాలా బిళ్ళనూ మొదటి నాటి కవరునూ శ్రీ కామరాజ్ విడుదల గావించి వారు స్వయంగా పోస్టుమాస్టరు జనరల్ శ్రీ యస్ ఆర్ కాశ్యప్ నుండి కొన్ని స్టాంపులనూ కవర్లనూ కొన్నారు

సామూహిక ప్రార్థనలూ, మత ప్రవచాలూ అన్నదానమూ నేటి ఉత్సవాల విశేషాలు.

నగరంలోని వివిధ భాగాల నుండి నేడు మొదట 40 ఊరేగింపులు బయలుదేరి ఉన్నత స్థలమైన మైలాపూరులోని రామకృష్ణ మఠం వద్దికి చేరుకొన్నారు

పవిత్ర వేద మంత్ర నాదంలో, కఠోపనిషత్తు, భగవద్గీతా శ్లోక పాఠంతో శతజయంత్యుత్సవ దోత్యకంగా నూరు చెమ్మెలను స్త్రీలు వెలిగించారు. మొదట ఒక పెద్ద జ్యోతిని స్వామి కైలాసానందజీ వెలిగించారు. ఉదయం పూట మంగళహారతి, భజనలు జరిగాయి.

సంవత్సరం పొడవునా జరుగనున్న రామకృష్ణ మఠపు శత జయంత్యుత్సవ కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయి లాంఛనప్రాయంగా ఈ నెల 20 న ప్రారంభోత్సవం జరుపనున్నారు.

రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, ప్రధాన మంత్రి నెహ్రూలనుండి మఠాధిపతులకు లభినందన సందేశాలందినవి.

రాష్ట్రపతి తమ సందేశంలో ఇట్లా అన్నారు.

భారతమాత పుత్రులలో శ్రేష్ఠుడైన వ్యక్తి శతజయంతిని దేశంలో ఇప్పుడు జరుపుట చాల సమంజసమైనది. ఆయన జీవితం ఒక హిందూయువకుని లో సంఘ సంస్కర్త యొక్కఉత్సాహానికీ, నిజమైన దేశభక్తి పూరిత వ్యక్తిలోని పోరాటానికీ,గల విచిత్ర సమ్మేళనాన్ని ప్రదర్శిస్తున్నది."

ప్రధానమంత్రి ఇట్లా తెలిపారు.

"స్వామి వివేకానందుని శతజయంతి సందర్భంగా నేనతనికి జోహారు లర్పించు తున్నాను గొప్ప దేశభక్తి పూరితుడూ, ఆధ్యాత్మిక నాయకుడూ మరెవ్వరూ చేయనంతగా ప్రజల మత్సాహ పరచిన వ్యక్తికి జోహారు లర్పించి ఉత్సవం చేసికొనుట చాలా తగ్గి యున్నది."

రాష్ట్ర ప్రభుత్వం శతజయంత్యుత్సవ సందర్భంగా నేడు సెలవు దినంగా ప్రకటించింది.

బొంబాయి

బొంబాయినగరం స్వామి వివేకానందుని శతజయంతి సందర్భంగా నాల్గు దినాల ఉత్సవాలను జరుపుకొంటున్నది. నేడు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది.

స్వామి వివేకానందునిచే స్థాపింపబడిన బొంబాయి పరిసరంలోని జార్ నందున్న రామకృష్ణ మఠపు ఆశ్రమం ఉత్సవదినాన్ని మతాచారాల ప్రకారం జరుపుకొన్నది. ఉదయంపూట "ఆరతి" భజనలూ, కీర్తనలూ, పవిత్ర గ్రంథ పారాయణలూ జరిగినవి.

ముఖ్యమంత్రి శ్రీకన్నంవార్ అధ్యక్షులుగాఉన్న బొంబాయిలోని స్వామి వివేకానంద శతజయంత్యుత్సవ సంఘం ఈ నెల 19 వ తేదీన ప్రధాన కార్యక్రమాలకు లాంఛనప్రాయంగా ప్రారంభోత్సవం జరుగుతుంది

మహారాష్ట్ర గవర్నరు శ్రీమతి విజయలక్ష్మిపండిట్ ఉత్సవాలకుప్రారంభోత్సవం చేస్తారు. మైసూరుమహారాజు ఈ ఉత్సవాలలో ప్రధానాతిథిగా ఉంటారు.

నేటి ఉదయం 6-25 గంటలకు రాష్ట్రంలో స్వామి వివేకానంద శతజయంత్యుత్సవాలు శంఖధ్వనాలతోనూ, ఘంటా నినాదాలతోనూ నగరంలో ప్రారంభమైనాయి.

ఈనాటి ప్రధాన కార్యక్రమం అరుణోదయంతోనే బేలూరులోని స్వామి వారి మందిరంలో వేద మంత్రపఠనంతోనూ భజనలతోనూ గంభీర వాతావరణంలో మంగళహారతితో ప్రారంభమైనది.

పేరున నుండే దూరదూర ప్రాంతాల నుండి వేల సంఖ్యలో భక్తులు "ఉత్తిష్ఠత. జాగ్రత. ప్రాప్య వరాన్ని బోధ్యత" అను సందేశమిచ్చిన మహర్షికి జోహారు అర్పించుట కొరకు తండోప తండాలుగా గుమి గూడసాగారు.

స్వామిజీ తమ జీవిత కాలంలో నివసిస్తూ ఉండి పూజ చేసికొనే గది దగ్గరికి అనేకులు భక్తులు ముకుళిత హస్తాలతో దర్శనం కొరకు ప్రశాంతంగా వచ్చారు. వారి స్వీయోపయోగ వస్తువుల నేకం ఈ గదిలో భద్రపరచి యుంచారు. వారందరూ స్వామీజీ మందిరాన్ని కూడా దర్శించుకొన్నారు. దీనిలో గోడలపై స్వామీజీ చిత్ర పటాలూ, వాని క్రింద వారి ఉపదేశ వాక్యాలూ చిత్రించ బడి ఉన్నాయి.

కలకత్తా స్టేట్ ట్రాన్స్‌పోర్టుకార్పొరేషన్ వారు ప్రజల సౌకర్యార్థం ప్రత్యేకమైన బస్సులను నడిపిస్తున్నారు

ఈ శత జయంత్యుత్సవాలను జరుపుకొనేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ కార్యాలయాన్ని, వ్యాపార సంస్థలూ సెలవును ప్రకటించాయి.

నగరంలోని జి. పి. ఓ కార్యాలయానికి అనేకులు శతజయంతి స్మారక తపాలా బిళ్ళను కొనడానికి గుమి కూడారు.!

దక్షిణేశ్వరంలోని అంతర్జాతీయ అతిథి గృహంలో నేటి ఉదయం రామకృష్ణ మహా మండలి ఆధ్యక్షులు సన్యాసి మహోత్సవమూ పూజలూ జరిగినవి.

ఉత్తర కలకత్తాలోని స్వామి వివేకానందుని పైతృక గృహంలో అతని బంధువులు కూడా శత జయంత్యుత్సవం జరుపుతున్నారు.

ఉదయం పూట నగర మేయర్ శ్రీ రాజేంద్రనాథ్ మజుందార్ చిత్తరంజన్ అవెన్యూలోని త్రిభుజాత్మక ఉద్యాన వనంలో స్వామీజీ విగ్రహ ప్రతిష్ఠ కొరకు శంకుస్థాపన గావించారు.

(6వ కాలం తరువాయి)

దూరమూ వెళ్ళి చెత్తను పోయాలంటే కాస్త కష్టమే. మరికొంచెం విరివిగా చెత్తకుండీలను ఏర్పాటు చేస్తే, పరిశుభ్రతకు తోడ్పడినట్లవుతుంది. కాని కార్పొరేషన్ ఆ పని చేయదు రాష్ట్రప్రభుత్వం ఆ సంగతి పట్టించుకోదు. అందుకు జంటనగరాలలో అక్కడక్కడ మూత్రశాలలున్నాయి. అవి రోడ్డుకు ఆమడదూరంలో కిక్కిరిసిన జనపథాలలో ఉంటాయి. ఆ శాలలకు తలుపులుండవు. అంతకన్న అసహ్యమైన కట్

మైనర్ ఇరిగేషన్ పనుల 9 కోట్ల అదనపు సహాయం

రాష్ట్రానికు లభించగలదని కేంద్ర ఉపమంత్రి శ్రీ థామస్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 17

దక్షిణ మండల రాష్ట్రాలలో మైనర్ ఇరిగేషన్ పథకాలపట్ల విశేషమైన ఆసక్తి ఏర్పడిందని కేంద్ర ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ యం థామస్ నేడు చెప్పారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితిలో అధికాహారోత్పత్తికొరకు కొత్తగా రూపొందించిన ఎన్ని మైనర్ ఇరిగేషన్ పథకాలకైనా కేంద్రం యివ్వజూపిన ఆదనపు సహాయాన్ని రాష్ట్రప్రభుత్వాలు సక్రమంగా వినియోగించుకొంటున్నవని శ్రీ థామస్ నేడిక్కడ పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.

కేంద్రఉపమంత్రి బెంగళూరునుండి నేటిఉదయం ఇక్కడికివచ్చారు మైనర్ ఇరిగేషన్ భూసారరక్షణ కార్యక్రమం పాడిపరిశ్రమ. పశుపోషణ పథకాలగురించి ఆయన ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి. వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఎ. జలరామరెడ్డి, రాష్ట్రప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపారు

కేంద్రసహాయ లో 9 కోట్ల పెరుగుదల

మైనర్ ఇరిగేషన్ పనులకుగాను రాష్ట్రాలకు సహాయంచేసే నిమిత్తం యీ ఏడాదికి కేటాయించిన 32 కోట్ల మొత్తంలో 8 కోట్ల 85 లక్షలు కేంద్రప్రభుత్వం ఎక్కువచేసిందని శ్రీ థామస్ పేర్కొన్నారు.

ఈ అదనపు కేటాయింపులో ఆంధ్రప్రదేశ్‌కు 174 లక్షలు లభిస్తాయి.

ఈ అదనపు సహాయంతో కలుపుకొని రాష్ట్రప్రభుత్వం యీ సంవత్సరం మైనర్ ఇరిగేషను పథకాలపై 470 లక్షలు ఖర్చుచేస్తుంది

ప్రభుత్వం వెలకొల్పిన యంత్రాగం భారీఎత్తున కార్యక్రమ నిర్వహణకు తగిన సౌకర్యము కలిగిఉన్నందున అదనపు సహాయాన్ని మరికొంత పెంచాలని చర్చల సందర్భంలో ముఖ్యమంత్రి అభిప్రాయం వెల్లడించారని శ్రీ థామస్ పేర్కొన్నారు. ఢిల్లీలో రేపు జరుగనున్న జాతీయ రక్షణ మండలి సమావేశంలో యీ సమస్య పరిశీలనకు రాగలదని ఆయన చెప్పారు

సత్వర ఫలితాలతో వివిధ ప్రాంతాలమధ్య ఒకే స్థాయిలో ప్రయోజనాలు సిద్ధించే అవకాశం ఉన్నందున మైనర్ ఇరిగేషన్ కార్యక్రమాలకు యింతోధిక ప్రాధాన్యం చూపుతున్నట్టు ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా శ్రీ థామస్ చెప్పారు.

అనావృష్టిప్రాంతాల అభివృద్ధి పథకం

శాశ్వతంగా అనావృష్టికి గురౌతున్న ప్రాంతాల సమస్యతో కేంద్రం తీవ్రంగా దోళన చెందుతున్నదని యీ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి 8 కోట్ల 70 లక్షల వ్యయంతో చేపడుకున్న పథకాన్ని కేంద్రప్రభుత్వం ప్రశంసించిందని ఆయన తెలియచేశారు

ఈ మొత్తంలో 530 లక్షలను మూడవ ప్రణాళికా కాలంలో ఖర్చుపెట్టడానికి అనుమతించినట్టు ఆయన చెప్పారు మైనర్ ఇరిగేషన్ క్రింద 4 లక్షలు, భూసార రక్షణ సహాయం పద్దు క్రింద 150 లక్షలు పైన పేర్కొన్న ఖర్చు క్రిందకు రాగలవని శ్రీ థామస్ వివరించారు.

ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం అవసరాలను తీర్చడమే యీ పథకం ఉద్దేశమని వర్తమాన సంవత్సరంలో యీ పథకం క్రింద 35 లక్షలు కేటాయించబడిందనీ, మైనర్ ఇరిగేషన్ పనులకై రాష్ట్రానికి మంజూరు చేసిన 174 లక్షల అదనపు కేటాయింపులో యిది భాగమేనని ఆయన పేర్కొన్నారు.

మహారాష్ట్ర మరియు ఇతర రాష్ట్రాలలో భూసార రక్షణ కార్యక్రమం అభివృద్ధి సత్ఫలితంగా లేదని అన్నారు శ్రీ థామస్.

కోళ్ళ పరిశ్రమాభివృద్ధికి పథకం

దేశంలోని కోళ్ళ సంపదలో అధిక భాగం ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో యీ పరిశ్రమ అభివృద్ధికై 6 లక్షల 57 వేల వ్యయంతో ఒక పథకాన్ని కేంద్రం సిద్ధపరచింది గుడ్ల ఉత్పత్తి అమ్మకాలకు సంబంధించి కూడా కొన్ని యితర పథకాలను రూపొందించినట్టు కేంద్ర ఉపమంత్రి తెలిపారు

రాష్ట్రంలో పందుల పరిశ్రమాభివృద్ధికి కూడా ఒక పథకం తయారైనట్టు ఆయన చెప్పారు.

పాలసరఫరా పథకం

హైదరాబాద్, విజయవాడలో సమగ్ర పాలసరఫరా పథకాలకు అవసరమైన సామగ్రిని ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ శిశు సహాయనిధి సరఫరా చేసిందనీ అని సెప్టెంబర్ నెలలో యిక్కడకు చేరగలవని శ్రీ థామస్ చెప్పాడు ఈ పథకానికి 56 లక్షలు వ్యయం కాగలదు దీనితోపాటు పశుపోషణాభివృద్ధి పథకంకూడా అమలు జరుగుతుంది.

బెర్లిన్ కుడ్యం ప్రాంతంలో కృశ్చేవ్ విహారం

బెర్లిన్, జనవరి 17 (ఎ. పి)

బెర్లిన్ నగరం మధ్యలో కమ్యూనిస్టులు నిర్మించిన గోడను సోవియెట్ ప్రధాని కృశ్చేవ్ నేడు సందర్శించారు

తూర్పు బెర్లిన్‌లో జరుగుతున్న తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ మహాసభకు హాజరౌతున్న కృశ్చేవ్. విదేశీయుల రాకపోకల తనిఖీకి ఉద్దేశించిన చెక్‌పాయింట్ చార్లీ అనే చోటికి వచ్చారు

తూర్పు జర్మనీ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు వాల్టర్ ఉల్బ్రిక్ట్ కూడా కృశ్చేవ్ వెంట వున్నారు.

తూర్పు బెర్లిన్ ప్రాంతంలోని గోడ సరిహద్దువరకు కృశ్చేవ్ నడచి వెళ్ళారు. పడిగజాల దూరంలో అమెరికా సైనిక స్థావరకేంద్రంపై ఎగురుతున్న అమెరికన్ పతాకాను అక్కడ నుండి ఆయన చూశారు

తూర్పు బెర్లిన్‌లోకి ప్రవేశం నిషేధ సూచకంగా నాటినతొలి ధ్వజంవద్ద కృశ్చేవ్ నిలబడ్డారు. తూర్పుబెర్లిన్ సైనికాధికారి మేజర్ జనరల్ షెల్మట్‌పోప్ తనిఖీకేంద్రం గురించి కృశ్చేవ్‌కు వివరించారు

గోడకు ఆవలవైపు సాయుధులై శిక్షణాలు ధరించిన అమెరికన్ సైనికాధికారులు రుండవప్రక్క జరుగుతున్న కార్యకలాపాలను తిలకిస్తూ నిల్చున్నారు

కృశ్చేవ్ అక్కడఉన్న సమయంలో సరిహద్దు దాటుతున్న వారని తూర్పు జర్మనీ అధికారులబృందం అటకాయించింది కూడా శ్రీ థామస్ పేర్కొన్నారు.

గనికూలి ఇద్దరు కార్మికుల మృతి

మరిఇద్దరికి సమాదపరిస్థితి

యెల్లెందు కాలరీస్‌లోసంఘటన

కొత్తగూడెం జనవరి 17 (పి. టి. ఐ)

యెల్లెందు కాలరీస్‌లో నిన్న గని పైకప్పుభాగం కూలిన కారణంగా అక్కడికక్కడే ఇద్దరు కార్మికులుమరణించారు. మరో ఇద్దరు తీవ్రంగాగాయపడ్డారు

సరిహద్దురేఖకు రెండడుగుల వెనుక నుండి కృశ్చేవ్ ఆరడుగుల దూరంలో ఉన్న పశ్చిమరాజ్యాల పత్రికా విలేఖరుల బృందంవైపు చేయి ఊపారు.

పావుగంటసేపు ఉన్న తర్వాత కృశ్చేవ్ అక్కడనుండికారులోవెళ్లారు

సోవియట్ ప్రధాని తూర్పుజర్మనీలో పర్యటించగలరని తూర్పుజర్మనీ అధికారులు పేర్కొన్నారు.

కమ్యూనిస్టు దేశాలతో చైనావాణిజ్యం తగ్గుముఖం

1959-61 సంవత్సరాల మధ్య కాలంలోనే 40 శాతం క్షీణించిన సూచన

న్యూఢిల్లీ, జనవరి 17 (పి. టి. ఐ)

కమ్యూనిస్టుదేశాలతో చైనావాణిజ్యం 1959-61 మూడుసంవత్సరాల కాలంలో 40 శాతం తగ్గిపోయిందని అధికారవాణిజ్య గణాంక వివరాలద్వారా తెలుస్తున్నది.

కమ్యూనిస్టుదేశాల వాణిజ్యంలో 40 శాతం తగ్గగా యితేమూడుసంవత్సరాల కాలంలో అన్నిదేశాలతో చైనా వాణిజ్యం 8 శాతం తగినట్టు అదే వివరాలు పేర్కొంటున్నాయి

1959వ సంవత్సరంలో సోవియెట్ యూనియన్ యితర తూర్పుయూరప్ దేశాలతో చైనా 102 కోట్ల స్టెర్లింగ్ (సుమారు 13.60 కోట్ల రూపాయలు) వ్యాపారం చేసింది. చైనా మొత్తం వాణిజ్యంలో యిది 66శాతం. 1960లో యిది 866 మిలియన్ స్టెర్లింగ్ (సుమారు 1154 కోట్ల రూపాయలు)కు తగ్గింది 1961వ సంవత్సరంలో యీ వాణిజ్యం 60 కోట్ల స్టెర్లింగ్ (సుమారు 800 కోట్ల రూపాయలు)కు తగ్గింది.

కమ్యూనిస్టు దేశాలలో ఏర్పడిన విభేదాలు ముఖ్యంగా యిటీవల చైనా-సోవియట్ సంబంధాలలో ప్రముఖంగా కానవస్తున్న విభేదాలు యీవాణిజ్యం తగ్గుదలకు కారణమని పరిశీలకులు భావిస్తున్నారు.

రిష్యా-ఇండియాల మధ్య వాణిజ్యం

అయితే సోవియట్ యూనియన్-ఇండియాల మధ్య వాణిజ్యం యిందుకు భిన్నంగా ఉంది 1960-1961 సంవత్సరాల మధ్య ఇండియాతో సోవియెట్ యూనియన్ వాణిజ్యం 34.72 కోట్ల రూపాయలు పెరిగింది. 1960లో సోవియెట్ యూనియన్ నుండి 210 లక్షల రూపాయల విలువ కలిగిన యంత్రాలు ఇండియాకు ఎగుమతి కాగా. 1961లో యీ సంఖ్య 1164 లక్షల రూపాయలకు పెరిగింది.

1961వ సంవత్సరంలో చైనానుండి సోవియెట్ యూనియన్‌కు బియ్యం కాని, సోయాబీన్సుకాని ఎగుమతి కాకపోవడం విశేషం. చైనాలో ఆహార పదార్థాల కొరతకు యిది నిదర్శనం పాదరక్షల ఎగుమతులు కూడా 1960 కంటే ఆ మరుసటి సంవత్సరంలో మూడువంతులు తగ్గిపోయాయి

తూర్పు యూరప్‌లోని ఒక్క అల్బేనియాతోమాత్రం యీ మూడేళ్ళ కాలంలో చైనా వాణిజ్యం అభివృద్ధి చెందడం గమనార్హం.

చైనా-సోవియెట్ యూనియన్‌ల మధ్య పొడమాపిన సైద్ధాంతిక విభేదాలలో అల్బేనియా చైనాకు అనుసరిస్తున్న సంగతి పాఠకులకు విదితమే.

ఈ మూడేళ్ళకాలంలో సోవియెట్ యూనియన్, తూర్పు యూరప్ దేశాలతో ఇండియా వాణిజ్యం అభివృద్ధి చెందింది. ఒక్క సోవియెట్ యూనియన్‌తోమాత్రం జరిగే చైనా వాణిజ్యాన్ని లెక్కలోకి తీసుకొన్నప్పుడు 1961వ సంవత్సరంలో 790 కోట్ల రూపాయలనుండి 1961 కి 424 కోట్ల రూపాయలకు దిగజారింది.

గవర్నర్ షక్కర్ నగర్ పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
షక్కర్‌నగర్ జనవరి 17

గవర్నర్, జనరల్ శ్రీ నరేష్ ఇక్కడికి ఇవాళవచ్చి చక్కెర ఫ్యాక్టరీ అంతా తిరిగిచూశారు.

క్లబ్ గ్రౌండులోజరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ జాతీయ రక్షణ కృషిలో ప్రజలు తమ పాత్రను నిర్వహించాలని ఉద్బోధించారు.

గవర్నరు ఇక్కడికిరాగానే ఫ్యాక్టరీ జనరల్ మేనేజరు శ్రీ విఠల్ రావు ఇంకా తదితర అధికారులు స్వాగతం చెప్పారు.

డైరెక్టరు బంగళాలో అల్పాహారం అనంతరం నిజాంసాగర్‌కు బయల్దేరి వెళ్లారు.

పాట్నానుండి ఢిల్లీకి ఉపరాష్ట్రపతి పయనం

పాట్నా జనవరి 17 (పి టి ఐ)

ఉపరాష్ట్రపతి డాక్టరు జాకిర్ హుసేన్ నేటి మధ్యాహ్నం, రైలులో న్యూఢిల్లీకి బయలు దేరి వెళ్లారు.

ఉపరాష్ట్రపతి పాట్నాలో మూడు రోజుల పాటు గడిపారు

ఆయనకు హార్డింగ్ పార్కు రైలు స్టేషన్‌లో, బీహార్ గవర్నర్ శ్రీ అనంత శయనం అయ్యంగార్ పాట్నా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ వి రామస్వామి, బీహార్ అసెంబ్లీ స్పీకరు. శ్రీ యల్. యన్ సుధాకరు యింకా రాష్ట్ర మంత్రులు వీడ్కోలు యిచ్చారు.

ఉపరాష్ట్రపతి రైలు నుంచి ఎక్కేముందు ఆయనకు గవర్నరు పూలమాలను వేశారు కొంతమంది పిల్లలు పుష్పగుచ్ఛాలను సమర్పించారు

యూరప్ మహిళల తిలక ధారణ

బొంబాయి జనవరి 17 (యు యన్. ఐ)

భారత మహిళల "తిలక ధారణ" అలవాటు త్వరలోనే పాశ్చాత్య స్త్రీల అలంకరణలో ఒక భాగంగా ఉండబోతున్నది.

ఎయిర్ ఇండియా హోస్టెస్‌లకు ముఖ సౌందర్య అలంకరణలో సలహా యిచ్చేందుకై ప్రస్తుతం ఇక్కడకు వచ్చిన "అలంకరణల నిపుణురాలు" మిస్ ఆలిస్ బాకస్ నేడు పత్రికా విలేకరులతో మాటాడుతూ." ముఖ సౌందర్య అలంకరణకు ఉపయోగించే ప్రత్యేక "తిలకాన్ని" ఉత్పత్తి చేసి మార్కెట్టులో ప్రవేశపెట్టే విషయాన్ని గురించి తమ సంస్థ పరిశీలించవచ్చని అన్నారు

చీరెలు, చెప్పులు మాదిరిగానే బొట్టు పెట్టుకునే అలవాటు కూడా యూరప్ ఖండంలో ప్రజాదరణ పొందగలదని ఆమె అన్నారు.

చైనాతో చర్చలు అమెరికా సహాయానికి అవరోధం కాబోదు: గాల్‌బ్రైత్ హామీ

బొంబాయి జనవరి 17 (పి.టి.ఐ)

చైనా-భారతదేశాల మధ్య సంప్రదింపులు సాగడంవల్ల భారతదేశానికి అమెరికా ఇవ్వజూపిన దీర్ఘకాలిక సైనిక సహాయానికి ఏవిధంగానూ అవరోధం కలుగబోదని అమెరికా రాయబారి జె.కె. గాల్‌బ్రైత్ ఇవాళ ఇక్కడ ప్రకటించారు,

పత్రికా విలేకరుల గోష్ఠి సందర్భంలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అమెరికా చైనా-భారతదేశాలమధ్య సంప్రదింపులు జరుగడానికి వ్యతిరేకంగా లేదని ఆయనస్పష్టీకరించారు "మా మిత్రులకు అనుకూలంగా ఉన్న షరతులపైన చర్చలు సాగాలని మేం వాంఛిస్తాం. అంతేకాని అసలు సంప్రదింపులు జరుగకూడదని అందుకు మేం ప్రతికూలమని కాదు" అన్నారు అమెరికా రాయబారి

భారత ప్రభుత్వం శక్తివంతమైన పరిస్థితిలో ఉండి మంతనాలు సాగించేవరకు అమెరికా ప్రజాభిప్రాయం వ్యతిరేకంగా ఉండబోదు. ఏమైనా ఇది భారత ప్రభుత్వానికి సంబంధించిన విషయం అని ఆయన అన్నారు.

చైనీయులతో వ్యవహరించే విషయం అమెరికా భారత ప్రభుత్వానికి ప్రత్యక్షంగా సైనా లేక పరోక్షంగా సైనా ఎలాంటి సలహా కూడా ఇవ్వలేదని గాల్‌బ్రైత్ అన్నారు.

రసెల్ అభిప్రాయంపై వ్యాఖ్య

భారత దేశానికి సైనికసహాయం ఇవ్వకూడదని అమెరికన్ సెనేటర్ రస్సెల్ వ్యక్తపరచిన అభిప్రాయాన్ని గూర్చి ప్రశ్నించగా భారతదేశంలోని శాసనసభ్యులు పార్లమెంటు సభ్యులఅభిప్రాయాలపై అమెరికాలో అభ్యంతరం తెలుపకూడదని వాంఛిస్తున్నట్టే అమెరికా సెనేటర్ల అభిప్రాయాలపై కూడా ఇక్కడి అంతగా పట్టించుకొనకూడదని నేను వాంఛిస్తున్నాను అని అమెరికారాయబారి సమాధానంచెప్పారు.

భారతదేశంపై చైనా దాడి జరపడంతోటే అమెరికాప్రతినిధివర్గంతో ఇక్కడికి వచ్చిన జనరల్ అడమ్స్ భారత సైనికులు చైనీయులను ప్రతిఘటించడం అసమాన ధైర్య సాహసాలను, శౌర్యాన్ని ప్రదర్శించారని తమ నివేదికలో పేర్కొన్నారని. భారతసేనలు పొందిన పరాజయాలకు గల కారణాలు అమెరికాసేనలు పొందిన పరాజయాలకుగల కారణాలకు భిన్నంగా లేవని కూడా ఆయన తమ నివేదికలో పొందుపరచారని గాల్‌బ్రైత్ తెలియజేశారు.

భారత-పాక్ చర్చలు

ఢిల్లీలో ప్రస్తుతం కొనసాగుతున్న భారత-పాక్ చర్చలు విజయవంతంగాగలవని ఆయన తమ ప్రగాఢ విశ్వాసాన్ని ప్రకటించారు.

అమెరికా రాయబారి నిన్న ఢిల్లీలో పాక్ ప్రతినిధివర్గ నాయకుడు జె. ఎ. భుట్టోతో జరిపిన సమావేశంద్వారా ఈ ప్రకటనకు ప్రాముఖ్యం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.

భారత పాకిస్తాన్‌లనుగురించి వేయబడిన తదితర ప్రశ్నలను త్రోసివేస్తూ ఉభయదేశాలమధ్య పోటాపోటీలను లెక్కిస్తూ కూర్చోవడానికిది అదను కాదని ఆయన అన్నారు.

భారతచైనాలమధ్య పోరాట విరమణజరిగింది కాబట్టి భారతదేశానికి పశ్చిమరాజ్యాలు సైనికసహాయం చేయటం మానుకోవాలని పాకిస్తాన్ విదేశాంగశాఖమంత్రి లండన్‌లో ఇటీవలచేసిన ప్రకటననుగురించి ఆయన వ్యాఖ్యానించ నిరాకరించారు.

గతవారం అమెరికానుండి ఒక నౌక నిండుగా ఆయుధాలు భారతదేశానికి చేరుకున్నాయని. మరొక నౌక వచ్చే వారం చేరుతుందని ఆయన తెలిపారు.

భారతదేశానికి ఆయుధ సహాయం చేసే విషయమై అమెరికాలో గత మూడు నాలుగు వారాలనుండి వాస్తవం కాదని కూడా ఆయన అన్నారు

భారతదేశం కొంచెం వెనుకాముందు లాడటం వల్ల ప్రస్తుతం చేస్తున్న సహాయానికి బడ్జెటులో అవకాశం కల్పించలేదని వియతనామ్ ఇంకా తదితర ప్రాంతాల కోసం చేసిన కేటాయింపుల నుండి ప్రస్తుత సహాయం అమెరికా కాంగ్రెస్ అంగీకరించ గలదన్న విశ్వాసంతో చేయబడుతున్నదని గాల్‌బ్రైత్ వివరించారు.

చైనా భారతదేశం పైన దాడి చేస్తుందని అమెరికా కూడ ఊహించలేదని ఆయన అన్నారు.

ముక్‌పేట కాలనీలో సంక్రాంతి ఆటల పోటీలు

హైదరాబాదు, జనవరి 17

ప్రతి సంవత్సరంవలె ఈ యేడు కూడా సంక్రాంతికి వారం రోజులు ముందుగా మలకపేట కాలనీలో ఆటల పోటీలను నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్, బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, కారమ్స్ మొదలైన ఆటలలో జరిగిన పోటీలలో మొత్తం 300 లకు పైగా ఆటగాళ్లు పాల్గొన్నారు. బాడ్మింటన్, కారమ్స్ ఆటలలో సనత్‌నగర్ ఇర్రమంజిల్, మల్లేపల్లి ఆటగాళ్లు కూడా పోటీ చేశారు ఈ పోటీలన్నీలోగి పండుగవాటికి ముగిసినవి బోగి పండుగనాడు పిల్లల ఆటల పోటీలు, పెద్దవాళ్ళకు "టగ్ ఆఫ్ వార్" వంటి వినోదాలు జరిగాయి.

పండుగనాటి సాయంత్రం రిక్రియేషను క్లబ్బుప్రాంగణంలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు ప్రభుత్వ ప్రాథమికశాఖ కార్యదర్శి శ్రీ విద్యాసాగర్ హాజరైనారు. పిల్లలకు పెద్దవాళ్ళకు నూరుకు పైగా బహుమతులు పంచిపెట్టి, ఇలాంటి ఉపయోగకరమైన వినోదకరమైన కార్యక్రమాలు నడిపిస్తున్నందుకు కాలనీ సంఘము వారిని అభినందించారు.

ఆరభళో మరొక విశేషం "దేవిషో" కాలనీ డిస్పెన్సరీకి చెందిన డాక్టరు శ్రీ యాదగిరిరావు నముతంలో పాటల ప్రదర్శం జరిగింది. ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉన్న నలుగురు పనివారికి ఆయన బహుమతులు ఇచ్చారు.

కాలనీ సంఘానికి చెందిన శ్రీయుతులు ధర్మారావు (అధ్యక్షుడు,) ప్రభు (ఉపాధ్యక్షుడు) సత్యమూర్తి (కార్యదర్శి) శ్రీ రామచంద్రరావు, ఇంకా ప్రతాపరెడ్డి. ఆచార్యులు మొదలైన వారి కృషి ఫలితంగా ఈ చక్కటి కార్యక్రమాలు జరిగాయి.

అమెరికాలో ఇద్దరు సోవియట్ రచయితల పర్యటన

వాషింగ్‌టన్, జనవరి 17

రచయిత వి.కతయేవ్, నాటక కర్త విరోజోవ్ యిప్పుడు సోవియట్ అమెరికన్ సాంస్కృతిక ఆదాన ప్రదానాల ఒడంబడిక ననుసరించి అమెరికాలో పర్యటిస్తున్నారు. వారు ఒక మాసం పాటు అమెరికాలో వుండి అమెరికన్ల సాహిత్య, కళా జీవితాలను గురించి తెలుసుకొంటారు.

సోవియట్ రచయితలు అమెరికన్ విశ్వవిద్యాలయ స్లావిక్ సెమినారు హాజరయ్యారు. సెనేటర్ హాఫ్‌ర్‌కు సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖుల్ని కలుసుకొన్నారు.

"ప్రాచీన, ఆధునిక యుగాలకు వారధి"

నగరసభలో స్వామీ వివేకానందకు శ్రీ పి. వి. నరసింహారావు జోహార్లు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాదు జనవరి 17

జంటనగరాల ప్రజలు నేడు వివేకానంద శతజయంత్యుత్సవాలు జరుపుకొన్నారు

బహిరంగసభలు ప్రత్యేక ప్రార్థనలు శతజయంత్యుత్సవ సందర్భంగా ప్రసంగాలు మొదలైన కార్యక్రమాలు రామకృష్ణ మఠంలోను ఇంకా తదితర సంస్థల్లోను జరిగాయి

ఉభయనగరాల్లోను ప్రభుత్వ కార్యాలయాలువిద్యాసంస్థలువ్యాపార సంస్థలు మూసివేశారు.

జనరల్ పోస్టాఫీసులో నేడు స్వామీ వివేకానంద శతజయంత్యుత్సవ స్మారక తపాలాబిళ్లలు విక్రయించబడ్డాయి,

ఖైరతాబాదులో జరిగిన బహిరంగ సభకు న్యాయ సమాచార శాఖమంత్రి శ్రీ పి. వి నరసింహారావు అధ్యక్షత వహించారు. లక్డీకాపూల్ నుండి ఖైరతాబాదులోని గాంధీ మునిసిపల్ పార్కువరకుగల రోడ్డుకు స్వామీ వివేకానంద రోడ్డు అని పేరు పెట్టాలని ఆసభలో ఒక తీర్మానంచేశారు. ఈ విషయమై మునిసిపల్ కార్పొరేషన్ సత్వరచర్య తీసుకోవాలని ఖైరతాబాదు పౌరులు కోరారు.

రాజధాని నగరంనుండి వెలువడు పత్రికలు స్వామీ వివేకానంద జీవితం, నందేశాలనుగూర్చి ప్రత్యేక వ్యాసాలు ప్రచురించాయి.

"వివేకానంద రాక్ మెమోరియల్ కమిటీ" అధ్వర్యాన ఆంధ్ర యువతీ మండలిలో బహిరంగసభ జరిగింది మహిళాకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీదేవి అధ్యక్షతవహించారు స్వామిజీ జీవితం, ఆయన సాగించిన కృషి నిగురించి ప్రముఖులు ప్రసంగాలుచేశారు

ఖైరతాబాదులో సమాచారశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ "స్వామీ వివేకానంద గతానికి బానిసలుగా తయారుకాకూడదని విశ్వసించిన ఆధునిక స్వామి అనీ కేవలం గ్రుడ్డిగాగడిచినకాలాన్ని పట్టుకొనివెళ్లాడటంబలహీనతకులోనుకావత్వానికి చిహ్నమని అన్నారు. ప్రాచీన అధునాతన యుగాలకు స్వామి వివేకానంద వారధి వంటి వారని అన్నారు"

ఏ ప్రమాదాన్నైనా సరే ఎదుర్కొనడానికి పంపిదులుగా పడమే స్వామి వివేకానందకు నిజంగా జోహార్లు అర్పించడమని, మనకు లోహకండరాలు, ఉక్కు నరాలు కావాలని ఆనాడు వివేకానంద అన్నమాట నేటి అవసరాన్ని చక్కగా ప్రతిబింబిస్తున్నదని, ప్రజలు నిర్భయులై దేశం ఉత్తర సరిహద్దులో ఉప్పతిల్లిన ఉత్పాతాన్ని ఎదుర్కొనడంపైనే ప్రజలు తమ లక్ష్యాన్ని కేంద్రీకరించాలని ఆయన ఉద్బోధించారు.

పట్వారి హత్యకేసులో ముద్దాయిలపై చార్జిషీట్ దాఖలు

సికిందరాబాదు జనవరి 17

మారం వెంకటకృష్ణ అనే ఒక పట్వారిని హత్యచేసాడన్న నేరంపై బాకియాలక్ష్మి, మరో ముగ్గురిపైన క్రైమ్ బ్రాంచి సి ఐ. డి పోలీసువారు గత మంగళవారంనాడు. సికింద్రాబాదు సైన్యే స్పెషల్ మేజిస్ట్రేటు కోర్టులో అభియోగాన్ని దాఖలుచేశారు.

నేరస్తులందరు లంబాడా కులస్తులు పట్వారీ కోర్టునుంచి ఇంటికి పోతుండగా మహబూబాబాద్‌వద్ద రైలుకట్ట సమీపంలో ముద్దాయిలందరూ చుట్టుముట్టి గొడ్డలితో ఆయన తలను నరికారని పోస్టుమార్టం వారు ముద్దాయిలపైన నేరాన్ని ఆరోపించారు.

ముద్దాయిలకు, పట్వారీకి మధ్య భూసంబంధమైన తగాయిదా ఉన్నదని ఈ హత్యకు అదేకారణమని కూడా ప్రాసిక్యూషన్ వారు పేర్కొన్నారు.

పుట్టినప్పుడే 16 పౌనుల బరువున్న శిశువు

పెర్త్, (ఆస్ట్రేలియా) జనవరి 17 (ఎ. పి)

జడ్విగా సుచాకీ అనే 36 సంవత్సరాల పోలిష్ స్త్రీ 16 పౌనుల, 2 పౌన్సుల బరువుగల మగ శిశువును నిన్న ఇక్కడ ప్రసవించింది

నెలలు నిండకముందే ఈ శిశువు కల్గినట్లు తల్లి చెప్పింది.

ఇంతకుపూర్వం ఐదు కాన్పులలో కల్గిన బిడ్డల బరువు 11 నుండి 14 పౌన్సు వరకూ ఉండని ఆమె తెలిపింది.

సుచాకి ఎత్తు అ 5-4 1/2 అం. బరువు 266 పౌనులు.

ఆమె భర్త పీటర్ సుచాకీ ఎత్తు అరడుగులు. బరువు 168 పౌన్సు

మాతా శిశువులు ఆరోగ్యంగానే ఉన్నారు

బోధన్‌లో రక్షణనిధికి రు. 42 వేల సమర్పణ

బోధన్, జనవరి 17 (పి. టి. ఐ)

మాతృదేశరక్షణకై శక్తికొలది విరాళ మివ్వాలని గవర్నర్ శ్రీనగేశ్ నిన్న ఇక్కడ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

బోధన్ మున్సిపాలిటీ ఆయన గౌరవార్థం ఏర్పాటుచేసిన పౌరసన్మానంలో ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా అభివృద్ధికర ప్రణాళికలో ప్రాధాన్యత విషయంలో మార్పు వుంటుందని, ఆ ప్రాధాన్యతల మార్పిడి స్వచ్ఛందంగా వుండాలని ఆయన అన్నారు. మారుతున్న పరిస్థితుల అవసరాలనుతీర్చే విధంగా ప్రణాళికలను అమలుపరచవలసి వుందని గవర్నర్ అన్నారు.

రక్షణ సన్నాహాల పట్ల స్త్రీలు చేస్తున్న పనిని గవర్నర్ ప్రస్తుతించారు అత్యధిక సంఖ్యలో పాయుధ దళాలలో చేరవలసిందిగా గవర్నర్ ప్రజలకు విజ్ఞప్తి చేసారు.

ఈ సందర్భంలో గవర్నర్‌కు రు. 42 451ల చెక్కు రక్షణ నిధికి విరాళంగా సమర్పించబడింది ఒక స్థానిక కళాశాల రు. 10వేలు నిధికి విరాళంగా సమర్పించింది. పంజే మహంగం 550 దిండు గలేబులను, 104బెడ్ షీట్లను సమర్పించింది.



ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో ఒకటైన వరంగల్‌కు జాతీయ రక్షణనిధికై రూ. 12.50 లక్షలు సేకరించడానికి లక్ష్యం నిర్ణయించబడింది.

1963 జనవరి 15వ తేదీ ఆదివారంనాటికి యీ జిలా ఆ లక్ష్యాన్ని అధిగమించి మొత్తం రూ. 15 లక్షలు సేకరించగలిగింది వరంగల్ జనాభా 15 లక్షలు కనుక రూ. 15 లక్షలు సేకరించడంలో ప్రతివ్యక్తీ ఒక రూపాయి చొప్పున ఇచ్చినట్లయింది.

ఈ విధంగా వరంగల్ తొలుత నిర్ణయించిన లక్ష్యాన్ని అధిగమించి. తలకొక రూపాయి ఇవ్వాలనే లక్ష్యాన్ని నిర్ణీత గడువుకు 13 రోజులు ముందుగానే సాధించింది!!

1963 జనవరి 21వ తేదీ నాటికి మనం రూ. 3.50 కోట్లు సేకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నాము వరంగల్ దీనిని ముందుగానే సాధించింది.

కొన్నాళ్ల క్రితం, "మీరు మీవంతు రూపాయి ఇచ్చారా?" అని మేము అడిగాము.

ఈ నాడు వరంగల్‌లో ప్రతి ఒక్కరూ సగర్వంగా తలెత్తుకొని అంటారు "అవును మాకృషి అంతటితో ఆగిపోలేదు ఇంకా కొనసాగుతూవుంది."

ఇంత మొత్తాన్ని "చిన్న వాళ్లు" అనదగినవారే సేకరించడం గమనార్హం. ఏ వ్యక్తిగత విరాళం కూడా రూ. 10,000 లకు మించలేదు. చాలా వరకు గ్రామీణ ప్రాంతాలలోనే సేకరించిన మొత్తం ఇది.

వరంగల్ మన అభినందనాలకు పాత్రమైనది నేడు రాష్ట్రమంతటిలోకి గర్వ కారణమైన కార్యాన్ని అది సాధించింది. ఇతర జిల్లాలుకూడా దీనిని సాధిస్తాయి.

1963 జనవరి 26వ తేదీనాటికి రూ. 3 1/2 కోట్లు సేకరించడమే మన లక్ష్యం.

ఆంధ్రప్రదేశ్ యీ లక్ష్యం అవశ్యం సాధిస్తుంది.

స. హా. పం శా. ఆం. ప్ర.

క్షాత్రధర్మ ప్రబోధక సాహితీ సృష్టి తక్షణ కర్తవ్యం

గోష్ఠి సంఘ సమావేశంలో ప్రముఖుల ఉద్బోధ

అమలాపురం, జనవరి 17

స్థానికగోష్ఠి సంఘముపారి ఆధ్వర్యమున ఇక్కడ సుబ్బరాజ భవనములో ఇటీవల జరిగిన సమావేశంలో శ్రీ జి. వి. సుబ్బారావు "దేశరక్షణ మన కర్తవ్యము" అను విషయంపై ఉపన్యసించారు. ఈ సందర్భమున దుర కవులు, రచయితల కర్తవ్యము గురించి పలువురు ముచ్చటించారు. సభకు డిప్యూటీ కలెక్టరు శ్రీ వి. వెంకటేశ్వర్రావు అధ్యక్షత వహించారు. సభలో యీదిగున తీర్మానము ఏకగ్రీవముగ అంగీకరించబడింది.

"మానవకోటిలో పరిపూర్ణత సిద్ధించుటకై వలయు నవరసస్ఫూర్తిలో యింతవరకు శాంతి, కరుణాదిరసములకు మాత్రమే ప్రాధాన్యత ఒసంగబడి రౌద్ర, వీర, భయానక బీభత్సరసముల పోషణ చాలవరకు లోపించుటచేతనూ, లోగడ పాకిస్తానీయులు కాశ్మీరము నందును, యిటీవల చైనావారు లఢక్, నీఫా ప్రాంతములందును జరిపిన దురాక్రమణత దృష్ట్యా అయిననేమి. ప్రావంచిక పరిస్థితులవల్ల నైతేనేమి, దేశ స్వాతంత్ర్య రక్షణకును, ప్రజాసౌష్ఠవమునకును, అభ్యున్నతికిని, యింతటనుండి మన రచయితలు తమ రచనలలో శాంత్యాది సామ్యరసములతో పాటు రౌద్రాదిరసములకును తమ ప్రాధాన్యత వొసంగుట అవసరమని యీ గోష్ఠివారు భావిస్తున్నారు,

"సర్వ సిద్ధికై భారత ప్రజలలో రాజనీతి పూరితములును ధర్మ యుతములు నగు మనుస్మృతి (7వ అధ్యాయము) భారతము నందలి శాంతి పర్వము, భగవద్గీత మున్నగు ఉద్గ్రంథములలోని క్షాత్ర ధర్మ ప్రబోధమును. తదనుగుణ్యమగు రాజపుత్ర గాథలు, శివాజీ, బొబ్బిలి, పల్నాటి సీతారామరాజు, బోను ఇత్యాది వీర కథలు గాథలు యెక్కువగ ప్రబోధిత బడవలెననియు. మన దేశీయ, (ప్లానింగ్), అంతర్జాతీయ విధానములందును, విద్యా విధానము, సాంఘిక, ఆర్థికాది వ్యవస్థల యందును వలయు మార్పులు తేబడవలెననియు, ఈ గోష్ఠి భారతీప్రాయపడుచున్నారు.

గత 30 ఏండ్లుగ మన జాతీయాభివృద్ధికై ప్రజలలో నైతిక ఆర్థికాభివృద్ధితోపాటు దేశ రక్షణకును తగు యత్నములు గావించబడవలెనని నిరంతర కృషియొనర్చి, జాతి పతాకములో ప్రధాన చిహ్నముగ రాట్నమునకు మారుగ ఉభయతారకమగు చక్రమే యుండగుననియు, సూచించిన శ్రీ జి. వి. సుబ్బారావు తమ ఉపన్యాసములో యిటుల తెల్పిరి:

"దేశరక్షణవిషయము రెండు విధములుగ జూడవలసియున్నది. తత్వ విషయము కార్యాచరణ విషయము ఈ రెండింటిలో "యద్భావమ్" తద్భవతి" అనుఆర్యోక్తి ననుసరించి ముందు మన తత్వమందు సంస్కారము కలిగిన గాని. కార్యక్రమములో వలయు మార్పులు రాజాలవు "మాజీవితములో భాగవతమారము. భారతమారములను రెండు మార్గములున్నవి. వీనిలో బుద్ధుడు క్రీస్తు, గాంధీలు యెక్కుడుగ భాగవత మార్గమునుసరించిరి కాని రాజకీయాలలో మన దేశమునందును అన్య దేశములందును అనన్యథముగ ఆచరణలో నున్న మార్గము భారత మార్గము. ఇందు సామదాన భేదదండోపాయములను నాలుగు సాధనోపాయములను పెద్దలు సూచించిరి. "ప్రవ్యాతేజోమయం దండమ్" అని మనువు చెప్పెను ఇందుకు వలయు నియమ నిబంధనాదులన్నియు ముఖ్యముగ మను చరిత్ర 7వ ప్రకరణమునందును శాంతములోని శాంతి పర్వమునందును సవిస్తరముగ చెప్పబడినవి దీని వల్ల మన రాజకీయములలో మనము ముఖ్యముగ ఉపాసించదగు ధర్మము జాతీయ ధర్మము నిమనము గ్రహింపగలము ఈ గ్రంథములలో మన రాజ్యపాలనకు సంబంధించిన ఆంతరంగిక విషయములే కాక విదేశాంగ నీతి, యుద్ధ విషయములు, సంధి విషయములు వారులు మున్నగు వారి గూర్చి మనము విపులముగ చదువుదుము ఈ మార్గములో జీవిత లక్ష్యము ఒక్క శృంగార శాంతి కరుణాదిరసాన్వితమగు శాంతి మాత్రమే కాదు వీర, రౌద్ర బీభత్స భయానకాదికములలో గూడిన నవరస స్ఫూర్తియే."

అంగబలం

రాజకీయ దృక్పథమందిట్టి భావ సంస్కారములతోపాటు మన కార్యక్రమము మందు జరుగవలసిన పెక్కు మార్పులను గూడ శ్రీ సుబ్బారావు తమ ఉపన్యాసములో ముచ్చటించారు. అందు అంగబలముగురించి యిటీవలతగు ప్రబోధము లేదనియు అర్థబలముకంటె అంగబలమే యెక్కువ ముఖ్యమనియు; గత యుద్ధానంతరము జాతీయ రక్షణ దళ [illegible] మన దాక్షిణాత్యులు సాధించిన వారు.

బలమును మనము చేవిడువరాదనియు ఇతర దేశీయులతోపాటు ఆంధ్రులును సైనికరంగమున అగ్రస్థానము వహించుటకిచ్చట ఒక లక్షమంది తో ఒక రాష్ట్రీయ సేనయవసరమనియు శ్రీ సుబ్బారావు సూచించిరి. కేవలము కాల్బలములే కాదు-విమానదళములును అవసరములే. 600 మైళ్ళతో సాయున్న ఆంధ్రసీమలో నౌకాదళము లేకపోవుట శోచనీయము. సైనికచట్టము సవరింపబడవలెను ఊరూర శాలింభానాలు వెలయవలెను.

ఆర్థిక బలం

దేశ రక్షణకై యిప్పటి 400కోట్లు 900కోట్లవరకు క్రమముగ వృద్ధిగావలెనని చెప్పుచున్నారు. ఇందుకు మార్గాన్వేషణకై పెద్దలు యోచించుచున్నారు. కాని ప్రజలలోనుండి రావలసిన "బ్రచ్ఛిక విరాళములు"గూర్చి మనము శ్రద్ధ చేయవలసి యున్నది. ఇందుకై యొక ఆర్థిక విప్లవమే అవసరము నాశ్చర్యము. ఈ లోగా ప్రజలు ప్రభుత్వ రక్షక నిధులకు శక్త్యానుసారము తోడ్పడవలెను. కాని మన రాష్ట్రములో సంకల్పించిన అదనపు పన్నులను కనీసము ఈ పటికి నిలుపుదల చేయుట మగచిది బంగారపు కంట్రోలు నిబంధనలు యుద్ధ - తప్పకుండా ప్రజలు శిరసావహించవలెను. కాని యిందువల్ల వృత్తిని కోలుపోవు స్వర్ణకారులకు ప్రత్యామ్నాయవృత్తులు చూపుట అవసరము. ప్లానింగు విధానము ఉచితరీతి సంస్కరింప బడవలెను.

రాజకీయములలో యిట్టి క్లిష్ట సమయములో పార్టి దృక్పథము, పార్టి విభేదములు పనికిరావని చెప్పుచూ, పరిపాలన సాగించుచున్న కాంగ్రెస్ వారిలోని ముఖాతత్వమునకైనను వెంటనే స్వస్తిచెప్పించుట యవసరమని శ్రీ సుబ్బారావు చెప్పిరి. అపరిప్పుడు కాంగ్రెస్ పార్టి యొక్క భవిష్యత్తే సందిగ్ధావస్థలోనున్నది దేశరక్షణకై యిప్పుడు ఇతర దేశీయులతో కాంగ్రెస్ వారును సాయుధరక్షణకు గడంగెడిచో లోగడ గాంధీమహాత్ముడు చెప్పినటుల కాంగ్రెస్ స్వరూపమే మారిపోక తప్పదు. ప్రతి కాంగ్రెస్ సభ్యుడగు సైనికరక్షణ బడయుట ఆతని "ప్రాథమికధర్మము" అగును. అట్టిదరికేవల ఎన్నికల రాజకీయములు దేశీయులకు గాని, తుదకు కాంగ్రెస్ వారికిగాని ఉపకరింపవు తాము యుద్ధసన్నద్ధులై దేశీయులెల్లరును యుద్ధసన్నద్ధులు చేయుటే యిప్పటి మన రాజకీయ పార్టీల అవసరకర్తవ్యము.

సాంఘిక మత భేదాలు

సాంఘిక, మత భేదముల గూర్చి మాట్లాడుతూ యీ రాజకీయ భేదములకు కొంత వరకు మన సాంఘిక, మత భేదములే హేతుభూతములనియు అందుచేత యీ భేదముల నంతరింప జేసి యిచ్చట నొక సాంఘిక మత సమన్వయమును సాధించుట అత్యవసరమనియు. ఇందుకై లోగడ స్వామి వివేకానందుడు ఆంధ్రరత్న గోపాల కృష్ణయ్య మున్నగు వారునూ చించిన సర్వమానవ ధర్మ స్థాపనకు దేశీయులు గడంగు సమయమేతెం చెనియు. ఈ యత్నములో ఆంధ్రులు ముందగుదు రనియు సమంజసమనియు శ్రీ సుబ్బారావు చెప్పిరి. వాలంటీర్ల విషయమై-గ్రామ గ్రామములందును యిట్టి రక్షక భటులు కావలెనని యీ రోజులలో లోగడ ఆంధ్రరత్న నిర్మించిన "రామదండు"ను ఆంధ్రులు మరువదనియు, ప్రచారము ఆకలి బాధ, బర్త్ కంట్రోల్, భగ్య వస్తువులు. సోమరితనము మున్నగు విషయముల గూర్చి గూడ ప్రస్తావించి, ప్రజలలో భగవద్భక్తియు మాత్ర ధర్మము నందని బోధియు ప్రోత్సహింప బడ వలెనని శ్రీ సుబ్బారావు ఉద్బోధించిరి

సభలో శ్రీయుతులు దివ్యాస్యం వెంకట్రావు (స్థానికగోష్ఠి అధ్యక్షులు) ఆచార్య వారణాసి రామ బహ్మాశాగంటి సుబ్బారావు, కవులు రచయితలు ఈ తరుణమందు చాలిపవలసిన విధులగురించియు ప్రజల్లమను వీరిని తగురీతి గుర్తించుట యవసరమనియు జనన్యసించిరి. అధ్యక్షులు ఆవర్తకులు భాషణములకు సమయము దెల్పుచు. మన భారతీయ రాజనీతి మాత్ర ధర్మములలో ప్రబోధము దేశీయులకు తన్నక ఉపకరింపగలదనియు రచయితల రచనలు, పాటలు, పద్యములు ప్రజలను పోత్సహించుటకు తాము సర్వదా సంసిద్ధులమే అనియు చెప్పుచు ఈ నెల 26 నుండి అనులులోనికి రానున్న గ్రామదళములు లేబర్ బ్యాంకింగు గూర్చి కూడ ముచ్చటించిరి. శ్రీ వెంకట్రావు వందన సమర్పణంతో సభముగిసెను సభలో శ్రీ వెంకట్రావు వారగంటి సుబ్బారావు ప్రత్యేకముగ సన్మానములు చదివిరి.

ఈ నెలాఖరులో శ్రీ చవాన్ రాజస్థాన్ పర్యటన

జయపూర్, జనవరి 17

భారత రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ ఈ నెలాఖరులో రెండురోజుల పాటు రాజస్థాన్‌లో పర్యటిస్తారు. యీ నెల 29వ తేదీన ఆయన జిలానీ ఎచ్చి అక్కడ కాలేజి విద్యార్థుల సమావేశంలో మాట్లాడుతారు.

చమన్‌లాల్ తో సోవియట్ పార్లమెంటు సభ్యుల భేటీ

మాస్కో, జనవరి 17

సోవియట్ దేశ వివిధ జాతులకు చెందిన వివిధ వృత్తుల సోవియట్ ప్రజల బృందం ఒకటి యిప్పుడు భారత దేశంలో పర్యటిస్తున్నది.

సోవియట్ యాత్రికుల్లో కొందరు-కీవీ విశ్వవిద్యాలయంలో ఆర్థశాస్త్ర ఆచార్యుడు. ఉక్రేనియా సుప్రీమ్ సోవియట్ ప్రతినిధి అయిన ప్రొఫెసర్ వి. కుహారెంకో, తాష్కెంట్ జవళి మిల్లు కార్మికురాలు, ఉజ్బెక్ సుప్రీమ్ సోవియట్ ప్రతినిధి అయినవులతో పాటు రచయితా, కల్నల్ స్వపరిపాలక రిపబ్లిక్ సుప్రీమ్ సోవియట్ ప్రతినిధి అయిన జెంబినోవ్ - నిన్నటిరోజున శ్రీదివాన్ చమన్‌లాల్‌ను కలుసుకొన్నారు.

జనరల్ సాహెబ్‌సింగ్ సోఢి, శ్రీ హెచ్. డి. మాలవ్యా మొదలైన వారుకూడా యీసమయంలోవున్నారు. భారత-సోవియట్ సాంస్కృతిక సంబంధాలకు సంబంధించిన విషయాలు యీ సమావేశంలో చర్చించబడ్డాయి. సోవియట్ ప్రజలకు భారత ప్రజలపట్ల స్నేహభావం ఉన్నదనే విషయాన్ని స్వయంగా తెలుసుకొనే భాగ్యం తనకు కలిగిందని శ్రీ చమన్‌లాల్ అన్నారు. అన్నిరంగాల్లోనూ పరస్పర అవగాహనకూ సహకారానికీ సోవియట్-భారత ప్రజలపైత్రి ఒక తార్కాణమని ఆయన అభిప్రాయ పడారు.

సోవియట్ దేశంలో ప్రతి బాలునికీ బాలికకూ విజ్ఞాన సముపార్జనకు మహత్తరావకాశాలు వున్నాయిగా బట్టి సోవియట్ దేశం ప్రబోధ్యమైన విజయాలను సాధించగలుగుతున్నది. సోవియట్ దేశంలో సాంకేతికవిద్యకు గొప్ప ప్రాముఖ్యం వున్నది అక్కడ సెకెండరీ పాఠశాలల్లోనే సాంకేతిక విద్యాబోధన ప్రారంభమవుతుంది. సోవియట్ దేశం విజ్ఞానశాస్త్ర రంగంలో ప్రబ్రహ్మాండమైన విజయాలను సాధించటానికి రోదసీయానాలు జరపటానికి యిదే కారణం.

ఉభయ దేశాల మధ్య చాలా కాలంగా మైత్రి వున్నది. మన ఉభయ ప్రజలకూ సమానమైన విషయాలు కొన్ని వున్నాయి ఆధునిక ప్రపంచంలో మిత్రులై వుండి ఒకరి నొకరం అర్థం చేసుకోవటం చాలా అవసరం అన్నారు చమన్‌లాల్.

ఇండియాకు 200 ఖార్కోవ్ ట్రాక్టర్లు

ఖార్కోవ్, జనవరి 17

ఖార్కోవ్‌లోని ఫ్రిడ్‌జోనికిడ్జి ట్రాక్టర్ యంత్రాగారం ఈ సంవత్సరం జనవరి-మార్చి మాసాలమధ్య భారతదేశానికి రెండువందల ట్రాక్టర్లను (ఉష్ణప్రాంతాలకు పనికివచ్చే రకానివి) తయారు చేస్తుంది.

ఈ ఆరడుగుల సంబంధించిన 30 హైస్పీడ్ ట్రాక్టర్ల నిర్మాణం అప్పుడే పూర్తయింది. అవి భారతదేశానికి పంపబడుతాయి ఖార్కోవ్ ట్రాక్టర్లు ఇప్పుడు 30 దేశాల్లో ఉపయోగింపబడుతున్నాయి.

2,400 ఏళ్లనాటి కొయ్య గుడిసెలు

లెనిన్‌గ్రాడ్, జనవరి 17

దక్షిణ సైబీరియాలోని తువా స్వపరిపాలన మండలం సాగ్లీ పర్వత లోయలో ముచుక్రింద 2,400 సంవత్సరాల నాటి కొయ్య దుంగల గుడిసెలు కనుగొనబడ్డాయి. అవి బహుశా సమాధులుగా ఉపయోగింపబడి వుంటాయి. ఎందువల్లనంటే బంగారు కంచు ఉపకరణాలు కొయ్యతో చేయబడిన వస్తువులు ఆగుడిసెల్లో వున్నాయి.

అమెరికన్ సహాయం అసలు ఉద్దేశ్యాలు

సోవియట్ పత్రిక ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, జనవరి 17

"సింహళానికి వ్యతిరేకంగా ఇటీవల అమెరికా తీసుకొన్న చర్య" అమెరికన్ సహాయంయొక్క బండారాన్ని బయటపెట్టింది అని "ప్రావ్దా" వ్రాసింది.

సింహళప్రభుత్వం హస్తగతం చేసుకొన్న "సర్వీస్ స్టేషన్ల"కు నష్టపరిహారాన్ని యివ్వటం విషయంలో అమెరికన్ చమురు కంపెనీలతో ఒప్పందానికి రాకపోయినట్లయితే ఫిబ్రవరి 1న తేదీ నుండి సింహళానికి యివ్వబడుతున్న సహాయాన్ని ఆపివేయ బడుతుందంటూ అమెరికా విదేశాంగశాఖ చేసిన బెదిరింపును గురించి వ్యాఖ్యానిస్తూ "ప్రావ్దా" యీ బెదిరింపు అమెరికన్ సహాయం యొక్క నిజస్వరూపాన్ని బయటపెట్టిందనీ. అమెరికన్ పెట్టుబడిదార్ల ప్రయోజనాలను కాపాడటమే అమెరికా ప్రభుత్వంయొక్క లక్ష్యమని గుర్తించాల్సి రుజువయిందని వ్రాసింది

స్వతంత్ర దేశీయ విదేశాంగ విధానాలను అనుసరిస్తున్న కొత్తరాజ్యాలపైన వత్తిడిని తేవటానికి అమెరికా తన "సహాయం"న్ని ఉపయోగించటం యిదే మొదటిసారికాదు.

అశ్వన్ ఆనకట్ట నిర్మాణానికి ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు సహాయం చేస్తానంటూ అమెరికా చేసిన మోసాన్ని ఆసియా ఆఫ్రికా దేశాల ప్రజలు యెన్నటికీ మరచిపోలేరు. ఈజిప్టుకు అతి ముఖ్యమైన యీ ప్రాజెక్టుకు సహాయం చేస్తానని వాషింగ్‌టన్ ముందు మాట యిచ్చి ఆ సహాయానికి బదులుగా ఈజిప్టు తన తటస్థ విధానాన్ని వదులుకోవాలని కోరింది. 1931లో అలీన రాజ్యాల మహాసభ బల్గేడ్‌లో జరిగిన అనంతరం అమెరికా ఘనమీద తీసుకొని వచ్చిన వత్తిడి గురించి తెలియని దెవరికి?

అమెరికా యొక్క యీ బెదిరింపుకు సింహళ ప్రభుత్వం తగిన విధంగా సమాధానం యివ్వాలంటూ సింహళ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి పీటర్ కెనమన్ చేసిన ప్రకటనను "ప్రావ్దా" ఉటంకించింది. సింహళంలో అమెరికన్ చమురు కంపెనీలు కోటానుకోట్ల లాభాలను పొందాయి. అందువల్ల యెదైనా నష్ట పరిహారం యివ్వవలసి వుంటే అమెరికన్ చమురు కంపెనీలే సింహళానికి యివ్వ వలసివుంటుంది,

బినోల గ్రామ శ్రమదాన కార్య నిర్వాహక సంఘం

బినోల, జనవరి 17

బినోల గ్రామ ప్రజలు జాతీయ రక్షణ నిధికి రు.150లు విరాళము ఇచ్చారు. తమకు కావలసిన రోడ్లు మురుగుకాలువలు శ్రమదానంతో నిర్మించుకొను చున్నారు. గత 15దినములలో బినోల గ్రామప్రజలు విశేషంగా కృషి చేశారు ఈగ్రామాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రక్క గ్రామాలైన లింగాపూర్ నాదేశ్వర్ గ్రామాలలో కూడ శ్రమదానం జరుగుతున్నది నాదేశ్వర్ గ్రామము నుండి జాతీయ రక్షణ నిధికి రు 200లు ప్రజలు విరాళం ఇచ్చారు.

బినోల గ్రామ పంచాయతీ కమిటీ సర్పంచు శ్రీ వడ్ల కిష్టన్న అధ్యక్షతన ఈ క్రింది వారిని శ్రమదాన కార్యనిర్వాహక వర్గముగా ఎంచుకొన్నారు. ఖాజా మొహియుద్దీన్ ప్రెసిడెంట్, శ్రీ రామారావు- వైస్ ప్రెసిడెంటు, సభ్యులు శ్రీయుతులు చిన్నన్న, లాలేశ్వర్, పోడెన్న, రాములు, వెంకటి రాజాగౌడు, డిడిగ్, గంగారాం, మొదలగువారు.

కాటూరి, మల్లంపల్లి ప్రభృతులకు రళానికేతనంశ్రద్ధాంజలి

హైదరాబాదు, జనవరి 17

ఈనెల 18వ తేదీ సాయంత్రం అలియాబాదులోని ఎలకంటి కళానికేతనము కార్యాలయంలో జరిగిన సర్వసన్నాహ సమావేశానికళానికేతనము అధ్యక్షులు శ్రీ పి. సత్యనారాయణరెడి అధ్యక్షత వహించారు. ప్రారంభంలో సాహిత్య విభాగం శ్రీ త్రిపురనేని గోపీచంద్, శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు, ప్రముఖ చరిత్రపరిశోధకులు శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, గ్రంథకర్త శ్రీ [illegible] అయిన శ్రీ [illegible] తింగయ్యల పాహిత్య ప్రతిభకు [illegible] సంతాపము వ్యక్తం చేస్తూ తీర్మానం చేశారు.

[illegible] దురాక్రమణ ఫలితంగా [illegible] పోరాటములో కళా [illegible] సభ్యులు పాల్గొని జాతీయ [illegible] కార్యక్రమాలు పోగుచేయుటకు [illegible] సమావేశాల ద్వారా ప్రజలను [illegible] చేయుటలోనూ కృషి చేస్తున్నారు

పరిపాలన పోరాటంలో [illegible] అనుసరించినందుకు ఈ సమావేశం శ్రద్ధాంజలి ఘటించింది. తర్వాత కార్యదర్శి శ్రీ వి. పుల్లారెడ్డి కృతజ్ఞతలు తెల్పారు.

వసుధైక భావాన్ని మేల్కొల్పడమే వివేకానందుని సంకల్పం

శతజయ-త్యుత్సవ సందర్భంలో స్వామి మాధవానంద సందేశం

కలకత్తా జనవరి 17 (పి టి ఐ)

"భారత దేశాన్ని మేల్కొల్పి పాశ్చాత్యవిమాలను సమైక్యపరచిన స్వామి వివేకానందుని ఆత్మవిశ్వాసమూ జాతులకూ మధ్య పరస్పరం సంఘీభావాన్ని, సమైక్యతనూ, స్నేహబంధాలనూ నెలకొల్పడంలో పోత్సాహాన్ని కల్గించ జాలుతుం"దని రామకృష్ణమిషనుకూ, మఠానికీ అధ్యక్షులైన స్వామీ మాధవానందజీ నేడు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

స్వామిజీ శతజయంత్యుత్సవ సందర్భంగా "పాశ్చాత్య దేశాలలోని సోదర సోదరీమణులకు" ఇచ్చిన సందేశంలో స్వామి మాధవానందజీ ఇట్లా అన్నారు

"విద్వేషాలతోనూ వివాదాలతోనూ మునిగియున్న ఈ ప్రపంచానికి శాంతి రాయికమైన ఏకైక సాధనంగా ప్రాచ్య పాశ్చాత్య దేశాలలోని స్త్రీలనూ పురుషులనూ మేల్కొల్పి వారిలోని దైవిక ప్రకృతిని మానవైక్యతనూ గుర్తించుమనుటలు చేయుటే ప్యామిలీ ఆఫ్ మ్యాన్" అని అన్నారు.

జ్యామితీ భౌతిక జీవితం [illegible] మెదడే ఇనప్పటికీ వారి జీవితం ఆత్మజ్ఞానంతో నిండికళ్ళవైనట్టిది. దాని ఫలితాలు పాశ్చాత్య పశ్చిమాలపై సమసంగానే ప్రసరించింది. మానవునిలో ఉండిన దైవాంశను గుర్తించుటద్వారా వారు తమ గురువు యొక్క సత్యాన్ని అవగతం చేసుకున్నారు. అందుచేతనే దేశంలో ఇన్నిరాష్ట్రాలకీ [illegible] వివేకానందుడు సర్వప్రపంచానికీ సంబంధించిన వాడు భారత దేశానికి అరసిపై అనన్యమైన అధికారాలేమీ లేవు.

స్వామిజీ సమగ్ర సందేశం ప్రజాతంత్ర విజ్ఞానశాస్త్రమూ మానవీయ తర్కమూ విశ్వాసమూ సుందరమైనదీ మూ ఫాలిత్యమూ అదునికమూ ప్రాచీనమూ, పాశ్చాత్య ప్రపంచమూ [illegible] సమైక్యతాన్ని చెందుతాయి, కాదు స్వయంగా సమైక్యతా మూరుతు చారి జీవితమూ సందేశమూ నవయుగ నిర్మాణానికి కావలసిన దోహదాన్ని కల్పించినవి

సోవియట్ దేశంలో నేపాలీ విద్యార్థుల పర్యటన

[illegible]

నేపాలీ విద్యార్థుల ప్రతినిధివర్గం ఒకటి నేడు ఉజ్బెకిస్తాన్ నుండి [illegible] బయలుదేరి వెళ్ళింది

నేపాలీ అతిథులు [illegible] పర్యటన తర్వాత కూడా సోవియట్ దేశ విద్యా విధానాన్ని గురించిన పరిశీలనలు జరుపుతామని అన్నారు. సోవియట్ విద్యా విధానానికి సంబంధించిన సమాచారాన్ని పరిశీలించుటకు వారు వెళ్ళారు. "ఈ పరిశీలనలు నేపాల్‌లో విద్యాభివృద్ధికి తోడ్పడు విధానాలు అమలుచేయుటలో సహాయపడుతుంది సందేహమూ లేదు" అన్నారు ప్రతినిధివర్గ నాయకుడు కె. వి. మాన్‌సింగ్.

నేపాలీ ప్రతినిధులు సోవియట్ దేశంలో మూడువారాల పాటు పర్యటించి అక్కడి విద్యా సంస్థలను సందర్శించింది.

జడ్‌చర్లలో సర్వోదయ కార్యకర్తల సమావేశం

శ్రీ బూర్గుల ప్రారంభోత్సవం

హైదరాబాద్ జనవరి 17

ఈ నెల 8,9; తేదీలలో మహబూబ్‌నగర్ జిల్లాలోని జెడ్‌చర్లలో జరిగిన సర్వోదయ కార్యకర్తల సమావేశానికి ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావుగారు ప్రారంభోత్సవం జరిపారు

సర్వోదయ సిద్ధాంత కర్త శ్రీ వినయస్. రావు సమావేశానికి అధ్యక్షత వహించారు, పండిట్ నరేంద్రజీ, శ్రీ ప్రభాకర్‌జీ, తదితరులు సమావేశంలో ప్రసంగించారు.

డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు గారు సమావేశంలో మాట్లాడుతూ. 1851 లో కమ్యూనిస్టుల దురంతాలను గుర్తుకు తెచ్చి. హింస ద్వారా దేశంలో సోషలిజాన్ని స్థాపించడానికి కమ్యూనిస్టులు యత్నిస్తున్నారని విమర్శించారు. కమ్యూనిస్టులైనా ఇండియాను వెన్నుపోటు పొడిగించిందని ఆయన విమర్శించారు.

చంద్రగోళ యాత్రకు అమెరికాతల పెట్టినపథకం

అమెరికా నిర్వహిస్తున్న వ్యవహారాల వ్యోమపరిశోధన కార్యక్రమంలో మానవ వ్యోమయానం ముఖ్యాంశమైనది. ప్రాజెక్టు మెర్క్యురీ కార్యక్రమం క్రింద జరిపిన జాన్ గ్లెన్, స్కాట్ కార్పెంటర్, వాల్టర్ షీరా భూ ప్రదక్షిణల సాఫల్యం దృష్ట్యా అమెరికా భావికార్యక్రమం రూపొందించుకొంటున్నది.

ప్రాజెక్టు మెర్క్యురీ కార్యక్రమంలో మనిషి సామర్థ్యం. అంతరిక్ష యానంలో అతని ఉపయోగం కొన్ని మౌలిక అంతరిక్ష సమస్యలకు ప్రాథమిక పరిష్కారాలు కనుగొనటం జరిగినది.

దీని తరువాతది పాత్రికేయ జెమినీ కార్యక్రమం. ఇది మెర్క్యురీ, అపోలో కార్యక్రమాల మధ్యది, చంద్రగోళంలో మనిషిని దించటానికి సంబంధించిన దేశఖర్చులో కార్యక్రమం జెమిని కార్యక్రమం పరంగా అంతరిక్షంలో మనిషి సామర్థ్యాన్ని పరిశీలిస్తారు. కొన్ని రోజులు పాటు జరిగే ఈ వ్యోమ యాత్రలలో రెండు వ్యోమ నౌకలను సంధించినప్పుడు వాటిలోని మనుషులు తట్టుకోగల పరిస్థితులను కూడా పరిశీలిస్తారు. ఈ రెండు వ్యోమ నౌకలూ భూ ప్రదక్షిణలు చేస్తూ చేస్తూ ఒకదాని నొకటి సమీపిస్తూ చివరకు రెండూ ఏక మవుతవి. దీనినే "రెండెవూ" అంటారు.

జెమిని వ్యోమనౌక మెర్క్యురీ వ్యోమ నౌకలాగానే ఉంటుందికాని అది ఇద్దరు ప్రయాణం చేయటానికి వీలుగా, ఎక్కువకాలం యాత్రచేయడానికి అనువుగా వుంటుంది. టిటాన్ 2 రాకెట్ చేత జెమినీవ్యోమ నౌక ప్రయోగించబడుతుంది. ఈ వ్యోమ నౌక అట్లాస్ రాకెట్ చేత ప్రయోగించబడే, ఎజీనా రాకెట్ చేత సంధించబడిదానితో అతుకుబడుతుంది.

ఇద్దరు వ్యోమ గాములు ప్రయాణం చేయగల జెమినీవ్యోమనౌక పెచ్చుమంది వ్యోమగాములు యాత్రలుచేయటానికి దోహద మిస్తుంది.

దీర్ఘకాలం వ్యోమ యాత్రలు కంట్రోలుచేయటంద్వారానూ, సంశ్లేషణకరంగా సంధించేవిధంగా రెండు భారీ వాహనాలను ఖచ్చితమైన వ్యవధిలో ప్రయోగించటంద్వారానూ లభించే ఈ ప్రయోగాల ఫలితాలు "అపోలో" వ్యోమయాత్రలకు సంబంధించిన కంట్రోలు సమస్యల పరిష్కారానికి అమూల్యమైనట్టిది.

జెమినీలో రెండవ వ్యోమ గామి మొదటివానికి "రేదోడుగా" ఉంటాడు కాబట్టి, మెర్క్యురీ వ్యోమ నౌకలో పలె ఎక్కువపనులకు ఆటోమాటికి పరికరాలమీద ఆధారపడవలసిన పనిలేదు

జెమినీలో నీటిమీద కాక నేలమీద సురక్షితంగా నౌకను దించటానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలి. నేలపై ముందుగా నిర్మించుకొన్నచోట సురక్షితంగాదిగేట్టు చూడాలి, రి ఎంట్రీ (భూ వాతావరణంలో తిరిగి ప్రవేశం)లో నేవిగేషనల్ పొరపాట్లను చక్కదిద్దే విధంగానూ, గాలివల్ల ఏర్పడే అవ మార్గాలను సరిదిద్దే విధంగానూ వ్యోమనౌకను ఎప్పటికప్పుడు కంట్రోలు చేయగల శక్తి సామర్థ్యాలు పైలట్‌కు ఉండాలి.

అపోలో వ్యోమయానం చంద్రమండల యాత్ర ముగించుకొని భూమికి వస్తూ గంటకు 25,000 మైళ్ళ వేగంతో భూ వాతావరణంలో తిరిగి ప్రవేశిస్తుంది కాబట్టి, సురక్షితంగా భూమిమీద దిగాలంటే ఈలిష్టు కంట్రోలు అవసరం.

ఇట్టి కంట్రోలు సహాయంతో జెమినీ వ్యోమగాములు అనేక వందలమైళ్ళ ఎత్తున ప్రయాణంచేసి భూమిపై సూరు మైళ్ళపరిధిలో అనుకొన్నచోట దిగగలరు

భూ మి మీద దిగటానికి ఉపయోగించే "రగేలో" రెక్క లేక పారాగ్లయిడర్ ను ఉపయోగించాలనుకొంటున్నారు దిగువ వాతావరణంలోకి వ్యోమనౌక దిగేవరకూ ఈ రెక్క ముడుచుకొని నౌక మెడకిందనే నిన్న తిత్తిలో భద్రపరచి ఉంటుంది నౌక భూవాతావరణంలో ప్రవేశించి వేగం శబ్దవేగం కంటె తగ్గిపోయినప్పుడు ఈ రెక్క విచ్చుకొంటుంది. అప్పుడు వ్యోమగాము పారాచూట్ పెద్దగా ద్యులకు దూరంగా పోకుండా, సమమైన వేగంతో స్కిడ్, ప్రెషు లాండింగుగేర్ ని ఉపయోగించి అనుకొన్న చోట వ్యోమ నౌకను దించగలుగుతారు

జెమిని వ్యోమ గాములు భూప్రదక్షిణలు చేస్తూ, కాగా చంద్రుని పై మనుషులను దింపే ప్రయత్నంలో వాహనాలను ముందుగ మనుషులు లేని, శబ్ద సంకేతాలతో నూడిన వ్యోమ నౌకలను చంద్రమండలానికి పంపనున్నది. వీటిలో కొన్ని చంద్రమండల ప్రదక్షిణలు చేసి చంద్రుని ఫొటోలు తీస్తవి. వన్నింటి కాగల చంద్రగోళంపై దిగుతవి. ఈ నౌకలలోని ఆటోమాటిక్ శాస్త్ర పరికరాలు శాస్త్ర సమాచారాన్ని రేడియో ద్వారా భూమిపల కేంద్రాలకు ప్రసారం చేస్తవి. కొన్ని నమూనాలు నౌకలు చంద్రగోళపు ధూళి నాపాణాల నమూనాలను భూమికి తిరుగు రాగలవని భావించబడుతున్నది

చంద్రమండలానికి మొదటి మానవుని అనుగామిపోయే వ్యోమనౌకలు ప్రస్తుతం డిజైను చేయబడుతున్నవి.

తొలి అపోలో వ్యోమనౌకను మనుషులు తీసుకుని శాస్త్రపరికరాలతో పరీక్షార్థం ప్రయోగిస్తారు. ఈ నౌక మొదట భూకక్ష్యలో ప్రయోగాల నిమిత్తం పంపబడుతుంది. అంటె కొన్ని వందలమైళ్ళ ప్రయాణంచేసి భూమికి తిరిగివస్తుంది. తరువాత మనిషి లేకుండా ఈ నౌకను భూప్రదక్షిణ కక్ష్యలోకి ప్రయోగిస్తారు. తరువాత ఇందులో మనుషులనుపంపి భూప్రదక్షిణలు చేయిస్తారు.

తదనంతరం ఈ నౌకలో వ్యోమగాములు చంద్రమండల ప్రదక్షిణలుచేసి భూమికి తిరిగివస్తారు.

చంద్రమండల ప్రదక్షిణ కక్ష్యలో వ్యోమ నౌకలను లింకు చేయటం ద్వారా నాసా చంద్రగోళంపైకి మనుషులను పంపాలనుకొంటున్నది ఒకే ఒక సూతన శాటర్న్ రాకెట్ తో అపోలో నౌకను చంద్రుని పరిసరాలకు పంపుతారు. ఈ నౌక చంద్రగోళానికి 100 మైళ్లు ఎత్తు కక్ష్యలో ప్రదక్షిణలు చేస్తుంది.

ఇద్దరు వ్యోమ గాములు ప్రయాణం చేసే ఈ చంద్రమండల నౌక తాలూకు ఎస్కర్షన్ మాడ్యూలు (యాత్రికుని మందసం) ముందు చంద్ర ప్రదక్షి

బెర్లిన్ మహాసభలో క్రుశ్చేవ్ గంభీరోపన్యాసాల వెనుక ఆందోళనా ఛాయలు

పెకింగ్, మాస్కోల మధ్య అఖాతం మరీ విస్తృతమైన సూచనలు

(ఎ. పి. ప్రత్యేక విలేఖరి విలియంలాస్)

బెర్లిన్, జనవరి 17

కమ్యూనిస్టుకూటమి నేడు అంతర్గతమైన తీవ్రసంక్షోభాన్ని ఎదుర్కొంటున్నదనీ వారినాయకులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారనేది నేడు సుస్పష్టం.

తూర్పు బెర్లిన్‌లో ప్రస్తుతం జరుగుతున్న కమ్యూనిస్టు మహాసభవల్ల కలిగిన ఫలితమల్లా అదివరకే వర్ధిల్లిన అఖాతం మరింత విస్తృతం కావడమేనని చెప్పవచ్చు.

బెర్లిన్ మహాసభలో అభివ్యక్తమౌతున్న ప్రధానవిషయం కమ్యూనిస్టు కూటమి అగ్రనాయకుల ఆందోళనేనని నిస్సంశయంగా చెప్పవచ్చు. వేర్నర్ సీలెన్ బిన్టర్ క్రీడాసౌధంనుంచి వినవస్తున్న సిద్ధాంత పారిభాషిక పదజాలం వెనుక తాండవించేది ఆ ఆందోళనాఖాతం ఛాయమాత్రమే నిన్నక్రుశ్చేవ్ చేసిన మహోపన్యాసంలో ఆందోళన ఛాయలు సర్వత్రగర్భంగా వ్యక్తమౌతున్నాయి. ఆ ప్రసంగంలో పదాండబరం, తమ అణ్వస్త్ర బలాధిక్యతనుగూర్చి సోవియట్ సమాజం ప్రపంచంలో ప్రధాన శక్తిగా రూపొందడంగూర్చి ఆయన పలికిన ప్రగల్భాలన్నీ అంతర్గతమైన ఆందోళనను కప్పిపుచ్చుకోవడానికి చేసిన యత్నాలే.

ఇంతకూ కమ్యూనిస్టు అగ్రనాయకుల ఆందోళనకు మూలకారణం ఏమిటి?

కమ్యూనిస్టుకూటం కేంద్రీకృత యాజమాన్యంద్వారా ప్రదర్శించిన అధికారం ఇతరులతో పంచుకోవలసిన పరిస్థితి ఏర్పడటమే - అంటే కమ్యూనిస్టుకూటమిలోనే ఇప్పటివలెనే అధికార పీఠాలకి మారుగా రెండు పీఠాలు వెలకొంటాయి. తత్ఫలితంగా ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఏకోన్ముఖంగా పురోగమించడానికి బదులు వెడవోవలు తొక్కుతుంది. దీనికి పెక్కు సూచనలు కానవస్తున్నాయి.

కమ్యూనిస్టు అగ్రనాయకుల శ్రేణిలో చేరిన క్యూబా అధినేత ఫిడల్ కాస్ట్రో కూడా చైనీస్ పోకడలవైపు మొగ్గుతున్నట్టు కనిపిస్తుంది. అంతేకాక లాటిన్ అమెరికాలో పెక్కు కమ్యూనిస్టు పార్టీలు ఆయనను అనుసరించే అవకాశాలుఉన్నవి.

గత అక్టోబర్‌లో తను అణ్వస్త్ర క్షిపణులను క్రుశ్చేవ్ తరలించుకు వెళ్ళినప్పటి మంచి నిరాశా నిస్పృహలతో కృంగిపోతున్న పెస్కోవ్‌ను నిన్నటి రోజునే బెర్లిను సభలో క్రుశ్చేవ్ కూడా ప్రసంగించారు కమ్యూనిస్టు కూటంలో చీలికలను ఖండిస్తూ విప్లవ పథాన్ని స్వీకరించవలసిందిగా లాటిను అమెరికను దేశాలన్నిటిని ఉద్వేగ పూరితుడై ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు. కాస్ట్రో విజ్ఞప్తిలో చైనీస్ వాదం ప్రతిధ్వనులు సుస్పష్టంగా వినవస్తున్నాయి.

ప్రస్తుతం రష్యాఅనుసరిస్తున్న సౌమ్య విధానం పట్ల వేసటను ప్రదర్శించే వారిలో కాస్ట్రో ఏకాకి కాడు ఈ విధానం రష్యాకు ఎంతగా ప్రయోజనకరమైనా,ఇంతకాలంగామనో వాక్కాయ కర్మలో రష్యా శ్రేయస్సునే పరమలక్ష్యంగా పెట్టుకొని మెలగిన వివిధ దేశాల కమ్యూనిస్టుపార్టీలకు చివరకు కలిగే ఫలితం శూన్యమేఅవుతుంది. దానికి ప్రత్యామ్నాయంగా చైనా మురిపిస్తున్న సాహస భరిత విప్లవవాదం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని పెక్కుమందికి ఆకర్షణీయంగా తోచకపోదు.

ఇప్పటి పద్ధతులను మార్చుకోకపోతే మీదారి మీరు చూసుకోండి అంటూ క్రుశ్చేవ్ చైనీస్ కమ్యూనిస్టులకు నిష్కర్షగా చెప్పివేశారు నిన్నటిసభలో పాల్గొన్న చైనీస్ ప్రతినిధుల ముఖకవళికలను బట్టి చూస్తే పెకింగ్ ప్రభుత్వం అక్షరాలా క్రుశ్చేవ్ సూచనను సంతసంతో అమలు పరస్తుందని అభిప్రాయం కలుగక మానదు.

పెకింగ్ పరతులకు అనుగుణంగా ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి క్రుశ్చేవ్ నిరాకరించారు. బెర్లిన్ మహాసభ ప్రపంచ కమ్యూనిస్టు నాయకుల సమావేశమే అయినా చైనీస్ కోరిన రకానికి చెందిందికాదు. సమావేశ స్థల నిర్ణయంలోను, చర్చనీయాంశాల పట్టిక విషయంలోను తమ మాటకూడా కొంత నెగ్గాలని వారు పట్టుబట్టి కూర్చున్నారు.

బెర్లిన్ సమావేశంలో క్రుశ్చేవ్ ధర్మనిర్ణేతగా అధిష్ఠితులు కాగా చైనీస్ తమను కాము సమర్థించుకోవలసిన నిందితులుగా బోనెక్కవలసిన గతిపట్టింది. మిగిలిన కమ్యూనిస్టులంతా న్యాయాధీశులుగా ఆసీనులైనారు.

మరోవిధంగా చూస్తే బెర్లిన్ మహాసభలో ప్రపంచ కమ్యూనిస్టు ప్రముఖులలో పలువురు హాజరు కానందున, క్రుశ్చేవ్ ప్రచారానికి వేదికంగా మాత్రం ఉపయోగపడుతున్నదని చైనీస్ కు కంటగింపుగా ఉన్నది. క్రుశ్చేవ్ ప్రసంగించడమంటూ మొదలు పెడితే మరి ఇక సభ అంటూ ఉండేదేమిటని చైనీయుల ప్రశ్న.

వివాదానికిస్వస్తి చెప్పాలంటే, బాహాటంగా పరస్పర దూషణలను విరమించడం మొదటిపరతుగా క్రుశ్చేవ్ పేర్కొన్నారు. అన్యాపదేశంగా పరస్పరం నిందించుకోవడం యిటీవల మరీ ఉధృతమైనది.

సర్వనాశానికి కారణహేతువు అవుతుందన్న ప్రమాదాన్ని అలక్ష్యం చేసి యుద్ధంద్వారా కమ్యూనిజం వ్యాప్తిని కోరుతున్నట్టు చైనీస్‌ను క్రుశ్చేవ్ నిన్న నిందించారుఇతరమార్గాలున్నాయి విప్లవాన్నయినాసరే సులువుగా అధికారం చేజిక్కే అవకాశం ఉన్నప్పుడు సాయుధపోరాటాల ప్రసక్తే తగదని ఆయన అన్నారు.

అణ్వస్త్రయుద్ధంలో ప్రతికక్షులిరువురికీ సర్వనాశనం తథ్యమనేదాన్ని చైనా అంగీకరించింది. 80 కోట్ల మంది వరకు చైనీయులున్నారు. అమెరికా రష్యాలనడుమ అణ్వస్త్రయుద్ధం జరిగితే సమృద్ధిగా జనం ఉండకపోరని మావో సేటుంగ్ వాదం. క్రుశ్చేవ్ ప్రసంగంలో లాలన బెదరింపు రెండూ ఇమిడి ఉన్నాయి, చీలికలవల్ల ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం బలహీనపడటం క్రుశ్చేవ్‌కు ఏమాత్రం సమ్మతంకాదు వీలైతే వివాదాలను పరిష్కరించుకోవాలనే ఆయన కాంక్షిస్తున్నారు. కాని చైనీస్ హిరణ్యాక్షవరాలకు అంతు లేకుండా ఉన్నది.

క్రుశ్చేవ్ అంతాన్నే చైనీయులు కోరుతున్నారాఅనిపిస్తుంది. క్రుశ్చేవ్‌తో సామరస్యం అసంభవమని మావ్ నిర్ణయించుకొన్నట్టు తోస్తుంది, ఆయన పోయి అంతకుమించిన మరో తీవ్రవాది రష్యాలో అధికారం చేపట్టాలని మావ్ కోరుతున్నారు.

అణ్వస్త్రాలను తమకు అప్పగించడం లేదనికూడా మావ్‌కు కినుక. అంతేకాక "అభివృద్ధి నిరోధకులు"గా తాము నిర్ణయించిన ఇండియా వంటి దేశాలకు రష్యా సహాయం చేయడం కూడా చైనా నాయకులను చాలా నొప్పించింది.

ప్రాతిపదికంగా పరిశీలిస్తే ఇదంతా మావ్-క్రుశ్చేవ్ వర్ధగా గోచరిస్తుంది. రష్యా చైనాల నేటి వివాదం శాశ్వతమని అనుకొనే వీలులేదు. కాని ఇది కొనసాగినంతకాలం కమ్యూనిస్టు ఉద్యమానికి పక్కలో బల్లెంవంటిది. ఈ విషయంలో ఏమిచేయడానికి పాలుపోక క్రుశ్చేవ్ నేడు సందిగ్ధావస్థలో ఉన్నారు.

ఎలిజబెత్ విల్‌కు షాంబే తిరిగిరాక

కోల్వేజీలోకి సమితి బలాల ప్రవేశానికి ఏర్పాట్లపై చర్చలు

ఎలిజబెత్‌విల్ ,జనవరి 17 (ఎ. పి)

కటాంగా ఇలాల కడపటి స్థావరమైన కోల్వెజీలోకి సమితిసేనలు క్రమశిక్షణతోప్రవేశించేయనేవిషయమైచర్చించే నిమిత్తం సమితి సివిల్ మిలిటరీ అధికారులను షాంబే నేటి రాత్రి కలుసుకొన్నారు.

సమితికి పూర్తిగా లొంగి పోవడానికి సంసిద్ధుడైనట్టుగా షాంబే కనిస్తున్నారు. కాని, ఇక్కడకి వచ్చింది సంప్రదింపుల కోసం కాదని, ప్రధాన పారిశ్రామిక కేంద్రమైన కోల్వెజీ లోకి సమితి సేనల ప్రవేశానికి సంబంధించిన ఏర్పాట్లను గురించి చర్చించేందుకు మాత్రమే వచ్చానని షాంబే ప్రకటించారు.

రాగి గనులను, కోల్వేజీలోని యూనియన్ మినియరి కర్మాగారాలను ధ్వంసం చేయాలన్న సంకల్పాన్ని పూర్తిగా విడవాడినట్టు ఆయన విలేఖరులతో అన్నారు.

కటాంగా అంతటా యథేచ్ఛగా సమితిబలాలు రాకపోకలు సాగించడానికై వీలు కల్పించేనిమిత్తం తాను జారీచేసిన ఆజ్ఞలు అమలు జరపటానికి కావలసినంత కాలం తానిక్కడ ఉండనున్నట్టు షాంబే పేర్కొన్నారు.

నగర పొలిమేరలలోఉన్న సమితి కార్యాలయ భవనంలో ఈచర్చలు జరిగినవి.

కమ్యూనిస్టు పార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 17 (యు.ఎన్.ఐ.)

భారత కమ్యూనిస్టుపార్టీ నేషనల్ కౌన్సిల్ సమావేశాలు వచ్చేనెల 8 నుంచి 12వ తేదీవరకు న్యూఢిల్లీలో జరుగుతాయి. అంతకు రెండురోజుల ముందే పార్టీ కార్యవర్గ సమావేశం జరుగుతుంది.

ఉభయ దేశాలకూ గౌరవ ప్రదమైన ప్రాతిపదికపై వివాదాంశాల పరిష్కారం

భారత పాక్ మైత్రీ సాధక సంఘ సమావేశంలో భుట్టో ప్రసంగం

న్యూఢిల్లీ, జనవరి 17 (పి.టి.ఐ)

కాశ్మీర్ సమస్యా పరిష్కారం దుస్సాధ్యమేమీకాదని ఇక్కడ కాశ్మీర్ తదితర అనుబంధ సమస్యలనుగూర్చి జరుగుతున్న చర్చలలో పాల్గొంటున్న పాకిస్తాన్ ప్రతినిధి వర్గనాయకుడు జెడ్. ఎ. భుట్టో నేడు ఇక్కడ ప్రకటించారు.

భారత- పాకిస్తాన్ మైత్రీ సాధక సంఘంఏర్పాటుచేసినవిందు సందర్భంలో ప్రసంగిస్తూ భుట్టో భారత - పాకిస్తాన్ల మధ్య శాంతి నెలకొనవలసిన అవసరాన్ని నొక్కి చెప్పారు.

ఉభయదేశాలమధ్య స్నేహపూర్వకమైన సవళకం పారంభం కాగలదని, ఉభయ తరా గౌరవకరము, న్యాయసమ్మతము అయిన ప్రాతిపదికపైన మైత్రీ సంబంధాలు నెలకొల్పుకుని ఉమ్మడి శత్రువైన పేదరికాన్ని రూపుమాపడానికి కృషి సాగించాలని భుట్టో అన్నారు.

శ్రీ జయప్రకాశ్ ప్రసంగం

అంతకుముందు భారత - పాకిస్తాన్ మైత్రీ సాధకసంఘం అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి స్వాగతం చెప్పారు. శ్రీ జయప్రకాశ్ తన ప్రసంగ సందర్భంలో ఉభయదేశాలను తిరిగి ఒకే దేశంగా రూపొందించాలని ఆలోచించడం పిచ్చిఆలోచన అని, ఎన్నోవిధాల మనం కలసి ఉండవచ్చునని. మన శ్రేయస్సుకోసం మనమధ్య సంపూర్ణాంగీకారం ఉండడం చాలా అవసరమని అన్నారు.

ప్రస్తుతం సాగుతున్న చర్చలనుగూర్చి ప్రస్తావిస్తూ చర్చలు ఫలప్రదం కావాలని ప్రార్థిస్తున్నామని, చర్చల సాఫల్యానికై ఎంతో ఉత్సుకతతో ఎదురు చూస్తున్నామని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఇప్పుడు మనం చేయవలసింది స్వల్పమే అయినా చర్చల పరిసమాప్తి తరువాత చేయవలసినదెంతో ఉన్నదని అంతా అందరు సహకరించాలని శ్రీ జయప్రకాశ్ విజ్ఞప్తిచేశారు.

స్వాతంత్ర్యానంతర సమస్యలలో అన్నిటికంటే ప్రధానమైన సమస్య ఉభయదేశాలమధ్య స్నేహసంబంధాలు లేకుండా పోవడమేనని,అందువల్లమనకు చాలా నష్టంకల్గిందని ఆయన అన్నారు "నేను ఒకే మానవ కుటుంబంలో విశ్వాసం గలవాణ్ని. భారతీయులు, చైనీయులు సోదరులేనని ఇపుడుకూడా నేనుఅంటున్నాను. అయితే భారతీయులు పాకిస్తానీయులుర క్తసంబంధంగల సోదరులు" అని అన్నారు సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్.

విందుకు హాజరైనవారిలో భారత ప్రతినిధివర్గంనాయకులు సర్దార్ స్వరణ్ సింగ్, పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్ శ్రీ పార్థసారథి, కామన్ వెల్త్ వ్యవహారాల కార్యదర్శి శ్రీ గుణదేవియా ప్రభృతులు కూడా ఉన్నారు.

ఏకాభిప్రాయంకల దేశాలతో ఒప్పందం

ఇండియాకు సోరెన్‌సెన సూచన

మద్రాసు, జనవరి 17 (యు.యస్.ఐ.)

దురాక్రమణ ప్రకటనలో తనకు సహాయంచేయడానికి సమ్మతించిన ఏకాభిప్రాయం కలిగిన దేశాలతో ఇండియా ఏదో ఒక రకమైన ఒప్పందం కుదుర్చుకోవలెనని లేబర్ పార్టీకిచెందిన బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు రెజినాల్డ్ డబ్ల్యు. సోరెన్‌సెన్ నేడు సూచించారు.

భారతదేశం అనుసరించదగిన పరైన విధానం అదేకాగలదని అన్నారు సోరెన్‌సెన్.

సోరెన్‌సెన్ ఇక్కడ సాంస్కృతిక సంబంధాల భారతీయ మండలిలో ప్రజాస్వామ్యం ఎదుర్కొంటున్న పరీక్ష అనే అంశంపై ప్రసంగించారు.

బ్రిటన్, అమెరికాలమండి సైనిక సహాయాన్ని స్వీకరించడంలోఇండియా తటస్థ విధానాన్ని కొంతవరకు మార్చుకొన్నదని ఆయనసెప్పారు.

"రాజకీయంగాభారతదేశంఎన్నడూ తటస్థంగాలేదు. అది ప్రజాస్వామ్య ప్రపంచంతో కలసివుంది, సైనికంగామాత్రం ఇండియా తటస్థదేశం" అనిసోరెన్‌సెన్ పేర్కొన్నారు.

నగరంలో స్వామీ వివేకానంద శతజయంత్యుత్సవం

హైదరాబాదు, జనవరి 17 (పి. టి ఐ)

స్వామీ వివేకానందశత జయంత్యుత్సవ సందర్భంలో నేడు నగరంలో పలు తావులలో ఉన్న మఠాలలో జరిగిన పూజలకు బహిరంగ సభలకు రాష్ట్ర న్యాయ సమాచార శాఖల మంత్రి శ్రీ పి. వి నరసింహారావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో రాష్ట్రంలోని అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, వాణిజ్య సంస్థలు నేడు మూసివేసారు.

హైదరాబాదు నగరంలోని ఒక ముఖ్య వీధికి స్వామీ వివేకానందుని పేరుని పెట్టారు.

వివేకానంద రాక్ మెమోరియల్ కమిటీ వారు ఏర్పాటు చేసిన ఒక బహిరంగ సభలో, వివేకానందుని జీవితం, ఆయన చేసిన కృషిని గురించి, స్వామీ సత్ స్వరూపానంద, శ్రీల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి శ్రీదేవి ప్రసంగించారు.

వివేకానందుని శతజయంత్యుత్సవ సందర్భంలో ఆయన చిత్రంతో విడుదల చేసిన తపాలాబిళ్లలు సెంట్రల్ పోస్టాఫీసులో నేడు విరివిగా అమ్ముడు పోయాయి.

కన్యాకుమారిలో

కన్యాకుమారి వద్ద స్వామీ వివేకానందుడు "భ్యానముద్రాంకితులైన" ఒక కొండరాయి మీద ఒక శిలాఫలకాన్ని నేటిఉదయం ప్రతిష్ఠాపనచేసారు.

ఈ ఉత్సవ కార్యక్రమాన్ని వివేకానంద శత జయంత్యుత్సవ కమిటీవారు నిర్వహించారు.

ఈ ఉత్సవాలలో ఒకభాగంగా ప్రత్యేక ప్రార్థనలు, భజనలు ఏర్పాటు చేశారు.

వివేకానందుడు తపస్సు చేసిన శిల ఇక్కడి సముద్రతీరానికి చాదాపు 200 గజాల దూరంలోఉంది.

పరివ్రాజకుడుగా సంచారం చేస్తున్న శ్రీ స్వామీ వివేకానందుడు 1892 డిసెంబరులో కన్యా కుమారి వచ్చారు. కన్యాకుమారి దేవాలయంలో అమ్మవారిని దర్శించిన అనంతరం ఆయన సముద్రంలోఉన్న ఈ రాతి శిలవద్దకు ఈదుకుంటూవెళ్ళి, దానిపైన మూడు రోజులపాటు తపస్సుచేశారు.

ఆ సమయంలో చేతమకు ఈశ్వర ప్రేరణ జరిగిందని స్వామిజీయే స్వయంగా తెలిపారు. అనంతరం ఆయన అమెరికాలో జరుగుతున్న మత సభలకు హాజరయ్యేందుకై చికాగో నగరానికి బయలుదేరివెళ్లారు

అప్పటినుంచి స్వామి వివేకానందుడు తపస్సుచేసిన ఈ రాతి శిలను "వివేకానందుని శిల" అని పిలుస్తున్నారు. నేడు ఈరాతిపైన శిలా ఫలకాన్ని ముందు కన్యాకుమారి దేవాలయం ప్రధాన పూజారి ప్రత్యేక పూజాదికాలు గావించిరి.

హైందవ సేవాసంఘ అధ్యక్షులు శ్రీ వేలాయుధన్ పిళ్ళై, శిలాఫలక ప్రతిష్ఠాపనోత్సవాన్ని నిర్వహించారు.

సాయంత్రంజరిగిన గొప్ప బహిరంగ సభ అనంతరం నేటి ఉత్సవకార్యక్రమాలు సమాప్తమయ్యాయి.

కన్యాకుమారి దేవాలయానికి దక్షిణంగా ఉన్న దేవస్థానంవారి స్థలంలో 22 అడుగుల ఎత్తుగల స్వామి వివేకానందుని విగ్రహాన్ని నెలకొల్పడానికి, ఉత్సవ కమిటీవారుప్రయత్నిస్తున్నారు. దీనికి అధికారులు అనుమతి కూడా లభించిందని తెలుస్తున్నది.

మద్రాసులో

మద్రాసులో జరిగే ఈ శతజయంత్యుత్సవాలకు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ లాంఛన ప్రాయంగా ఈ నెల 20 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు.

న్యూఢిల్లీలో

భారత దేశ రాజధాని నగరంలో అనేక సంస్థలు, ప్రజలు స్వామి వివేకానందుని శతజయంతోత్సవాలను నేడు అత్యంత వైభవోపేతంగా జరిపారు.

ఈ సందర్భంలో రామలీలా మైదానంలో ఏర్పాటు చేసిన గొప్ప బహిరంగ సభలో స్వామి వివేకానందునికి ప్రధాని శ్రీ నెహ్రూ, ఢిల్లీప్రాంత బిషప్ రివరెండ్ యస్. కె. మండల్, మేయర్ నూరుద్దీన్ అహమ్మద్‌లు నివాళు లర్పించారు.

పెద్ద పైజులో ఉన్న వివేకానందుని చిత్రపటాన్ని వేదికమీద ఉంచారు.

స్వామి వివేకానంద ఆధ్యాత్మిక నాయకుడే గాక నిద్రాణమై ఉన్న జాతిని జాగరితం చేసి, దాని దివ్యత్వం, ఆదర్శాలను గుర్తించేట్లుగా చేసిన గొప్ప దేశభక్తుడని ప్రధాని శ్రీ నెహ్రూ అన్నారు.

అటువంటి మహా వ్యక్తుల జీవితాలను మనం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

మత ప్రమేయం లేని రాజ్యవ్యవస్థా విధానానికి ప్రప్రథమ మార్గదర్శకుడు స్వామి వివేకానందు లేనని మేయర్ ఆహమ్మద్ అన్నారు.

వివేకానందుని ఆధ్యాత్మిక, మేధ శక్తులు అనన్య సాధారణ మైనవని శ్రీ మండల్ ప్రస్తుతించారు.

ప్రార్థనలు, వివేకానందుని జీవితం ఆయన చేసిన సేవలను గురించిన గోష్ఠి ప్రసంగాలను స్థానిక రామకృష్ణమిషన్ సంస్థలోను, ఆంధ్రా పాఠశాల, అశాలి బారి, ఢిల్లీ యూనివర్సిటీలోని గాంధీ భవన్. యిం కా నగరంలోని పలు తావులలోను ఏర్పాటు చేసారు.

ఢిల్లీ సభలో నెహ్రూ ప్రసంగం

(1 వ పేజీ తరువాయి)

ఆయుధం ధరించడమే మెరుగని గాంధీజీ చెప్పారు.

క్రోధం. శత్రుత్వాలను రెచ్చగొట్టడం వల్ల ప్రజలలో ఋణిశాపేశం పెల్లుబుకవచ్చునుకాని శీలాన్ని. రుజువర్తనను మాత్రం ఎల్లకాలానికి ధ్వంసం చేయడమే కాగలదు.

స్వామి వివేకానంద ప్రవచించినఆత్మబల. విశ్వాసం,ఉత్సాహం - సమైక్యత దేశభక్తిమొదలైన మూలసూత్రాలను ప్రతి ఒక్కరూ తమ దృష్టి యందుంచుకోవాలి. జాతిపిత మహాత్మాగాంధీ కూడా మనకు ప్రబోధించినదిదే.

స్వామీ వివేకానంద గడిచిన కాలానికి చెందిన వ్యక్తి అయినప్పటికి ఆయన ఆనాడు చెప్పినది నేటి ఆధునిక యుగానికి కూడా అనువర్తిస్తుంది. ఆయన మేధావిక శక్తివిశ్వాసాలు మహోన్నత స్థాయికి చేరుకొన్నవి.

తమ స్వల్పమాత్రపు జీవితకాలంలోనే నిఖిలప్రపంచానికీ ఎల్లకాలానికీ భారతదేశ రాయబారిగా వెలుగొంది తమ సందేశంకోసం ఎదురుచూసేట్లు యావత్ప్రపంచాన్ని సమ్మోహితంచేయగలిగిన మహాశక్తిశాలి ఆయన.

మానవ జాతిఆధ్యాత్మిక అభ్యున్నతి పట్ల అచంచలమైన మహావ్యక్తిమాత్రమే గాక స్వామీ వివేకానంద గొప్ప దేశభక్తుడుకూడా.

ఆయన వ్రాసిన ప్రతి అక్షరంలోను దేశభక్తి ఉట్టిపడుతూ ఉంటుంది. మహోత్సాహ స్ఫోరకములైన ఆయన రచనలను దేశంలోని ప్రతి యువకుడు ప్రతి వ్యక్తీ అధ్యయనం చేసి తీరవలసిందే ప్రశాశవంతమైన మేధాశక్తిని స్వామీ వివేకానంద ప్రజలను చాలా వరకు మేల్కొలిపారు.

ప్రధానిప్రసంగించటానికి ముందుఢిల్లిమేయరు శ్రీ నూరుద్దీన్ అహ్మద్ మాట్లాడుతూ పంకుచిత మతతత్వరాహిత్యాన్ని ప్రప్రథమంగా ప్రబోధించినవ్యక్తి స్వామీవివేకానంద అన్నారు.

రైట్ రెవరెండ్ యస్.కె. మండల్ ప్రసంగిస్తూ స్వామీ వివేకానంద ప్రత్యక్ష అన్నారు. ఆయన దేశకాల పాత్రలకు అతీతుడు: మనధేశ దృష్టి ఆయనకు ప్రధానంగాఉండేదని ఆయన అన్నారు.

ప్రేమే గొప్పశక్తి అనీ వస్తువిలువ కంటే మనిషి విలువ గొప్పదని నేటి ఆధునిక ప్రపంచానికి స్వామిజీ ఇచ్చిన మహోన్నత సందేశమని బిషప్ మండల్ అన్నారు.

చైనా తిరిగి దాడి జరపకుండా నివారించేందుకై సైనిక బలాభివృద్ధి అవసరం

శ్రీ చవాన్ ఉద్ఘాటన

గోరఖ్‌పూర్, జనవరి 17 (యు యన్.ఐ)

భారతదేశంపై చైనా తిరిగి దాడిచేయకుండా నిరోధించేందుకై త్వరితంగా పెద్ద ఎత్తున సైనికబలాలను నిర్మించడం చాలా అవసరమని రక్షణమంత్రి శ్రీ వై.బి. చవాన్ నేడు అన్నారు.

గోరఖ్‌పూర్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవసందర్భంలో ఆయన నేడు ఇక్కడ ప్రసంగిస్తూ భారతదేశాన్ని కబళించాలనేగాక, మనదేశ ప్రజల జీవన విధాన పద్ధతుల పునాదులనే ధ్వంసం చేయాలనే ఉద్దేశ్యంతోకూడా చైనా మనపై దురాక్రమణచేసిందని అన్నారు. కానిఒక్కసైనికసంపత్తినే పటిష్టం చేయడంతోనే సరిపోదు. తమ దేశ సరిహద్దులను, స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవాలన్న సాధారణ ప్రజల ధృఢ సంకల్పం, పరిశీలనవల్ల జాగావిదితమయింది.

బలవత్తరమైన సైనిక బలాన్నే గాక, జీవన విధానాన్ని, స్వాతంత్ర్య పరిరక్షణకు దృఢ నిశ్చయులై సంఘటితంగా నిలచిన జాతి ప్రజలను కూడా, ఎదుర్కొనాల్సి ఉంటుందన్నవిషయం ఒకే మూసలో పోతపోసి తయారు చేసిన యంత్రాలవంటి చైనా ముష్కర సైనికులకు తెలిసేట్లుగా చేయడం చాలా ముఖ్యం అని శ్రీ చవాన్ అన్నారు.

దినదినాభివృద్ధి చెందుతున్న ఒక భారతదేశ శక్తి సామర్థ్యాలే, ద్రోహ, కపట వర్తనతో ప్రవర్తించిన చైనా వారికి కనువిప్పు కల్గించి, సహేతుకమైన మార్గంలో వారిని నడిపించేట్టుచేసేదన్న విషయం బాగా స్పష్టమయిందని రక్షణ మంత్రి అన్నారు.

రక్షణావసరాలకు అభివృద్ధి ప్రణాళికలను సవరించడము ఎంత అవసరమో, దేశ ఆర్థిక పటిష్టతకు పంచవర్ష ప్రణాళికలను త్వరితంగా అమలు పరచడం కూడా అంతే అవసరం అని ఆయన అన్నారు. గతంలో పెట్టని కోటవలె రక్షణగా ఉన్న హిమాలయోత్తుంగ శ్రేణులు ఇకముందు అభేద్యంగావన్న విషయాన్ని మనం గుర్తించినందువల్ల ఆ ప్రాంతంలో రక్షణ కట్టుదిట్టాలను చేయడం చాలా అవసరమయింది

ప్రహ్మాండమైన ఈ కార్య సాధనకు సైనిక సంబంధమైన ఏర్పాట్లే గాక బృహత్తర జాతీయ కృషి కూడా చేయాలని అన్నారు. నిద్రాణమైఉన్న జాతి జాగరితమై తన బాధ్యతలను గుర్తించిందని, అది తిరిగి వెనుకటి పరిస్థితికి లోనవడంకల్ల అని శ్రీ చవాన్ ఉద్ఘాటించారు.

చైనా-భారత దేశాల మధ్య సైనిక సంఘర్షణల వల్ల ముందు ముందు తీవ్ర ప్రమాదాలు సంభవించ వచ్చన్న కారణంగా, మన ఆత్మ రక్షణ విషయంలో ఏమరుపాటు ఏ మాత్రం తగదని ఆయన హెచ్చరించారు.

యుద్ధాలు ప్రమాదానికి, సర్వనాశనికి హేతువు కావచ్చు, కాని ఆత్మ రక్షణ పవిత్ర హక్కు. ఏ న్యాయశాస్త్రంగాని, ధర్మశాస్త్రం గాని దీనిని కాదన జాలదు అని రక్షణ మంత్రి అన్నారు.

ప్రస్తుత విపత్కర పరిస్థితి సందర్భంగా దేశ రక్షణను పటిష్టం చేయడంలో విశ్వవిద్యాలయాలు, యితర విద్యా సంస్థలు ప్రముఖమైన పాత్రను నిర్వహించాల్సి ఉన్నదని ఆయన అన్నారు.

ఈ నెల 19 న పోలెండ్ విదేశాంగమంత్రి రపాకీ ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 17 (పి. టి. ఐ)

భారతదేశంలో వారంరోజులపాటు పర్యటించేందుకై పోలెండు విదేశాంగ మంత్రి ఆడామ్ రపాకీ ఈ నెల 19 వ తేదీన న్యూఢిల్లీకి వస్తున్నారు.

ఈ సందర్భంలో ప్రత్యేకంగా స్వామిజీ బొమ్మగల తపాలా బిళ్లలను తపాలా శాఖ విడుదల చేసింది.

నేడు నగరంలోని అన్ని కార్యాలయాలకు సెలవుదినంగా ప్రకటించారు.

కేంద్ర సమాచారశాఖ మంత్రి శ్రీ వి. గోపాలరెడ్డి ఇటీవల "ఆంధ్రభూమి" కార్యాలయాన్ని సందర్శించినప్పటి దృశ్యం చిత్రంలో ఆంధ్రభూమి మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. నందగోపాల్ దళ్కన్ కార్నికల్ మేనేజింగ్ ఎడిటర్ శ్రీ కె. ఆర్. పట్టాభిరామ్‌లను కూడా చూడవచ్చును

బ్రిటన్‌తో చర్చలు కొనసాగింపు విషయమై తర్జన భర్జనలు

ఫ్రాన్సుపట్టుదల ఫలితంగా ఉమ్మడి మార్కెట్ సంప్రతింపులలో క్లిష్ట పరిస్థితి

బ్రసెల్స్, జనవరి 17 (ఎ.పి.)

నిర్ణీత కార్యక్రమానుసారం బ్రిటిష్ వ్యవసాయ సమస్యలపై జరుపవలసిన పరిశీలనకు స్వస్తిచెప్పి, ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటిష్ ప్రవేశం గురించి సంప్రదింపులు కొనసాగించడం ఎంతవరకు ప్రయోజనకరమనే విషయంపై సభ్య రాజ్యాల మంత్రులు తర్జన భర్జనలు ప్రారంభించారు.

యూరప్ ఉమ్మడి మార్కెట్‌లో బ్రిటన్ ప్రవేశాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఫ్రెంచి వైస్‌ప్రెసిడెంట్ డిగాల్ బహిరంగంగాచేసిన ప్రకటనలతో ప్రారంభమైన క్లిష్టపరిస్థితి, నిన్నరాత్రి బ్రిటన్ ప్రతినిధి హీత్‌తోమార్కెట్ రాజ్యాల మంత్రులు జరిపిన సమావేశంలో చవలలో మరింతగా విషమించినవి.

ఆరు ఉమ్మడి మార్కెటు రాజ్యాల మంత్రులు నేడు ఉదయం సమావేశమైనప్పుడు, అంతకుపూర్వం అనుకొన్నట్టుగా హీత్ మళలుమళలా పాలుపోవాలన్న సంకల్పానికి స్వస్తిచెప్పి, బ్రిటన్‌తో సమాలోచనలు కొనసాగించడమా మానుకోవడమా అనే విషయంపై రాజకీయ సమాలోచనలు ప్రారంభించారు.

ప్రెసిడెంట్ డిగాల్ ప్రకటనల దృష్ట్యా బ్రిటన్‌తో సంప్రదింపులు కొనసాగించడం వల్ల కలిగే లాభమేమిటని ఫ్రెంచి విదేశాంగ మంత్రి మారిస్ మర్విల్ ప్రశ్నించారు.

ఇటాలియన్, బెల్జియన్ డచ్చి ప్రతినిధులు తలా కొంత సేపు ఫ్రెంచి ప్రతినిధికి సచ్చజెప్పాలని యత్నించి చూశారు. పశ్చిమ జర్మనీ కూడా వీరి పక్షానే ఉన్నట్టు తెలుస్తున్నది.

బ్రసెల్స్ చర్చల పరిణామాలను అమెరికా ప్రెసిడెంట్ కెన్నెడికి ఎప్పటికప్పుడు తెలుపుతున్నారు. ఇటలీ ప్రతినిధి ప్రస్తుతం వాషింగ్టన్‌లోఉన్న తమ ప్రధానికిచర్చలమగురించితరచుగా వర్తమానం పంపుతూనే ఉన్నారు.

బెల్జియం విదేశాంగమంత్రి పాల్ హెన్రీ స్పాక్ నేడు ఉదయం బ

వ్యాపారసరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ : 4265
100 కిలోగా 9ముల తూక
గురువారం 17-1-1963

సన్నబియ్యం కొ:	48-00	55-00
సన్నబియ్యం పా:	60-00	75-00
వరంగల్ సూపర్ ఫైన్	80-00	81-00
ముతక వి:	44-00	46-00
అక్కుళ్ళు కొ:	45-00	47-00
అక్కుళ్ళు పా:		
19 నెం వి:	48-00	52-00
24 నెం వి:	64-00	65-00
యం కె. కె.	62-00	63-00
కుసుమ వి,	49-00	
కుసుమ పా:	58-00	59-00
ఢిల్లీ బోగాలు	62-00	—
కె. 12 వి:	57-00	58-00
తెల్ల జొన్నలు	55-00	60-00
చస్టి " 2 రు:	29-00	36-00
పచ్చ "	34-50	36-00
పసుపు	155-00	178-00
పెద్ద కందులు	44-50	41-50
ఎర్ర కందులు	39-00	40-00
పెసలు	44-00	45-00
మినుములు	62-00	65-00
వెనగలు	48-00	50-00
ఉలవలు	27-00	
బెల్లం	43-00	52-00
మిర్చి	200-00	280-00
పాతచింతపండు	90-00	110-00
కొత్తచింతపండు	71-00	98-00
ఉల్లిగడ్డ	26-00	40-00
గోధుమలు చి:	60-00	72-00
మక్క గోధుమలు		
కుసుమలు	63-00	68-00
నువ్వులు	95-00	115-00
యిలాతి పలుకు	63-00	65-00
పెద్ద యిలాతి	85-00	86-00
ఆముదాలు	59-00	60-00
పత్తిగింజలు	37-00	38-00
మూకె	15-25	
పెద్ద కందిపప్పు	70-00	71-00
చిన్న కందిపప్పు	63-00	65-00
మినుప పప్పు	85-00	89-00
పెసర పప్పు	63-00	67-00
వెనగ పప్పు	51-00	60-00
పిరి వెనగ పప్పు	70-00	71-00
లంక పప్పు	47-00	48-00
ధనియాలు	33-00	41-25
ఇలాతి	55-00	57-00

కాన్టన్‌కు అతా ఆగమనం

హాంగ్ కాంగ్, జనవరి 17 (ఎ.ఎఫ్ పి.)

ఘనా న్యాయ శాఖా మంత్రి అతా నేడు కాన్టన్‌కు అరుదెంచారు. చైనా ప్రభుత్వ ఆహ్వానంపై అతా "స్నేహపూర్వక పర్యటన"పై చైనాకు వెళ్ళి వచ్చారని. పెకింగ్ రేడియో బ్రాడ్ కాస్ట్ ఇక్కడ తెలియ జేసింది,

రైల్వే స్టేషన్‌లో అతాకు విదేశాంగ మంత్రి చెన్ యీ కాన్టన్ మేయర్ స్వాగతం ఇచ్చారు.

చైనాకు రష్యా సాయం మందగింపు

లండన్, జనవరి 17

రష్యా చైనాలమధ్య విభేదాలు రాను రాను ఎక్కువవుతున్న కొద్దీ రష్యా చైనాకు చేస్తున్న సహాయం తగ్గించే సూచనలు కూడా కానవస్తున్నవి చైనాకు సహాయం చేస్తున్న వస్తువులు రష్యా క్యూబా తదితర దేశాలకు సరఫరా చేస్తున్నదని కూడా తెలుస్తున్నది.

'కాంగో సమైక్యతకు ఆఫ్రికన్లందరూ కలిసి కృషిచేయాలి'

అదౌలాకు కెన్నెడీ లేఖ

వాషింగ్టన్, జనవరి 17 (ప. పి)

ప్రెసిడెంటు కెన్నెడీ కాంగో ప్రధాని సైరిల్ అదౌలాకు ఒక లేఖ వ్రాస్తూ ఆఫ్రికాజాతిలోని వివిధ వర్గాలూ దృఢసంకల్పంతోనూ పరస్పర సమన్వయంతోనూ కాంగో సమైక్యత కొరకున్నూ పునరుజ్జీవనానికిన్నీ పాటు పడగలరనే ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

కెన్నెడీ ఈ నెల 15 వ తేదీన అదౌలాకు లేఖవ్రాసిన సంగతిని వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ పైరీ సాలింజర్ నిన్న ధృవపరిచారు మోయిసే షోంబే తన విచ్ఛిన్నకర విధానాలకు స్వస్తి చెప్పే తన సంకల్పాన్ని అదౌలాకు తెలియచేసిన దానిపై అధ్యక్ష కెన్నెడీ ఈ లేఖను వ్రాశారు.

ఆకాశవాణి

శనివారం
19-1-1963

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత 6-35 కార్యక్రమ వివరణ 6-45 భక్తిరంజని 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 దేశభక్తి పాటలు 7-45 భక్తి సంగీత 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 విజయవాడవలె 9-00 వార్తలపై వ్యాఖ్య 9-05 ప్రసార సమాప్తి.

మ: 11-40 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడ నుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే) 1-30 రేడియో కళాశాల(విజయవాడ నుండి రిలే) 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాద్ బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాద్ బి-వలె 2-30 ప్రసార సమాప్తి

3-30 బాలానందము పిల్లల కార్యక్రమము నాటిక 4-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 సానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 నవరస ఉర్దూలో మాగజైన్ కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 రీడ్, ఘజల్ 7-40 ఉర్దూలో వార్తలు 7-45 స్పోర్ట్స్ టిప్సు 8-00 ప్రవంగము (ఉర్దూ 8-15 ఆన్ ది హోం ఫ్రంట్ టాక్ 8-30 రేడియో న్యూస్ రీల్ 8-45 చెప్పుకోతగ్గ వార్తలు 8-55 ప్రసారాంశం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఢిల్లీ నుండి రిలే 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీ నుండి రిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

29.4 మీ (8120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 7-15 ప్రసార సమాప్తి.

మ: 1-00 హైదరాబాద్ ఎ వలె 9-40 ప్రసార సమాప్తి

సా: 6-02 మీ (7140 కిలోసై)

మ: 11-40 హైదరాబాద్ ఎ వలె 12-00 వి సుబ్రహ్మణ్యమి కరమొలిక్ 12-50 హైదరాబాద్ ఎ వలె 2-00 వాతావరణ సూచన 2-30 ప్రసార సమాప్తి.

3-30 హైదరాబాద్ ఎ-వలె 4-00 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వలె 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 ప్రసంగము (విజయవాడ నుండి రిలే) 7-45 హైదరాబాద్ ఎ-వలె 8-00 లయచిత్రం 8-15 హైదరాబాద్ ఎ వలె 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 5-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-45 భక్తిరంజని 7-00 తెలుగులో వార్తలు 7-15 నేటి విశేషం 7-20 సంగీత శిక్షణ 7-30 వాద్యబృందము 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 చిత్రాలర్ సుబ్రహ్మణ్యం పిల్లై 9-00 వార్తలపై వ్యాఖ్య 9-05 ప్రసార సమాప్తి.

మ: 11-30 రాష్ట్రగానము 11-40 మాధ్యమిక పాఠశాలలకు 12-10 గిరమంజరి 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాదు నుండి రిలే) 1-00 వనితావాణి స్త్రీల కార్యక్రమము 1-30 విశ్వవిద్యాలయాలకు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-00 ప్రసార సమాప్తి.

సా: 6-00 సానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం 7-40 విరామ సంగీతం 7-45 అభిజ్ఞుల అభిప్రాయాలు 8-00 ఫిల్మ్ సంగీతం 8-15 ఉభయ రుతులలోపరి - శ్రోతల ఉత్తరాలకు జవాబులు 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుండి రిలే) 8-40 విరామ సంగీతం 8-45 హైదరాబాద్ ఎ వలె 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం (ఢిల్లీ నుండి రిలే) 11-05 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

అమెరికా బడ్జెట్

(11 వ పేజీ తరువాయి)

యిం, అంటూ ప్రత్యేకంగా ఏ ఒక్క అంశాన్నీ కెన్నెడీ ప్రభుత్వం పేర్కొనలేదు.

ఇండియాకు దీర్ఘకాలం సహాయం చేసే విషయమై అణుశక్తితో నడిచే జలాంతర్గాముల నిర్మాణ కార్యక్రమం విషయమై బ్రిటిష్ అధికారులతో సంభాషణలు జరపటానికి వచ్చే వారం రక్షణ శాఖ ఉపముఖ్య కార్యదర్శి పాల్ నిట్జ్ లండన్ వెళ్ళనున్నారు తాము తప్పకుండా అమలు చేయగలమన్న దృఢవిశ్వాసంతోనే ఈ కేటాయింపులు చేయటం జరిగిందని అధికార వర్గాలవారు అన్నారు. స్వల్పకాల కార్యక్రమం క్రింద భారత దళాలకు సహాయంగా త్వరలో ఇండియాకు దాదాపు 30 మిలియన్ డాలర్లను ఇవ్వనున్నది.

కాశ్మీర్ వివాదానికి సంబంధించి, ఇండియాకు అమెరికా ఈ భారీ ఎత్తు సహాయం చేయకముందే కాశ్మీర్ వివాదం పరిష్కారం కావాలని ప్రముఖ కాంగ్రెసు సభ్యులు అభిప్రాయ పడుతున్నారు అలా కానిపక్షంలో, తమ దేశంతో గల ఈ ఇద్దరు మిత్రుల సంబంధాలు చెడిపోవటానికే ఈ సహాయం సహకరించగలదని వారు అంటున్నారు

ఈవిషయమై వైట్ హౌస్ కాంగ్రెస్ తమ సంభాషణలను పూర్తిచేసినతర్వాత కాశ్మీర్ సమస్యను దృష్టిలో వుంచుకోగలమని కాఫీ అన్నారు

కమ్యూనిస్టు చైనా చాడిని ఎదుర్కొంటున్న ఇండియాకు ప్రచ్ఛన్న విద్రోహకర చర్యలకు వ్యతిరేకంగా పోరాడిన వీట్ నామ్‌కు తమ సహాయం అత్యవసరమని అధ్యక్షుడు కెన్నెడీ కాంగ్రెసుకు నేడు చెప్పారు.

జులై ఒకటిన ప్రారంభమయ్యే ఆర్థిక సంవత్సరానికి 93.8 బిలియన్ డాలర్ల బడ్జెట్‌ను కెన్నెడీ ప్రభుత్వం రూపొందించింది. విదేశాల కు ఆర్థిక సైనిక సహాయానికై 4.945 బిలియన్ డాలర్లు కేటాయించ వలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు కెన్నెడీ బడ్జెట్ సందేశ లోలోరారు

అధ్యక్షుడు కెన్నెడీ పెద్దమొత్తంతో కూడిన బడ్జెట్‌ను -98 802000,000 డాలర్లు- కాంగ్రెసుకు సమర్పించారు. అమెరికాలో ఇంతకు ముందెన్నడూ ఇంత పెద్దబడ్జెట్ కాంగ్రెస్‌కు సమర్పించబడలేదు ఈబడ్జెట్ భవిష్యత్తు పెట్టుబడి వంటిదని కెన్నెడీ అన్నారు.

విప్లవమార్గం ద్వారానే పరివర్తన సాధ్యం

లాటిన్ అమెరికన్ ప్రజలకు కాస్ట్రో ఉద్బోధ

కీవెస్ట్, ఫ్లారిడా జనవరి 16 (ప.పి.)

క్యూబా ప్రధాని డాక్టర్ ఫిల్ కాస్ట్రో ప్రపంచ కమ్యూనిస్టు నాయకత్వంలో తలెత్తిన విభేదాలను తీవ్రంగా ఖండిస్తూ లాటిన్ అమెరికన్ ప్రజలు విప్లవానికి సన్నద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

చరిత్ర నిర్మించేది ప్రజలేనని ప్రజలు చరిత్ర నిర్మించాలంటే పోరాటానికి అయత్తం కావాలని ఆవేశ పూరితంగా అన్నారు కాస్ట్రో

"అయితే శాంతియుత పరివర్తనకు అస్కారం లేదని నేననడంలేదు. ఏమైనప్పటికి మేము మొదటి మార్గంలోనే పర్యవసానాన్ని తెల్సుకోదలచాం" అని ఆయన అన్నారు

హవానాలో అమెరికన్ మహిళల సమావేశంలో ప్రసంగిస్తూ పోరాడటమే ప్రజల కర్తవ్యమని కాస్ట్రో ప్రకటించారు.

క్యూబా శాంతియుత పరివర్తన కోసం ఎదురుచూసే దేశం కాదిప్పుడు నియంతృత్వం కింద నలిగి పోవలసిందేనని ఆయన అన్నారు

"శాంతియుత పరివర్తనఅన్నమాటే లేదు ఉన్నదల్లా సంస్కరణద్వారా పరివర్తనే ప్రజానీకాన్ని విప్లవ పోరాటానికి సమాయత్తం చేయడమే విప్లవకారులు సాధించవలసిన లక్ష్యం" అని కాస్ట్రో ప్రకటించారు.

బంగారం కంట్రోల్ ఉత్తర్వు ఉల్లంఘించే వారిపై తీవ్రచర్యలు

ప్రభుత్వ ప్రతినిధి ప్రకటన

బొంబాయి, జనవరి 16

నగల వర్తకులు, కంసాలులు ఇంకా తదితరులు బంగారం కంట్రోల్ ఉత్తరువులుఉల్లంఘించినసంఘటనలనుప్రభుత్వం చాలా తీవ్రంగాగమనిస్తున్నదని గోల్ కంట్రోల్ బోర్డు ప్రతినిధి పి టి ఐ. విలేకరితో అన్నారు.

ప్రభుత్వ ఉత్తర్వులను ఉల్లంఘించిన వారిపై తీవ్రచర్య తీసుకోకుండగల గలదని. చట్టబద్ధకారం వారిని శిక్షించడం జరగగలదని ఆ ప్రతినిధి తెలియచేశారు

పెదపాడు సమితి బడ్జెట్‌కు ఆమోదం

ఏలూరు, జనవరి 17

పెదపాడు సమితిబ్లాక్ డెవలప్ మెంట్ ఆఫీసర్ శ్రీ యం. పళ్ళంరాజు 1963-64 సంవత్సరానికి సమర్పించిన బడ్జెట్‌ను బుధవారం సమితి ఈ నెల 14 వ తేదీన ఏకగ్రీవంగా ఆమోదించింది.

ప్రాథమిక విద్య అభివృద్ధికార్యక్రమాలు

సత్వరగతిలో అమలు పరచగలమని కేంద్రమంత్రి శ్రీ శ్రీమాలి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, జనవరి 16

ప్రస్తుత అత్యవసర పరిస్థితి కాలంలోనూ ప్రాథమిక విద్యను అభివృద్ధి పరచే కార్యక్రమాలను సత్వరగతిలో అమలుపరచవలసిపుందని కేంద్ర విద్యాశాఖామంత్రి డాక్టర్ కె. ఎల్ శ్రీ మాలి నేడు ఇక్కడ అన్నారు.

ప్రజలలో చైతన్యం వచ్చినప్పుడు తామెందుకు పోరాడుతున్నామో సంపూర్ణంగా తెలుసుకున్నప్పుడే దేశ రక్షణను సమర్థవంతంగా పరిరక్షించుకోవచ్చని మంత్రి అన్నారు

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణఇచ్చే సంస్థలలో ప్రథమ శిక్షణ కోర్సుకు మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

ఈ ఉత్సవానికి కేంద్ర విద్యాశాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కిర్వల్ అధ్యక్షత వహించారు

ఇటలీ పర్యటనకు కెన్నెడీ అంగీకారం

వాషింగ్టన్ జనవరి 17 (ప. పి.)

ఈ సంవత్సరం మధ్య ఇటలీలో పర్యటించే ఆహ్వానాన్ని అధ్యక్షుడు కెన్నెడీ అంగీకరించారని వైట్ హౌస్ నుండి ఇటలీ ప్రభుత్వం నుండి ఒక ప్రకటన వెలువడింది.

ఇక్కడ పర్యటనూ ఉన్న ఇటలీ ప్రధాని అమనిటోర్ ఫాంఫానీ ఇటలీ అధ్యక్షుడు అంటోనియో సెగ్నీ పజాన ఈ ఆహ్వానాన్ని అందజేశారు.

బ్రిటన్‌లో కూడా పర్యటించే అవకాశం

ఇటలీ పర్యటన సందర్భంలో కెన్నెడీ అధ్యక్షుడు బ్రిటన్‌లోకూడా పర్యటించవచ్చునని నిన్న ఒక ప్రభుత్వ ప్రతినిధి తెలిపారు.

ఇటలీలో పర్యటించేందుకు ఆహ్వానాన్ని అంగీకరించిన కెన్నెడీ ఈ వేసవిలో ఆ పర్యటన చేస్తారని అదే వర్గం తెలిపింది

బ్రిటన్ పర్యటనను గూర్చి మాత్రం అతడు వివరాలేమి చెప్ప నిరాకరించారు.

తిరుపతి వెంకన్నకు కూడా గోల్డ్ కంట్రోల్ లైసెన్సులు

తిరుపతి, జనవరి 17 (పి.టి.ఐ.)

తిరుపతిలోని వేంకటేశ్వర దేవస్థానం కూడా బంగారు కంట్రోలు ఉత్తర్వులనుసరించి బంగారాన్ని అమ్ముటకు గాని లేక దేవునికి ఆభరణాలూ హారాలూ మున్నగువానిని చేయించటానికిగానీ లైసెన్సు తీసికోవలసి యుంటుందని ఎక్సైజు అధికార్లు తెలిపారు.

ఇదివరకు దేవాలయాధికారులు భక్తుల నుండి బంగారాన్ని "హుండీల" రూపంలోనూ "కానుకల" రూపంలోనూ తీసికొంటూ ఉండేవారు.అదన్నీ చొక్కపు బంగారంగా మార్చి కరిగించి, కడ్డీలరూపంలో, ఏడాదికి ఒక్క మారు వేలం వేస్తూండేవారు దానిలో కొంత బంగారాన్ని దేవునికి అలంకరించే ఆభరణాలను చేయటానికి, హారాలాదికాలను చేయటానికి వినియోగించేవారు.

ఇప్పుడు దేవస్థానంవారు తమ వద్ద ఉన్న ఆభరణాలూ లేక బంగారుముద్దలనిలువలను తెలియపరచి, బంగారు కంట్రోలు ఉత్తర్వుల క్రింద అవసరమున్న లైసెన్సులను పొందవలయున్నారు.

గైట్ స్కెల్ ఆరోగ్యం

మరింత క్షీణించినట్టు డాక్టర్ల ప్రకటన

లండన్, జనవరి 17 (రాయిటర్)

బ్రిటిష్ లేబర్ పార్టీ నాయకుడు హ్యూగ్ గైట్ స్కెల్ ఆరోగ్యం మరింతగా దిగజారిందనీ, ఎరిస్థితి ప్రమాదకరంగా వున్నట్టు తెలుస్తున్నది.

తిరిగిఇచ్చిన ఆయుధాలు 'కొరగాని స్థితిలో లేవట

పెకింగ్ ప్రభుత్వం ప్రకటన

పెకింగ్, జనవరి 17

ఇటీవల ఇండియా-చైనా సరిహద్దు సంఘర్షణలలో మాము చేజిక్కించుకున్న అయుధ సామగ్రిని "కొరగాని స్థితిలో" తిరిగి భారత దేశానికి ఇచ్చివేయలేదని, పెకింగ్ ప్రభుత్వం నేడు పేర్కొన్నది.

భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి ఇచ్చిన ఆలోచనను ఖండిస్తూ పెకింగ్ ప్రభుత్వం చేసిన ప్రకటనను నేడక్కడ విలేకరుల సమావేశంలో పెల్లడించినది.

సోవియట్ కూటం వైఖరిలో మార్పు?

న్యూయార్క్, జనవరి 17

కెర్మిన్ వ్యవహారాలపై అమెరికన్ నిపుణులు తూర్పుజర్మనీ కమ్యూనిస్టు పార్టీలో క్రుశ్చేవ్-అల్ బ్రైట్ ప్రసంగాలను శ్రద్ధతో పరిశీలిస్తున్నారు. ఇండియా చైనా సరిహద్దు వివాదం విషయంలో రష్యా ఇంతవరకు అవలంబిస్తున్న తటస్థ వైఖరిలో మార్పు లేమైనావచ్చినవా అన్న విషయాన్ని గురించి అమెరికన్ నిపుణులు పరిశీలన సాగిస్తున్నారు

సరిహద్దువివాదం విషయంలో సోవియెట్ యూనియన్ ఇంతవరకు తటస్థ వైఖరినే అవలంబిస్తూ ఉన్నది. సంప్రతింపుల ద్వారా వివాదాన్ని పరిష్కరించుకోవాలని మాస్కోవిజ్ఞప్తి చేసింది కూడా

అయితే తూర్పుజర్మనీ కమ్యూనిస్టు నాయకుని ప్రసంగంలో మరో కొత్త విశేషం ద్యోతకమవుతూ ఉన్నది.

తూర్పుజర్మని కమ్యూనిస్టు నాయకుని ధోరణి ప్రస్తుతం రష్యా అనుసరిస్తున్న ధోరణికి కొద్ది భిన్నంగాఉన్న క్రుశ్చేవ్ తన ప్రసంగంలో ఇండియా-చైనా యుద్ధాన్ని గురించి ప్రత్యక్షంగా ప్రస్తావించకపోయినప్పటికి అల్ బ్రైట్ మాత్రం ఆవిషయాన్ని తన ప్రసంగంలో ప్రత్యక్షంగానే ప్రస్తావించారు. ప్రపంచంలోని ఇతర కమ్యూనిస్టు ప్రభుత్వాలలో మాట మాత్రం కూడా చెప్పకుండా సరిహద్దుయుద్ధాన్ని ప్రారంభించినందుకు ఆయన చైనాను విమర్శించారు కూడా.

బ్రెజిలియన్ విమాన ప్రమాదం

సావో, ఫాలో బ్రెజిల్, జనవరి 16

సావో పాలో శివార్లలో ఒక బ్రెజిలియన్ విమానం కూలి 17మంది మరణించారు 36మంది గాయపడ్డారు.

బందరు మున్సిపల్ బడ్జెట్

కౌన్సిల్ ఆమోదం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

మచిలీపట్నం, జనవరి 17

కమిషనర్ మీర్జా అన్వర్ బేగ్, సమర్పించిన 1962-63 రివైజ్డ్ బడ్జెట్, 1963-64 సంవత్సరం బడ్జెట్ అంచనాలు మచిలీపట్టణం మున్సిపల్ కౌన్సిల్ బుధవారంనాటి సమావేశంలో ఆమోదించింది మూడు గంటల పాటు జరిగిన చర్చల అనంతరం. సల్ప సవరింపులతో వీటిని ఆమోదించింది. ఈ బడ్జెట్‌ను సమర్పించినందుకు కౌన్సిల్ కమిషనర్‌ను అభినందించింది శ్రీ ఎస్. వి గోపాలరావు అధ్యక్షత వహించారు

ఈ సూతన సంవత్సర బడ్జెట్‌లో ఆయా పనులకు ఈక్రింది మొత్తాలు కేటాయించబడినవి:

పల్లూరు రాజా అప్ స్ట్రేర్స్ నుండి బస్సుస్టాండ్ వరకు సిమెంటు కాంక్రీట్ రోడ్లు వేయటానికి రు 70,000 సెకండ్ స్ట్రీట్ రోడ్‌కు రు 50,000; జార్ రోడ్లకు రు 40,000; ఇతరరోడ్లకు రు10,000 ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణానికి రు 50,000 (గత సంవత్సరం కేటాయించిన రు 40,000 : కాకుండా) కమిషనర్ క్వార్టర్లకు రు 5,000 (62-63 లో కేటాయించిన రు 5000 కాకుండా) సూతన బడ్జెట్‌లో కేటాయించబడినవి. పట్టాభి మార్కెట్, అభివృద్ధికి ఇతర లాభసాటి పనుల (మార్కెట్ పై భాగంపై సినిమాహాల్) రు పెద్ద మొత్తం డబ్బు రు 9,06 000 కేటాయించబడినవి. మార్కెట్ దుకాణాల నిర్మాణానికి రు 5 వేలు; స్కూల్ భవనాలకు రు 15,000 ; మేకలు, పబ్లిక్ ఫౌంటెన్ల ఎక్స్‌టెన్షన్‌కు రు. 60,000. డ్రైనేజి నిర్మాణానికి రు. 35,000 చిల్డ్రన్‌పూడిలో స్కూల్ భవనం నిర్మాణానికి రు. 10 వేలు, రుస్తుంబాద్, బాలికల ఉన్నత పాఠశాల భవనాల ఒక్కటికి రు. 5 వేలు కేటాయించబడినవి.

అంతేగాకుండా, పబ్లిక్ లాట్రిన్‌ల నిర్మాణానికి రు, 10 వేలు; పిల్ బాక్స్‌కు రు. 15 వేలు; పాకీవారికి, స్వీపర్లకు ఇళ్ళ కట్టడానికి రు, 5 వేలు (62-63లో కేటాయించిన రు. 21 వేలు కాకుండా) ఈబడ్జెట్‌లో కేటాయించబడింది.

డాక్టర్ కె. వెంకటరామశాస్త్రి గ్రియతులు వై. వెంకటస్వామి నాయుడు, వడిరంగారావు, నాయుడు నాగేశ్వరరావు బడ్జెట్ పై ప్రసంగించారు. స్వీపర్లకు 14 ఇళ్ళు నిర్మించటానికి రు. 55 వేలుకూడా కౌన్సిల్ మంజూరు చేసింది. స్వల్పాదాయ వర్గాల వారికిఇళ్ళు నిర్మించేందుకు రు 18,000 మంజూరు చేసింది.

అంతకు పూర్వం, శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మ, మల్లంపల్లి వీరప్రసాదరావు మచిలీపట్టణం రంగయ్య, గడ్డలింగయ్య గారల స్మృతికి సంతాపం పెలిబుచ్చుతూ కౌన్సిల్ సంతాప తీర్మానం చేశారు.

రక్షణనిధికి కృష్ణా జిల్లా విరాళాలు

బందరు, జనవరి 17

ఈ నెల 12 వ తేదీ వరకు కృష్ణా జిల్లాలో జాతీయ రక్షణనిధికి పోగైన మొత్తం రు. 11,56,000-[illegible] గాయత్రి వర్తకుల సంఘం వారు 300 దూపాయల మొత్తాన్ని [illegible] నిధికి సమర్పించారు.

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press 46 Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E. Editor: Gora Sastri.

ఇండియా, నేపాల్ సంబంధాలు

రానురాను మెరుగుపడుతున్నవని డాక్టర్ తులసిగిరి ప్రకటన

కలకత్తా జనవరి 17

ఇండియా, నేపాల్‌ల మధ్య సంబంధాలు ఇప్పుడు బాగున్నవని. రాను రాను మరింత మెరుగుపడుతున్నవని. నేపాల్ విదేశాంగ మంత్రి డాక్టర్ తులసిగిరి నిన్న ఇక్కడ అన్నారు.

చైనా నేపాల్ సరిహద్దు గుర్తింపు ఒడంబడిక తాలూకు అధికార పత్రాలపై సంతకం చేయడానికి భాట్మాండు నుండి పెకింగ్ వెళుతూ, డాక్టర్ తులసిగిరి నిన్న ఇక్కడికి వచ్చారు.

లాసా భాట్మాండూల మధ్య విమాన రవాణా ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదని ఆయన అన్నారు.

ఇండియా ఆర్థికాభివృద్ధి అవకాశాలు

పరిశీలించడానికి త్వరలోనే అధికారి రాక

న్యూఢిల్లీ జనవరి 17

ప్రపంచబ్యాంకు దక్షిణ ఆసియా మధ్య ప్రాచ్యరిభాగం డైరెక్టర్ శ్రీ ఎస్కాట్ రీడ్ ఇండియా ఆర్థికాభివృద్ధి అవకాశాలను పరిశీలించే నిమిత్తం త్వరలోనే ఢిల్లీకి రానున్నారు.

శ్రీ రీడ్ ఇండియాకు వచ్చినప్పుడు (ప్రధాని నెహ్రూ)ను. ఆర్థిక మంత్రి మొరార్జీ దేశాయ్‌నికలసుకుని ఇండియా ఆర్థిక సమస్యలపై చర్చలుజరపగలవని తెలుస్తున్నది.

నాగార్జునసాగర్ సత్వర నిర్మాణం అవసరం

కేంద్ర వ్యవసాయమంత్రి డాక్టరు రామ్‌సుభగ్‌సింగ్ ఉద్ఘాటన

(ఆంధ్రభూమి విలేకరి)

ఏలూరు, జనవరి 17

భారతదేశంలో అన్నింటికన్నా పెద్దదైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరంగా ముగించటం దేశ సౌభాగ్యానికి చాల అవసరం. దీనిక్రింద ఇప్పటిదాకా నిరుపయోగంగా ఉండిన 36 లక్షల ఎకరాల భూమి సస్యశ్యామలం కాగలదు అని కేంద్ర వ్యవసాయ శాఖామంత్రి డాక్టరు రామసుభాగ్ సింగ్ ఏలూరులో తెలిపారు.

ఈనెల 13 వ తేదీన జిల్లా పరిషత్తు కార్యాలయంలో, తూర్పుగోదావరి జిల్లాలో ప్యాకేజీ పథకాన్నిగూర్చి రాష్ట్ర సలహాసంఘ సభ్యులను ఉద్దేశించి వారు ప్రసంగించారు నీటి పారుదల సౌకర్యం పైననే వ్యవసాయాభివృద్ధి ఆధారపడి ఉంటుంది కాబట్టి భారీ ప్రాజెక్టుగా ఉన్నప్పటికి నాగార్జునసాగర్ సత్వర నిర్మాణ విషయంలో తాము ప్లానింగు కమిషన్‌కూ నీటిపారుదల శాఖా మంత్రిత్వానికి నచ్చచెప్పి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి తోడ్పడగలమని డాక్టరు సింగ్ వాగ్దానం చేశారు.

వ్యవసాయాభివృద్ధిని పెంచేందుకు భూసార పరిరక్షణా పైరుల సంరక్షణకూడా అత్యంతావశ్యకమని డాక్టరు రామసుభాగ్ సింగు అన్నారు భారత దేశమనుదంతటా పరిపైరు తెగుళ్ళ మూలంగా పంట చాలా దెబ్బతింటూ ఉన్నదనీ, పైరులను కాపాడటంలో పరిశోధనలు జరుపటానికి ఒక కేంద్రాన్ని స్థాపించుటకై రాష్ట్రం సూచించినట్లైతే తాము కావలసిన సహాయాన్ని చేయగలమని వారన్నారు అత్యవసర పరిస్థితి రాకుండా ఉండవలసైతే కేంద్ర ప్రభుత్వం క్రిమిసంహారక మందులను చల్లటానికి విదినిమానాలపై వారి యుండేగి.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఒక భూసార పరిశోధనా కేంద్రాన్ని స్థాపించేందుకు తాము సహాయం చేయగలమని కూడా వారు వాగ్దానం చేశారు. చిన్న తరహా నీటి పనులను చక్కని పనితనాలు కలుపుకున్నాయని చెబుతి కాబట్టి దేశమంతటా వీని నిర్మాణానికి ఆర్థిక సహాయాలను కల్పించేందుకు ఎక్కువ శ్రద్ధవహించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

తూర్పుగోదావరి జిల్లాలో సాంప్రదాయపద్ధతి నీటి పారుదలకు అలవడినవారికి కొన్ని తరాలను పాటించినందుకు మంత్రి రైతులను అభినందించారు

రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఎం. లక్కారెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు కార్యదర్శి తో పాటు పెద్దల సహాయంతో [illegible] పనులు [illegible] పథకాల్లోను [illegible] వ్యవసాయం [illegible] సాధించడం [illegible] ఎకరాలు 80 బస్తాలు బదులు ఈ సంవత్సరం పంట బస్తాలకు పెరిగిపోతుందని [illegible] తెలిపారు. [illegible] నుండి మొదటి సంవత్సరంలోనే అధిక భాగం వ్యయమైపోయింది. పరిణామంగా ఇక మరే పారుదల పథకాన్నికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి మిగులేమీలేదు.

గుంటూరు జిల్లాలోని రైతులు వరి జిల్లాలో 15 వేల ఎకరాల భూమిలో పత్తిని పండించటానికి పూనుకొంటున్నారని మంత్రి అన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని నీటి పారుదల కాలువలలోని మట్టిని త్రవ్వి లోతు చేసేందుకు ఒక "డ్రెడ్జరు"ను కొనేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతి నియాలని కేంద్ర మంత్రిని రాష్ట్ర మంత్రి కోరారు.

జిల్లా పరిషత్తు చైర్మన్, పాలక సభ్యులు శ్రీ ఏ. బాపిరెడ్డు కృతజ్ఞతలర్పించారు.

దీనికిపూర్వం డాక్టరు రామసుభాగ్ సింగు రాష్ట్ర వ్యవసాయమంత్రి శ్రీ ఏ. బలరామ్ రెడ్డి వెంట సాంప్రదాయ జిల్లా పథకాన్ని అమలు పరచిన గాలయగూడెం, నెరవేగి, కావగుంట గ్రామాలను దర్శించారు

జనవరి 20న నగరానికి లెబనాన్ ప్రధాని రాక